ప్రజాశక్తి

Vol. 6, no. 12

(Mar. 21, 1945)

బెజవాడ, 1945

Record no. 683

Prajāśakti

Vol. 6, no. 12

(Mar. 21, 1945)

Bejavāḍa, 1945

Record no. 683

Regd. No M. 4486 0-2-0

ప్రజాశక్తి

సంపుటి 6 బుధవారం 21-3-45 సంచిక 12

రైతు సేవయే కమ్యూనిస్టుల ఆశయం

తమ సంఖ్యాబలాన్ని స్వార్థంకోసం వినియోగించడం కాదు

[అఖిలభారత రైతుసంఘాధ్యక్షులగు స్వామి సహజానంద సరస్వతి ప్రధాన కార్యదర్శియగు బంకిం ముఖర్జీగారిపైననూ, కేంద్రకార్యాలయంపైననూ, తీసుకున్న శిక్షణచర్యనుగూర్చి ఆలోచించుటకై ఈనెల 8, 9 తేదీలలో కలకత్తాలో కేంద్ర కిసాన్‌కౌన్సిలుయొక్క అత్యవసర సమావేశం జరిగింది. అధ్యక్షులగు స్వామిజీ హాజరుకానందున, ఉపాధ్యక్షులు పండిత కార్యానంద శర్మగారు (బీహారు) అధ్యక్షత వహించారు. కౌన్సిలుసభ్యులు దీర్ఘంగా చర్చించిన మీదట ఈ క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా అంగీకరించారు.]

★

"స్వామి సహజానంద సరస్వతి 27-2-45 న, 2-3-45 న, 7-3-45 న, యిచ్చిన మూడు పత్రికా ప్రకటనలూ, 28-2-45 తేదీ టెలిగ్రామూ, యితర ఉత్తరప్రత్యుత్తరాలను కౌన్సిలువారు గమనించడమైనది. మొదటి ప్రకటనలో ఆయన అఖిలభారత రైతుసంఘ ప్రధానకార్యదర్శిని, కేంద్రకార్యాలయాన్ని, బెంగాలురాష్ట్ర రైతుసంఘాన్ని, రద్దుచేసి, కేంద్రకార్యాలయ బాధ్యతలను తనపై వేసుకున్నారు. రెండవ ప్రకటన ప్రకారం, తానుకూడా తన అధ్యక్షపదవికి రాజీనామా యిస్తూ, కిసాన్‌సభయొక్క దైనందిన కార్యనిర్వాహణకు ఎవరినీ నియమించకుండా ఊరుకున్నారు. ఈ విధంగా అఖిలభారత రైతుసంఘ కార్యనిర్వాహకులలో బాధ్యతగల ఒక ప్రముఖుడు కిసాన్‌సభకు నామరూపాలు లేకుండా, అది రద్దు అయిపోయేటట్లు, విచ్ఛిన్న ప్రయత్నములు గావించారు. అందుకు ఈకౌన్సిలువారు మిక్కిలి విచారించుచున్నారు.

"స్వామిజీ యిట్టి శిక్షణ చర్యను తీసుకొనుటకు అధికారము లేదనీ, నియమావళికి అది విరుద్ధమనీ, ఈకౌన్సిలువారు అభిప్రాయపడుచున్నారు. కిసాన్‌సభయొక్క ప్రస్తుత నియమావళి ప్రకారం, శిక్షణచర్య తీసికొనుటకు సెంట్రల్‌కిసాన్ కౌన్సిలుకే అధికారముగలదు. స్వామిజీ తీసుకొన్న అనేక విషయాలనుగూర్చి వారితో స్వయంగా మాట్లాడుటకు ప్రధాన కార్యదర్శి ఓటాయపెట్టి, వాటినిగురించి చర్చించుటకై కిసాన్ కౌన్సిలును సమావేశపర్చుదమని తెలిపినప్పుడు స్వామిజీ సెంట్రల్‌కిసాన్‌కౌన్సిలును సమావేశపర్చ వలసిన అవసరం లేదని తెల్పారు. కాని ప్రధాన కార్యదర్శి మాట్లాడి వెడలగానే, పత్రికద్వారా డిసిప్లినరీ చర్యతీసుకున్నట్లు ప్రకటించారు. వీరుకూడా 9వ అఖిలభారత రైతుమహాసభ జరుగుటకు కొద్దిరోజులు ముందుగా, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘంపై స్వామిజీ ఇట్టి డిసిప్లినరీ చర్యతీసుకొన ప్రయత్నించారు. కాని సెంట్రల్ కిసాన్ కౌన్సిలు అందుకు ఆమోదించలేదు. అట్టి చర్యకైకొనే అధికారం స్వామిజీకి లేదని కౌన్సిలు సభ్యులు సవాలుచేశారు. వీరుకు స్వామిజీ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈ ఏడాదివారు అధ్యక్షులు. కార్యదర్శి హోదాలోను, అధ్యక్ష హోదాలోను కూడా ఈ విధంగా శిక్షణచర్యకైకొనే అధికారం తనకున్నట్లు స్వామిజీ భావిస్తున్నట్లు కనబడుతున్నది. అఖిలభారత కిసాన్‌సభ ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం నడిచే ప్రజాసంస్థ; దానికొక నియమావళి ఉంది; ఆ నియమావళి ప్రకారం, స్వామిజీ యిప్పుడు ప్రవర్తించిన విధంగా ప్రవర్తించుటకు అధికారం లేదని మరొకమారు సెంట్రల్ కిసాన్ కౌన్సిల్‌వారు తెలియజేయుచున్నారు.

"అంతేకాదు. స్వామిజీ వాదనలు సహేతుకమైనవి కావనీ, విచ్ఛిన్నకములనీ, ఈ కౌన్సిల్‌వారు అభిప్రాయపడుచున్నారు. తాను తీసుకున్న నియమవిరుద్ధమైన చర్యను సమర్థించుకోడానికి, స్వామిజీ పాకిస్తాన్ సమస్యను తీసుకొస్తున్నారు. పాకిస్తాన్ విషయంలో తటస్థవిధాన మవలంబించాలన్న కిసాన్‌సభ తీర్మానమును ఉల్లంఘించారని నేరం ఆరోపిస్తున్నారు. స్వామిజీయే నిరుడు తన అధ్యక్షోపన్యాసంలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా మాట్లాడి, ఈ నియమాన్ని ఉల్లంఘించారు. తర్వాత, బెంగాల్ రాష్ట్ర కిసాన్‌సభ చేసిన తీర్మానం, స్వామిజీ నాయకత్వం క్రిందనే బీహారు రాష్ట్రకిసాన్‌సభ చేసిన తీర్మానానికి ఏవిధంగాను విరుద్ధంగాదు. ఇక బెంగాల్ రాష్ట్రంలో రెండు జిల్లారైతుసంఘాలు గావించిన తీర్మానాలు చూచినట్లయితే, సెంట్రల్ కిసాన్ కౌన్సిలు తన దృక్పథాన్నిగూర్చి పునరాలోచించమని కోరుతూ చేసిన సలహా తీర్మానాలు (Recommendatory) మాత్రమే. ఏ ప్రజాసంస్థకైనా, ఒక పాలసీని మార్చుకోమని క్రింది కమిటీలు పైకమిటీని కోరుటకు సంపూర్ణమైన హక్కువున్నది. అవిధంగా కోరుతూ, అప్పుడున్న పాలసీకి విరుద్ధంగా ప్రచారం చేయకపోతే, ఆకమిటీలు క్రమశిక్షణకు వ్యతిరేకంగా నడిచాయని ఎవ్వరూ ఆక్షేపించజాలరు. ఈవిషయాలన్నీ స్వామిజీ వార్గాన్న సెంట్రల్‌కిసాన్ కౌన్సిలు సమావేశంలో చర్చించబడ్డాయి. అప్పుడు, ఏచర్యా తీసుకోవలసిన అవసరంలేదని నిర్ణయించబడ్డది. సంగతి సందర్భము లిట్లుండగా, స్వామిజీ యిప్పుడు చేసిన ప్రకటన పెడార్థాలకు తావివ్వటమే కాకుండా, పూర్తిగా తప్పు అని తేలుతోంది

"తన్నుతాను సమర్థించుకోటానికి స్వామిజీ కమ్యూనిస్టులపై రాస్తున్నవి కిసాన్‌సభకుఅగౌరవం తెచ్చే చర్యకు తలవొగ్గ నందుకు సెంట్రల్ కిసాన్‌కౌన్సిల్ విచారించుచున్నది. కిసాన్‌సభ విశాలమగు ప్రజాసంస్థ. రైతుసంఘాలను నిర్మించగోరి, కిసాన్‌సభ పాలసీని అంగీకరించి పనిచేయదలచుకొనే దేశభక్తులందరూ, వారివారి రాజకీయాభిప్రాయము లెట్లున్నా, కిసాన్‌సభలో చేరి పనిచేయుటకు అర్హులు. అందుకు వారు ఆహ్వానింపబడుచున్నారు. కిసాన్‌సభలో కమ్యూనిస్టులు ఉత్తమమైన అర్గనైజర్లుగాను, వాలంటీర్లుగాను ఉన్నారు. ఇట్టి కమ్యూనిస్టు వర్కర్లయందు ఈ కౌన్సిల్ సంపూర్ణవిశ్వాసం వెల్లడించుచున్నది భారతదేశ మంతటా రైతాంగసేవజేయుచూ, రైతులవిశ్వాసాన్ని సంపాదించినందున కమ్యూనిస్టులీనాడు కిసాన్‌సభలో అధిక సంఖ్యాకులుగా వున్నారు. అయితే, వారి సంఖ్యాబలము నెన్నడూ స్వార్థమునకై ఉపయోగించలేదు. కిసాన్‌సభ సమావేశాలన్నిటిలోనూ కమ్యూనిస్టులు వివాదాస్పదములైన విషయములపై నిర్ణయాలు తీసుకొనేటప్పుడు వోటింగుపద్ధతి ప్రకారం బలాబలాలు చూపుకొనే విధానాన్ని ఎప్పుడూ అవలంబించలేదు. వివిధ దృక్పథాలను ఇముడ్చుకోడానికి అందరికీ అంగీకృతమైన తీర్మానములు చేయుటకే కమ్యూనిస్టులు ప్రయత్నించేవారని ఈ కౌన్సిలువారు తెలియజేయుచున్నారు. కమ్యూనిస్టులే గనుక తమ విధానాన్ని కిసాన్ సభలో నెగ్గించుకొనుటకు ప్రయత్నిస్తే, ఏ రోజైనాసరే ఆరోజున ప్రజాయుద్ధముపైనా, పాకిస్తానుపైనా వారు కిసాన్ సభచే తీర్మానములను ప్యాసుచేయించ గల్గెడివారు.' రైతులకు సేవజేయుటకు ముందుకువస్తున్న కాంగ్రెసువాదులు, ముస్లింలీగర్లు, అఖిలభారత కిసాన్‌సభలో పనిచేయడానికవకాశం ఉండాలని, అట్టి ఐక్యరైతుసంఘం భారత రైతాంగమంతటికీ నాయకత్వం (మిగతా 2వ పేజీలో)

9వ అఖిలభారత రైతుమహాసభ

నేత్రకోన : మైమెన్సింగ్ జిల్లా

ఏప్రిల్ 2 మొదలు 9వ తేదీవరకు జరుగనున్న అఖిలభారత రైతుమహాసభకు ఏర్పాట్లన్నీ పూర్తి కావస్తున్నాయి.

మహాసభ పెండాల్ 11 యకరాల భూమిమీద ఒక లక్షమంది ప్రేక్షకులకు సరిపోయేటట్లు నిర్మించబడుతోంది. ప్రతినిధుల సమావేశానికి, అ. భా. కిసాన్‌కమిటీ సమావేశాలకు, వేరే మరొక పెండాల్ ఉంటుంది. 1000 మంది కూర్చోడానికి అది సరిపోతుంది. మూడవ పెండాల్‌లో ప్రదర్శనం ఏర్పాటుచేయబడుతుంది. అందులో, రైతులు చేతితో తయారుచేసిన రకరకాల వస్తువులు చూపబడతాయి. వాటితోబాటు, రైతు పోరాటాలకుసంబంధించిన బొమ్మలు, పోస్టర్లు కూడ ఉంటాయి.

మహాసభ జరిగినన్నాళ్లు ఒక ఆసుపత్రి తాత్కాలికంగా నడుపబడుతుంది. స్థానిక డాక్టర్లు, కంపౌండర్లు సహాయం చేయడాని కంగీకరించారు. కలరా, స్ఫోటకం మొదలైన అంటువ్యాధులు సోకకుండా, తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రేక్షకులందరికీ పుష్కలంగామంచినీటిని సప్లయి చేయడానికి "గొట్టపు నూతులు" తవ్వుతున్నారు. స్నానాలకు ప్రక్కఉన్న మగ్రానదిఅనుకూలంగాఉంటుంది. మరుగుదొడ్ల సౌకర్యం కూడా చక్కగాఉంటుంది.

ఇంతవరకు నేత్రకోనకు చుట్టుపట్ల అంటురోగాలేవీ సోకలేదు. అయినా, ప్రతినిధులు - ప్రేక్షకులు యిప్పటినుంచీ జాగ్రత్తపడవలసియుంది. తక్షణమే అంతా టీకాలు, కలరా ఇంజక్షన్లు వేయించుకోవాలి. సన్మానసంఘంవారు అన్ని జాగ్రత్తలు తీసుకొంటూన్నమాట నిజమే. అయినా, ప్రేక్షకులు ఆరోగ్యరక్షణకు అన్నివిధాల సహకారం చేస్తారని సన్మాన సంఘంవారు ఆశిస్తున్నారు.

దక్షిణ భారతదేశం నుంచి వచ్చేప్రతినిధులు, ప్రేక్షకులు క్రింది విధంగా ప్రయాణం చేయవలసి యుంటుంది : కలకత్తాలో సుర్మామెయిలు ఉదయం 9-45 గంటలకు ఎక్కితే, సిరాజ్‌గంజ్-జగన్నాథ్‌గంజ్‌ఘాట్ల మీదుగా మైమెన్సింగు అర్ధరాత్రి 12-30 గంటలకు చేరుతుంది. అక్కడ్నించి నేత్రకోనకు ఒకేరైలు నడుస్తుంది. అది మైమెన్సింగ్‌లో సాయంత్రం 6 గంటలకు బయల్దేరి, నేత్రకోన గ్రామం 9 గంటలకు (రాత్రి) చేరుతుంది. ఈ రైలు బహు క్రిక్కిరిసి ఉంటుంది. మైమెన్సింగ్‌లోనే ఉదయం 8 గంటలకు మరొక రైలు బయల్దేరుతుందిగాని, అది నేత్రకోనకు 10 మైళ్ళ దూరంలోఉన్న షాంగంజ్ స్టేషను మీదుగా పోతుంది. షాంగంజ్‌నుంచి కాలినడకనుగాని, బళ్ళమీదగాని, దొరికితే బస్సులమీదగాని, వెళ్లాలి.

నేత్రకోన జనాభా 14 వేలు మాత్రమే. అందువల్ల ప్రతినిధులకు, ప్రేక్షకులకు బసలు ప్రక్కనున్న గ్రామాలలో చేస్తున్నారు.

బెజవాడనుండి నేత్రకోనకు రైలుచార్జి సుమారు రు. 25

కార్యక్రమం,

1. సెంట్రల్ కిసాన్‌కౌన్సిల్ సమావేశం: ఏప్రిల్ 2, 3
2. అ. భా. కిసాన్‌కౌన్సిల్ సమావేశం : ఏప్రిల్ 4
3. విషయనిర్ణయసభ, ప్రతినిధులసమావేశం (కలిసి) : ఏప్రిల్ 5, 6, 7
4. మహాసభ : ఏప్రిల్ 8, 9
5. వైజ్ఞానిక ప్రదర్శనాలు : ఏప్రిల్ 8, 9 రాత్రులు
6. చిత్రప్రదర్శనం;ఏప్రిల్ 2వ తేదీ ప్రారంభమవుతుంది.

కొత్త ప్రపంచవ్యవస్థలో చిన్నరాజ్యాలమాట ఏమిటి?

మద్దుకూరి చంద్రశేఖరరావు

"లోకవిపత్తుకు కారకులైన ఫాసిస్టు దురాగతులను ఓడించుతున్నారు. సంతోషం. విముక్తిచేయబడిన దేశాలలో ఫాసిస్టులకు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో, సాయపడిన వారి పెత్తనాన్ని తొలగించుతున్నారు. అదీ సబబుగానే వుంది. జర్మనీ మళ్ళీ దురాక్రమణకు తయారుగాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అదీ ఫర్వాలేదు. కాని, రాబోవు ప్రపంచవ్యవస్థలో బ్రిటను, అమెరికా, రష్యాల్లాంటి పెద్దరాజ్యాలకే ప్రాముఖ్యతవుండేలా స్పష్టంగా కన్పించుతోంది. దానిలో పెద్ద రాజ్యాలు ఆడే పవర్‌పాలిటిక్సు చదరంగంలో చిన్నరాజ్యాలగతి ఏమిటి? బలవంతులైన వారిమధ్య రాజకీయవితలాటకంలో బలహీనులు నలిగిపోవడమేగదా?

"ఇంతేగాదు. యాల్టాప్రకటనలో వలస దేశాల సంగతి ఎత్తనేలేదు. ఇదివరకేస్వాతంత్ర్యం కోల్పోయి, సామ్రాజ్యవాదులచే దోచుకోబడుతున్న ఇండియావంటి వలస దేశాలగతి ఏమిటి?"

— ఈ అనుమానాలు మన దేశంలో అనేకుల్ని పీడించుతున్నాయి. ఇందువల్ల వీరు నేడు ప్రపంచరంగంలో జరిగే సంఘటలను సరిగా అర్థంచేసికొనలేకపోతున్నారుకూడా. ఈ వ్యాసంలో వీరి సందేహాలకు స్పష్టంగా సమాధానమిస్తాను.

వీరంతా పెట్టుబడిదారీ యుగానికి చెందిన పాతకళ్ళద్దాలతోనే ప్రపంచాన్ని చూస్తున్నారు. బ్రిటన్, అమెరికాలనుండి దిగుమతి అయ్యే బూజుపట్టిన చరిత్ర గ్రంథాలను అనుసరించే నేటి ప్రపంచ పరిస్థితిని అవగాహన చేసుకోడానికి యీ మిత్రులు ప్రయత్నించుతున్నారు. పవర్ పాలిటిక్సు (రాజకీయ వితలాటకాలు) అనేపాత పడికాళ్ళతో నేటి చరిత్రను తూచబోయి, గాభరా పడుతున్నారు.

ప్రపంచంలో వచ్చినమార్పు

క్రిందటి ప్రపంచ సంగ్రామం నాటికీ, నేటికీ ఎంతో తేడావుంది. అప్పుడు సామ్రాజ్యవాద దేశాలు లేక దోపిడీ చేసే దేశాలు - వలస దేశాలు లేక దోచుకోబడే దేశాలుగా ప్రపంచం విభజింపబడివుండి. వలసదేశాలను పంచుకోడానికి సామ్రాజ్యవాదదేశాలు పవర్‌పాలిటిక్సు జూదం ఆడుతుండేవి. అలా ప్రపంచ విభజనకు వీలుచిక్కకపోతే, యుద్ధానికిదిగేవి.

కాని, ఇప్పుడు పెట్టుబడిదారీ ప్రపంచం - సోషలిస్టు ప్రపంచం, అని ప్రపంచం రెండు భాగాలుగా వుంది. సోషలిస్టు ప్రపంచంలో, అనగా సోవియట్ యూనియన్‌లో, జమీందార్ల దోపిడీ, పెట్టుబడిదార్లదోపిడీ రద్దుచేయబడింది. ఒకజాతిపై మరోజాతి పెత్తనంచేసే విధానం పోయింది. అన్నిజాతుల ప్రజలు సోదరుల వలె మెలగుతున్నారు. సోషలిస్టు విధానంలో బ్రహ్మాండమైన పరిశ్రమలను, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను నిర్మించుకొన్నారు. శక్తివంతమైన ఎర్రసైన్యాన్ని నిర్మించి, తమ కార్మిక-కర్షక రాజ్యాన్ని కాపాడుకొన్నారు. ఫాసిస్టుల ప్రమాదంనుంచి ప్రపంచాన్నే కాపాడారు. సోవియట్‌యూనియన్ యుద్ధంలో తాను వహించిన పాత్రద్వారా నేడు ప్రపంచంలో అది అత్యంత బలమైన రాజ్యమయింది.

సామ్రాజ్యవాదులు స్వప్రయోజనాలకోసం తమ బలాన్ని వినియోగించి, చిన్నదేశాలను అణచిపెట్టివుంచడానికి, వలసదేశాలను దోచుకొంటారు. కాబట్టి వారి రాజనీతిలో పవర్‌పాలిటిక్సు ఒకముఖ్యభాగం. కాని సోవియట్ యూనియన్ యొక్క శ్రేయస్సు పీడిత ప్రజలందరి విముక్తిపై ఆధారపడి వుంది. ఏమంటే ప్రజాపీడన, వలసదేశాల దోపిడీ సోషలిస్టువిధానానికి విరుద్ధం. అందుచే సోవియట్ రాజనీతిలో పవర్‌పాలిటిక్సుకు స్థానం లేదు.

సోవియట్‌యూనియన్ బలమైనరాజ్యంగా ప్రపంచ రాజకీయాలలో ప్రవేశించడంవల్ల, ఒక ముఖ్యమైన మార్పువచ్చింది. ప్రపంచ చరిత్రలో పవర్‌పాలిటిక్సు అధ్యాయం ముగిసింది. ప్రజాశక్తుల అధ్యాయం ప్రారంభమయింది.

చిన్నరాజ్యాలకు భయంలేదు

ఈసంగతి గుర్తించితే, యింక పవర్ పాలిటిక్సుకు స్థానంలేదని బోధపడుతుంది. చిన్న రాజ్యాల మధ్య తగవులు పెట్టి, పెద్ద రాజ్యాలు పెత్తనం చెలాయించడం యిక సాధ్యంకాదు. సామ్రాజ్యవాదులుప్రజలలో చీలికలు పెట్టి తమ అధికారం సాగించలేరు.

ఉదాహరణకు చూడండి. ఫాసిస్టుదాస్యం నుండి విముక్తిచెందిన దేశాలలో సామ్రాజ్యవాదుల ఎత్తులు ఓడిపోతున్నాయి. ప్రజలే జయం పొందుతున్నారు. యుగోస్లావియాలో మిహాలోవిచ్‌ని బలపరచిన బ్రిటిష్ విద్రోహులు ఓడిపోయారు. స్వాతంత్ర్య ప్రజా ఉద్యమ నాయకుడు మార్షల్ టిటో నాయకత్వాన ప్రభుత్వం ఏర్పడింది.

రుమేనియాలో ఫాసిస్టు అనుకూలురను కాపాడచూచిన రోడెస్కో ప్రభుత్వం కూలిపోయింది. ప్రజాప్రభుత్వం ఏర్పడింది. ఫాసిస్టు అనుకూలురైన జమీందారుల ఎస్టేటులను రైతులు స్వాధీనం చేసికొంటున్నారు. పోలెండులోని తాత్కాలికప్రభుత్వం జమీందారీ ఎస్టేటులను లాక్కొని, రైతులకు భూమిని పంచింది. ఇలాగే, క్రమంగా యితరదేశాలలో కూడ ప్రజాశక్తులు అధికారంలోకి వస్తున్నాయి. సమాజాన్ని పీడించే ఫాసిస్టు అనుకూలురు పతనమవుతున్నారు.

వీటన్నిటినీ చూస్తే, చిన్నదేశాల భావిగతిని గురించి భయపడనవసరం లేదని స్పష్టమవుతుంది. హిట్లరు దాస్యంనుంచి విముక్తి చెందిన దేశాలన్నిటిలో ప్రజారాజ్యాలు ఏర్పడుతున్నాయి. యుద్ధంలో అనేక అనుభవాలవల్ల చైతన్యం పొందిన ప్రజలు యింక సామ్రాజ్యవాదుల పవర్‌పాలిటిక్సు జూదంలో పాచికలుగా వినియోగపడరు. ఎంత చిన్నజాతి ప్రజలైనా, స్వతంత్రులుగా వుంటారు. విశ్వమానవ కుటుంబంలో వివిధజాతుల ప్రజలు సోదరుల వలే ఒండొరులకు సహాయం చేసికొంటూ, లోక కళ్యాణానికి దారితీస్తారు.

హిట్లరు దాస్యంనుంచి విముక్తి చెందిన యూరపుదేశాలలో ప్రజలదే పైచేయి అవుతున్నమాట నిజమే; విముక్తిపొంది ఆయా దేశాల ప్రజలు తమ యిష్టంవచ్చిన ప్రభుత్వాలను నిర్మించుకోవచ్చునని త్రైరాజ్య ప్రకటనలో హామీ యిచ్చారు. కాని అలాంటి హామీని వలసదేశాల ప్రజలకు యివ్వలేదు గదా! భారతదేశంవంటి వలసదేశాలగతి ఏమిటి? అని ప్రశ్నించవచ్చు.

యాల్టా ప్రకటనలో అట్లాంటిక్ ఛార్టరు సూత్రాలపట్ల నాయకత్రయం తమ విశ్వాసాన్ని ప్రకటించింది. శాంతి, స్వాతంత్ర్యం, మానవజాతి క్షేమం ఆదర్శాలుగాగల ప్రపంచ వ్యవస్థను స్థాపించుతామని హామీ యిచ్చారు. శాంతికాములగు యితర ప్రజలు తమతో కలవాలని ఆహ్వానించారు. అలాంటి ప్రపంచ వ్యవస్థను నిర్మించడానికి మిత్రరాజ్య ప్రతినిధులు ఏప్రిల్ 25వ తేదీన శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో సమావేశం కాబోతున్నారు.

ఈ ప్రకటన అన్ని దేశాలకు, ప్రపంచ ప్రజలందరకు, వర్తించుతుంది. వలసదేశాల ప్రజలు కూడ యీ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.

అపుడే కొన్ని దేశాలు ఈ అవకాశాన్ని వినియోగించుకొన్నాయి. ఇంతవరకు తటస్థంగావున్న టర్కీవంటి దేశాలు జర్మనీపై యుద్ధం ప్రకటించి, ప్రపంచ వ్యవస్థలో పాల్గొనడానికి సిద్ధపడుతున్నాయి. వలస రాజ్యాలయిన ఈజిప్టు, ఇరాన్, సిరియా, లెబనాన్ దేశాలు జర్మనీపై యుద్ధం ప్రకటించాయి. రాబోవు ప్రపంచ వ్యవస్థ నిర్మాణంలో అవి పాల్గొంటాయి. తమ స్వాతంత్ర్య సాధనకు కొత్త ప్రపంచ వ్యవస్థను వినియోగించుకోడానికి ప్రయత్నించుతున్నాయి.

మనభారతదేశం యిదివరకే మిత్రరాజ్యాల మండలిలో సభ్యురాలు. అందుచే భారతదేశ ప్రతినిధులు కూడ రాబోయే ప్రపంచ వ్యవస్థలో పాల్గొనవచ్చు. కాని నేడు భారత ప్రతినిధులు అనే పేరుతో బ్రిటిషు ప్రభుత్వ ఏజెంట్లు 'శాన్ ఫ్రాన్సిస్కో' సమావేశంలో పాల్గొనబోతున్నారు. వీరు మనప్రజలకు ప్రతినిధులు కారు. అందుచే, భారతీయుల స్వాతంత్ర్య వాంఛను తెలుపరు. ఇట్టి పరిస్థితుల్లో మన భారతదేశానికి ఎలా న్యాయం జరుగుతుంది? అనే ప్రశ్న వస్తుంది.

నిజమే, ఇండియా ప్రభుత్వంచే నియమించబడినవారు భారత ప్రజాప్రతినిధులు కారు. వాళ్ళు బ్రిటిషు సామ్రాజ్యవాదుల ఏజెంట్లు. కాని, యీ పరిస్థితిని మార్చగల శక్తి భారతప్రజలకు వుంది. ముఖ్యంగా మన దేశభక్తుల చేతుల్లో అలాంటిశక్తి వుంది.

ఎలా సాధ్యం అంటున్నారా? మన ప్రధాన రాజకీయపార్టీలైన కాంగ్రెసు, లీగులు యిందుకు పూనుకోవాలి. రాజకీయ ప్రతిష్టంభనను యీ రెండుపార్టీలు వెంటనే తొలగించడానికి పూనుకోవాలి. కాంగ్రెసు ముస్లింజాతుల స్వయం నిర్ణయహక్కును గుర్తించాలి. కాంగ్రెసు - లీగులు కలసి వెంటనే రాష్ట్రాలలో సంయుక్త మంత్రివర్గాలను ఏర్పరచాలి. రెండుపార్టీలూ కలసి, యుద్ధకృషిని జయప్రదం చేయడానికి తమ సంసిద్ధతను వెల్లడించాలి. కేంద్రంలో జాతీయప్రభుత్వాన్ని డిమాండుచేయాలి. అపుడు బ్రిటిషుసామ్రాజ్యవాదుల ఎత్తులను ఓడించగలుగుతాము. మిత్ర రాజ్యాల సభకు మన తరఫున ప్రజానాయకులను పంపించగలుగుతాము. భారతదేశ స్వాతంత్ర్యాన్ని ప్రపంచ ప్రజల సాయంతో సాధించగలుగుతాము. బ్రిటిషు సామ్రాజ్యవాదుల ఎత్తులను ఓడించడానికి అదొకటే మార్గం.

పై విషయాలను గమనించితే, రాబోయే ప్రపంచవ్యవస్థలో పవర్‌పాలిటిక్సుకు స్థానం లేదని బోధపడుతుంది. లోకవిపత్తుకు కారకులైన ఫాసిస్టుదురాగతులకు వ్యతిరేకులమని రుజువు చేసికోవాలి. అపుడు చిన్నరాజ్యాలు వలసదేశాలు అనే తేడాలేకుండా అన్ని దేశాలకు స్వాతంత్ర్యం లభించుతుంది. మానవజాతి క్షేమం ఆశయంగా గల ప్రపంచ వ్యవస్థలో భాగస్వాములుగావుండి లోకకళ్యాణానికి దారితీయ గల్గుతారు.

(1 పేజీ తరువాయి) వహించగలడనీ, కిసాన్ సభలోవున్న ఇతరులవలె కమ్యూనిస్టులు కూడా విశ్వసిస్తున్నారు. కాబట్టి అందరికీ అంగీకృతమగు పాలసీకి భిన్నంగా వారు పోదలచుకొనలేదు. ఈవిషయమై ఇతరులకన్నా స్వామిజీకే బాగా తెలుసును. విడుదలఅవుతూన్న కాంగ్రెసువాదులను కిసాన్ సభలో జేరి పనిచేయవలసినదిగా ఆహ్వానిస్తూచేసిన తీర్మానం కమ్యూనిస్టులచేతనే ప్రతిపాదించబడినది.

"తనకున్న కష్టాలనుగాని, తన అభిప్రాయాలనుగాని సెంట్రల్ కిసాన్ కౌన్సిల్ ముందు పెట్టుటకు మారుగా స్వామిజీ వచ్చే ఏడాది తన యిష్టం వచ్చినవారిని కార్యనిర్వాహకులుగా రుద్దుటకు ప్రయత్నించి, అందులో కృతకృత్యుడు కాలేనని తెలుసుకున్నమీదట తనంతటతానే ఈవిధంగా చర్యకు గడంగినందుకు ఈ కౌన్సిల్‌వారు విచారించుతున్నారు. కిసాన్ సభ కమ్యూనిస్టుల ప్రాబల్యంక్రింద ఉన్నదనే అపనింద పూర్తిగా అబద్ధమనీ, కిసాన్ సభను నిర్మించిన ప్రధాన వ్యక్తులలో ఒకరగు స్వామిజీకి తగదనీ, ఈ కౌన్సిల్‌వారు భావిస్తున్నారు. 'రోజురోజుకి అభివృద్ధి అవుతున్న కిసాన్‌సభ బలాన్ని, దాని పలుకుబడినిచూచి ఓర్వలేని కొందరు జాతీయ విద్రోహులూ, రైతు ఉద్యమం విచ్ఛిన్నకారులూ, కిసాన్ సభలో కమ్యూనిస్టుల ప్రాబల్యం హెచ్చిందనీ, కమ్యూనిస్టులు తమ పాలసీని కిసాన్‌సభపై రుద్దుతున్నారనీ అబద్ధప్రచారాన్ని చేస్తున్నారు' అని స్వామిజీ అధ్యక్షతక్రిందనే జరిగిన అఖిలభారత రైతు మహాసభలో వారిఅంగీకారంతోనే, ప్యాసు అయిన తీర్మానమును ఈకౌన్సిల్‌వారు స్వామిజీకి గుర్తుజేస్తున్నారు.

"సెంట్రల్‌కౌన్సిలు స్వామిజీకి ఈ క్రింది విజ్ఞప్తిని గావిస్తోంది: కిసాన్ సభయొక్క ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు, నియమావళికి మీరు బద్ధులైవుండండి. నేత్రకోనలో జరుగబోయే 9వ అఖిలభారత కిసాన్‌మహాసభకు హాజరుకండి. అక్కడ ఈ తీర్మానంతో మీరు ఏకీభవించకపోతే జరుగనున్న అఖిలభారత కిసాన్‌కమిటీ యెందరి సభ్యులకూ, యావద్భారతదేశాన్నుండి వచ్చే వేలాది డెలిగేట్లకూ, అన్నిటికి పైగా ప్రజాస్వామ్యానికి అప్పీలుచేయండి.

"8,25,000 మంది సభ్యులు గలిగిన అఖిలభారత కిసాన్ సభయొక్క ప్రతిష్ఠ నలువైపులా వ్యాపించునట్లు అఖిలభారత రైతుమహాసభ దిగ్విజయంగా జరుగుటకు ఏర్పాట్లన్నిటినీ కొనసాగించ వలసినదని సెంట్రల్ కిసాన్ కౌన్సిలు బెంగాలురాష్ట్ర కిసాన్‌సభను కోరుచున్నది."

★ అన్ని రాష్ట్రాలలోను

సంయుక్త మంత్రివర్గాలు అవసరం

— కంభంపాటి సత్యనారాయణ

గత వారం కేంద్రశాసనసభలో అనేక విషయాలపై ప్రభుత్వ విధానాన్ని ఖండిస్తూ అసెంబ్లీ సభ్యులు కోతతీర్మానాలు ప్రవేశపెట్టారు. ప్రతి తీర్మానం మీద ప్రభుత్వం ఓడిపోయింది. ప్రజల అవసరాలతో నిమిత్తంలేకుండా, పేరుకు మాత్రం పనిచేసే ప్లానింగ్ శాఖపై ఒకటి; కంట్రోలు విధానాన్ని సక్రమంగా అమలుజరపక, అనేక అవకతవకలకు కారణమైన సివిల్‌సప్లయిస్ శాఖపై మరొకటి; భయంకర రూపంతో తాండవమాడుతున్న బట్టల కరువును నివారించలేక, బెంగాలులో ఆత్మహత్యలకు సహితం కారణమైన పరిశ్రమలశాఖపై యింకొకటి; వివిధ రాష్ట్రప్రభుత్వాలమధ్య సరియైన సమన్వయం కుదర్చలేని ఆహారశాఖపై ఒకటి; వేర్వేరు ప్రభుత్వశాఖలు తమ అధీనంలోవున్న ధనాన్ని పొదుపుగా ఖర్చుపెట్టనందుకు మరొకటి; గనులలో స్త్రీ కార్మికులచేత ప్రభుత్వం పనిచేయిస్తూన్నందుకు యింకొకటి; ఈ విధంగా కోతతీర్మానాలు వరుసగా ప్రవేశపెట్టబడ్డాయి. అన్ని తీర్మానాలు అధికసంఖ్యాకులచే అమోదింపబడ్డాయి. ఇమిగ్రేషన్ శాఖకు సొమ్ము మంజూరు చేయవలసిందని ప్రభుత్వం తెచ్చిన ప్రతిపాదనలు రెండూ ఓడిపోయాయి.

జాతీయ నాయకుల్ని జైళ్ళలోపెట్టి, దేశాన్ని నిరంకుశంగా పరిపాలిస్తూ, రాజకీయ ప్రతిష్టంభనను కొనసాగించే సామ్రాజ్యవాదులకు ప్రతివిషయంలోను వైస్రాయి కార్యనిర్వాహక సభ్యులు తాళంవేస్తున్నారు. వీరు ప్రజాప్రతినిధులు కారనే విషయాన్ని ప్రతి కోత తీర్మానం రుజువు చేసింది. భులాభాయి దేశాయిగారి నాయకత్వాన కాంగ్రెసుపార్టీ సభ్యులు, లియాఖత్ అలీఖాన్ నాయకత్వాన ముస్లింలీగ్ సభ్యులు, కలిసి వోటు చేయడంవల్లనే ప్రభుత్వానికి యిన్ని పరాజయాలు సంభవించాయి. సమాన శత్రువునోడించడంలో ప్రధాన రాజకీయపక్షాలు రెండూ కలియడం ప్రభుత్వ సభ్యుల్ని గాబరా పెడుతున్నాయి.

సరిహద్దురాష్ట్రంలో కాంగ్రెసుమంత్రివర్గం

కేంద్రశాసన సభలో మాదిరిగానే రాష్ట్రాలలోకూడా నిరంకుశ విధానాన్ని యెదుర్కోడానికి ప్రయత్నాలు ప్రారంభమయాయి. సరిహద్దు రాష్ట్రంలో ముస్లింలీగ్ మంత్రివర్గం గత 18 నెలల నుండీ కాంగ్రెసునాయకుల్ని జైళ్ళలో ఉంచి రాష్ట్ర అసెంబ్లీని సమావేశపరచకుండా, నిలవ వ్యాపారస్తుల్ని ప్రోత్సహిస్తూ, పరిపాలన కొనసాగిస్తూంది. 44 గురు సభ్యులున్న శాసనసభలో కాంగ్రెసు సభ్యులు 24 గురు. డాక్టరు ఖాన్ సాహెబ్ నాయకత్వాన కాంగ్రెసు పార్టీ లీగ్ మంత్రివర్గాన్ని ఓడించి, అధికారాన్ని స్వీకరించింది. ప్రధాన మంత్రి ఖాన్ సాహెబ్ పత్రికా విలేఖరులతో యిలా అన్నాడు:

"నేను నా ప్రజల బాధల్ని తొలగించటానికి, లంచగొండితనాన్ని నిర్మూలించడానికి, మంత్రిపదవి స్వీకరించాను."

కొత్త మంత్రివర్గం అధికారానికి రాగానే, సరిహద్దు గాంధీ, అబ్దుల్ గఫూర్‌ఖాన్, మరి 10 మంది డిటెన్యూలు విడుదల చేయబడ్డారు. ఈవిధంగా కాంగ్రెసువాదులు వివిధ రాష్ట్రాలలో మంత్రిపదవులకు రాజీనామా యిచ్చిన 6 సంవత్సరాల తరువాత మొట్టమొదటిసారి, సరిహద్దురాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడింది. గాంధీజీతోను, గఫూర్‌ఖాన్‌గారితోను, సంప్రదించినతరువాతే సరిహద్దు నాయకులు అధికారాన్ని స్వీకరించారు. రాజకీయ ప్రతిష్టంభనను అంతమొందించడానికి యీ చర్య ఎంతైనా సహాయపడగలదు.

సింధురాష్ట్రంలో కొత్త మంత్రివర్గం

సింధురాష్ట్రంలోకూడా ముస్లింలీగ్ మంత్రివర్గం ప్రజాభీష్టాలకు వ్యతిరేకంగా, నిలవవ్యాపారస్తుల్ని ప్రోత్సహిస్తూ, లంచగొండితనానికి నిలయమై, పరిపాలన కొనసాగిస్తూండడంవల్ల, లీగ్‌సభ్యులలో విపరీతమైన అసంతృప్తి వ్యాపించింది. గత 2 సంవత్సరాలలోను సింధు ప్రభుత్వం రైతుల వద్ద చవగ్గా ఆహారధాన్యాలుకొని, అధికధరలకు అమ్మడంవల్ల, 4 కోట్ల రూపాయలు లాభం గడించింది. ముస్లింలీగ్ సభ్యుల్లోనే కొందరు సయ్యద్ నాయకత్వంక్రింద మంత్రివర్గాన్ని వ్యతిరేకించారు. విశ్వాసరాహిత్య తీర్మానం నెగ్గింది. హిదయతుల్లా మంత్రివర్గం ఓడిపోయింది. తరువాత కొన్ని రోజులకు మరోమంత్రివర్గం ఏర్పడింది. అందులో హిదయతుల్లా పార్టీకి 3 స్థానాలు, సయ్యద్‌పార్టీకి 2 స్థానాలు, హిందువులకు 2 స్థానాలు లభించాయి. జిన్నాకూడ ఇందుకంగీకరించాడు. ఈ కొత్త మంత్రివర్గం తన పాలసీని వివరిస్తూ, ఒక ప్రకటన గావించింది. అందులో సింధు ప్రజలందరి శ్రేయస్సును మనసులో పెట్టుకొని అభివృద్ధికరమైన శాసనాలు గావించేటందు కంగీకరించింది. అల్పసంఖ్యాకుల హక్కుల్ని కాపాడుతానని హామీయిచ్చింది. ప్రతి గ్రామంలోను ప్రజలు సంతృప్తితో జీవనం గడపడానికి తోడ్పడతానని వాగ్దానంచేసింది. ప్రభుత్వోద్యోగుల లంచగొండితనాన్ని నిర్మూలించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటానని ప్రకటించింది. ధాన్యపు కొనుగోలు విధానంలో రైతుల అవసరాలను గుర్తించడాని కంగీకరించింది. ఈ కొత్త మంత్రివర్గం అధికారానికి రాగానే 5 గురు కాంగ్రెసు శాసన సభ్యుల్ని విడుదల చేసింది.

అయినా, సింధు మంత్రివర్గానికి అసెంబ్లీలో తగినంత బలంలేదు. కొందరు సభ్యులు ముస్లింలీగ్ నుంచి రాజీనామా యిచ్చి, ప్రతి పక్షంతో చేరారు. ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ కొందరు కోతతీర్మానాలుప్రవేశపెట్టారు. అవి చర్చించబడినమీదట, ప్రతిపాదకులు వాటిని ఉపసంహరించుకున్నా, మంత్రివర్గానికి స్థిరత్వం ఉన్నదని చెప్పలేం. కొద్దిరోజుల్లోనే మరల విశ్వాసరాహిత్యతీర్మానం ప్రతిపాదించబడబోతూంది.

అస్సాం లీగ్ మంత్రివర్గం

అస్సాంలో కూడా ముస్లింలీగ్ మంత్రివర్గం అవలంభించే నిరంకుశ విధానాన్ని ఖండిస్తూ, యీ మధ్య రాష్ట్రఅసెంబ్లీలో అనేకులు ఉపన్యాసాలిచ్చారు. కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు, కరుణాసింధురాయ్ ఇలా అన్నాడు: "కాంగ్రెసు పతాకం నిషేధించబడి, అనేకమంది దేశభక్తులు జైళ్ళలో నిర్బంధించబడియున్నపుడు అస్సాంలో పౌరసత్వహక్కులు ఉన్నాయని ఎవరనగలరు? ఇంచుమించు అన్ని జిల్లాలలోను, సభలు, ఊరేగింపులు నిషేధించబడ్డాయి" కాంగ్రెసువాదుల్ని శాంతి భద్రతల రక్షణకై జైళ్ళలో ఉంచామంటూ మాట్లాడిన సాదుల్లా ప్రధానికి కాంగ్రెసుపార్టీ నాయకుడు బార్డొలాయి ఇలా సమాధానం చెప్పాడు:

"ఎవరి శాంతిభద్రతలకు, రక్షణ? గాంధీజీ జైలుబయటే ఉన్నాడు. ఇంకా అనేకులు విడుదల చేయబడ్డారు. మేమంతా జైళ్ళబయటే ఉన్నాం. ప్రజల శాంతిభద్రతలకు ఏ విధంగాను నష్టం వాటిల్లలేదు. అందువల్ల, వెంటనే కాంగ్రెసువాదులందరినీ విడుదల చేసి, ప్రజల బాధానివారణకు అవకాశం కల్పించండి."

అస్సాంలో నేడు 6 గురు అసెంబ్లీసభ్యులు జైళ్ళలో మగ్గుతున్నారు. ఐనా, మంత్రివర్గాన్ని ఓడించడానికి వ్యతిరేక పక్షాలు బలం చేకూర్చుకొంటున్నాయి. ఒక చిన్న ప్రతిపాదన చర్చకు వచ్చినప్పుడు 29 గురు వ్యతిరేకంగాను, 26 గురు అనుకూలంగాను, వోటుచేసి మంత్రివర్గాన్ని ఓడించారు. మొన్న 17 వ తేదీని మోటార్ ట్రాన్స్‌పోర్టు విధానాన్ని ఖండిస్తూతేబడిన కోతతీర్మానం వోటుకువచ్చినపుడు, 39 గురు అనుకూలంగాను, 39 గురు వ్యతిరేకంగాను, వోటు చేశారు. అధ్యక్షుడు తన కాస్టింగ్ వోటును మంత్రివర్గానికిచ్చి కాపాడారు. ఆహారపదార్థాలను నిల్వచేసే విషయంలో ప్రభుత్వం అవలంబించే పద్ధతిని ఖండిస్తూ, మరొక కోత తీర్మానం చర్చకురాగా, ఒక వోటుతో మంత్రివర్గం గెలిచింది. అస్సాంలో కూడా సింధురాష్ట్రంలోవలె ముస్లింలీగ్ సభ్యులు కొందరు మంత్రివర్గాన్ని వ్యతిరేకిస్తున్నారు.

ఇక బెంగాల్ విషయం. బెంగాల్లో యీ రోజున 1322 గురు రాజకీయఖైదీ లున్నారు. వీరిలో అసెంబ్లీ సభ్యులు 9 గురు. యూరపియన్ సభ్యుల సహాయంతో బెంగాల్ లీగ్ మంత్రివర్గం మెజారిటీని నిలబెట్టుకో గల్గుతోంది.

లీగ్ మంత్రివర్గాల కర్తవ్యం

పై ఘటనలవల్ల బోధపడేదేమిటి? ప్రతి రాష్ట్రంలోను ఆర్థిక, రాజకీయ సంక్షోభం తీవ్రరూపం దాల్చుతోంది. లీగ్ మంత్రివర్గాలు ఈ తాకిడికి తట్టుకోలేక, యితరపార్టీల సహకారం గిట్టక, అధికారవర్గం యొక్క అడుగులకు మడుగులొత్తుతున్నాయి. ఈ విధానం ప్రజల్లోను, ముస్లింలీగు సభ్యుల్లోను, అసంతృప్తిని కలిగిస్తోంది. ముస్లింలీగ్‌లోనే చీలికలకు కారణమవుతోంది. కాబట్టి యితర పార్టీల సహకారం లేకుండా తాము నిలబడజాలమనే విషయాన్ని ఇప్పటికైనా ముస్లింలీగ్ నాయకులు గ్రహించడం మంచిది. ముఖ్యంగా కాంగ్రెసుపార్టీ యొక్క సహకారం నేడు అత్యవసరం. అలా చేయకుండా, ఇప్పటి మార్గాన్నే నడిస్తే, అంతకంతకు నిరంకుశాధికారుల (మిగతా 9 వ పేజీ)

★ సంపాదకీయం

పోటీసంఘాలు ప్రజావుద్యమ శ్రేయస్సుకే విరుద్ధం

ఈమధ్య ఆంధ్రకాంగ్రెసు పెద్దలు వార్ధాలో గాంధీ మహాత్ముని దర్శన, సలహాల నిమిత్తం వెళ్లారు. అచటనుంచి వీరు రోజుకొక ప్రకటనచేశారు. వాటి సారాంశమిది: వివిధ ప్రజాసంఘాలకు పోటీగా కిసాన్ కాంగ్రెసు, విద్యార్థి కాంగ్రెస్ వగైరా నిర్మించడానికి గాంధీజీ అంగీకరించాడని యీ వార్తలు చెబుతున్నాయి. అఖిలభారత కార్మిక సంఘాన్ని నిర్మించడానికి గుల్‌జరిలాల్‌నందాకు అధికారమిచ్చినట్లుకూడా తెలుపుతున్నాయి. ఈ పోటీ సంఘాలన్నీ కాంగ్రెసు జెండాక్రింద, నాయకత్వంక్రింద నిర్మించబడాలట.

కాంగ్రెసు పలుకుబడి కలిగిన ప్రముఖ రాజకీయసంస్థ. కాంగ్రెసువాదులు వివిధ ప్రజావుద్యమాలతోకలసి ప్రజాసేవకు పూనుకుంటే, అందరూహర్షించుతారు. ఆహ్వానించుతారుకూడా. కాని వార్ధానుండి వెలువడిన ప్రకటనలలో అలాంటి సూచనలేమీ లేవు. ఇదివరకే ప్రజాసేవ చేస్తున్న సంఘాలను చీల్చడం, కమ్యూనిస్టులతో తగవులాటకు దిగడం పోటీసంఘ నిర్మాతల ఆశయమని వారి ప్రకటనలే తెలుపుతున్నాయి.

వివిధ ప్రాంతాలలో కొందరు కాంగ్రెసునాయకులు పోటీసంఘాల నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఆంధ్రలో కాశేశ్వరరావు, రంగా, కల్లూరి సుబ్బారావు వగయిరాలు విచ్ఛిన్న ప్రయత్నాలకు పునాదులు వేశారు. ఏండ్ల తరబడిగా ప్రజాసేవకు చిహ్నంగా వున్న ప్రజా వుద్యమాలను చీల్చడానికి కృషిచేస్తున్నారు.

కార్మికుల హక్కులను రక్షించుతూ, ట్రేడుయూనియన్ కాంగ్రెసు అనేక పోరాటాలను నడిపింది. నేడు 5 లక్షల సభ్యత్వం కలిగివుంది. అఖిలభారత కిసాన్‌సభ రైతులకు సేవచేస్తూ నేడు 8 లక్షల సభ్యత్వం కలిగివుంది. విద్యార్థి హక్కులకొరకు పోరాడుతున్న విద్యార్థి ఫెడరేషన్‌లో 80 వేల సభ్యులున్నారు.

ఇలా దినదినాభివృద్ధిచెందుతూ వర్ధిల్లుతున్న ప్రజాసంఘాలకు పోటీపెట్టడమంటే ఏమిటి? ఇంతవరకు అన్ని రాజకీయ పార్టీలవారు, ప్రజాసేవకులందరు నిర్మించిన ప్రజావుద్యమాలను చీల్చడమేకదా? దీనిని ప్రజా వుద్యమాభిలాషులు ఎన్నటికీ సహించజాలరు.

నేడు అన్ని ప్రజాసంఘాలు కాంగ్రెసు జెండాక్రిందనే వుండాలనీ, కాంగ్రెసు నాయకత్వాన్నే స్వీకరించాలనీ, కోరడమంటే ఏమిటి? ముస్లిములు, నిమ్నజాతులవారు కార్మిక, రైతు ప్రజావుద్యమాలలో నుంచి చీలిపోవడమన్నమాట. వేరువేరు కార్మికసంఘాలను, రైతుసంఘాలను నిర్మించడమన్నమాట.

ఈవిధంగా ప్రజావుద్యమాలను చీల్చడాన్ని ప్రజాసంఘాలలో పనిచేసేవారెవరూ సహించరు. పెట్టుబడిదారుల ఏజెంట్లను కార్మికులు, జమీందారుల ఏజెంట్లను రైతులు, ఎలా ఎదిరించారో, ఆదేవిధంగా ఈ చీలికలు తెచ్చేవారిని ఎదిరించాలి. తమ్ము తాము రక్షించుకొంటూ, మరింత ప్రజాసమీకరణకు పూనుకోవాలి.

పార్టీఫండు వసూళ్లు

(రు. 10 లోపు వసూళ్లు ప్రజాశక్తిలో వేయము అని తెలిపాం. అయినా అలాంటి వసూళ్లను పేర్కొంటున్నారు. ఇక మీదట అలాంటి వసూళ్లను ప్రజాశక్తిలో పేర్కొనము. జిల్లా ఆఫీసు కార్యదర్శులు ఈ విషయం గుర్తించాలి. అలాంటి వసూళ్ల నన్నిటిని కలిపి 'చిల్లర వసూళ్లు'గా ఆయా ప్రాంతాల వసూళ్లలోనే చేర్చాలి.)

★

గత సంచికలో ప్రకటించిన మొత్తం	14273	1	7
శ్రీపోతినేని నాగభూషణం	20	0	0
శ్రీశిరం చంద్రగుప్త	25	0	0
శ్రీసూర్యదేవర నాగభూషణం (ఉగాది కానుక)	5	0	0
అంక జోగారావు (రాష్ట్ర ప్రెస్‌వర్కర్సు యూనియన్ కార్యదర్శి) పెళ్ళిసందర్భంలో			
శ్రీ చలంచర్ల బ్రహ్మం	50	0	0
,, తేలు వీరయ్య	25	0	0
ఏలూరు ప్రెస్‌వర్కర్సు	5	0	0
కామల దండలు	1	0	0
ఇతర వసూళ్లు	5	0	0

నెల్లూరు జిల్లా

ఒక నెల్లూరుటౌన్ ఉపాధ్యాయుడు	10	0	0
రామాపురం (యల్లయపాలెంమజరా) యువకులు పనకట్టి సంపాదించినది	8	8	0
యిందుకూరు	4	0	0
వింగరాయకొండ వసూళ్లు	75	0	0

గుంటూరుజిల్లా

శ్రీయుతులు

వల్లూరు శ్రీనివాసాచార్యులు	50	0	0
గద్దె అప్పయ్య	50	0	0
గుజ్జర్లపూడి చలమయ్య	25	0	0
,, వెంకటప్పయ్య	25	0	0
గద్దె వెంకటపతిరావు	15	0	0
గుజ్జర్లపూడి శేషగిరిరావు	20	0	0
అయినంపూడి నరసయ్య	10	0	0
యిందుర్తి సుబ్రహ్మణ్యం	10	0	0
షేక్ అబ్దుల్ గఫూర్	10	0	0
కావూ శేషయ్య	15	0	0
గుజ్జర్లపూడి అంకినీడు	10	0	0
వాజరు (వ్యవసాయ కూలీ) సంపాదించిన 5 రోజుల కూలీ	5	0	0
వట్టికొండ రామయ్య (బెల్లంకొండవారి పాలెం)	10	0	0
కె. బ్రహ్మనంద బాలయోగి (వైకుంఠాశ్రమం)	16	0	0
దండా నారాయణస్వామి	75	0	0
పల్లపాడు పరిపోత	16	0	0
గుంటూరు విద్యార్థి ఫ్రాక్షన్	65	0	0
గుంటూరు టౌను కమిటీ	21	6	0
తెనాలితాలూకా	234	14	0
ఒంగోలుతాలూకా	98	0	0
చిలకలూరిపేట	15	0	0
నరసారావుపేట	70	0	0
సత్తెనపల్లి	148	0	0
సత్తెనపల్లి తాలూకా	10	0	0
మాచిమిరెడ్డి (పల్నాడు)	5	0	0
రామాపురం	25	0	0
బాపట్ల తాలూకా	19	0	0
చక్రవద్దులరంగస్వామి(వేటపాలెం)	10	0	0
సారధిద్వారా	27	0	0
దాసు	10	0	0
గుంటూరు టౌను కమిటీ	8	0	0
జెట్టి యల్లమందయ్య	10	0	0
గుమ్మడి బసవపున్నయ్య (కొల్లూరు)	300	0	0
కె. బ్రహ్మానందరావు	80	0	0
కనకమేడల వెంకటనారాయణ	100	0	0
లింగాపురం బుర్రకథ	200	0	0
చోడాయపాలెం బుర్రకథ	100	0	0
గూడపల్లి బుర్రకథ	100	0	0
వరహాపురం పెండ్లి	116	0	0
కనపర్తి అప్పారావు	10	0	0
మైనేని రామచంద్రయ్య	10	0	0
పమిడిమర్రు కూలీలు	8	0	0
కోటేశ్వరరావు	116	0	0
వి. రామకోటయ్య	10	0	0
కొల్లి వెంకటకృష్ణయ్య	12	0	0
వి. గోపాలకృష్ణయ్య	10	8	0
కె. భీమేశ్వరరావు	15	0	0
పొన్నెకల్లు	41	0	0
ఏరువ వెంకటరెడ్డి	40	0	0
గుర్రం వెంకటేశ్వరరావు	10	0	0
జన్నయ్య	10	0	0
కె. బ్రహ్మానందరావుద్వారా	28	0	0
మిక్కిలినేని సావిత్రి	10	0	0
రేపల్లె బుర్రకథ (నాజరు)	100	0	0
కాడిపర్రు ,, (కారుమూరు)	20	0	0
జూపూడి ,, ,,	60	0	0
వెంగళాయపాలెంబుర్రకథ(నాజరు)	100	0	0
వి. ఆర్. కె. ప్రసాదు	20	0	0
మిక్కిలినేని సుబ్బారావు (ఉంగరం)			
పి. అమరయ్య	100	0	0
జేజాతుపురం	12	8	0

తెనాలి తాలూకా

యలమర్రు కోతలతాలూకు	30	0	0
గొత్త హనుమంతరావుజాగర్లమూడి	10	0	0
మండావ వెంకాయమ్మ జాగర్లమూడి	25	0	0
పెనిగళ్ల గోపాలకృష్ణరావు దోనెపూడి	10	0	0
కుందుర్తి ప్రసాదరావు దుగ్గిరాల	100	0	0
కొల్లిపర భాస్కరరావు	5	0	0
పూరుబండి ఆచారి - ఉంగరంక్రింద కటెవరం	20	0	0
కటెవరం	7	8	0
పుదుం రామయ్యగారు తెనాలి	5	0	0
పట్టణ రజక సంఘం తెనాలి	5	0	0
బొట్టి వెంకటకృష్ణయ్యగారి కుమార్తె స్వర్ణ జ్యోతిర్మయి వివాహసందర్భంలో వెంకటకృష్ణయ్యగారిచ్చిన రొక్కం దావులూరు	20	0	0
రూసుగుంట్ల సీతారామస్వామిగారు దావులూరు	5	0	0
తెనాలిలో నాజర్ బుర్రకథ	100	0	0

కృష్ణాజిల్లా

(గన్నవరం తాలూకా)

గూడపల్లి వెంకటసుబ్బారావు	20	0	0
ముక్కామల వెంకట సుబ్బారావు	15	0	0
అట్లూరి శ్రీరంగనాయకులు	25	0	0
బుద్ధవరంనుండి చిల్లరగా	15	0	0
అన్నె కృష్ణయ్య - అమ్మకుడు	10	0	0
అట్లూరి సరోజిని	10	0	0
గూడపాటి నరసింహారావు	26	0	0
గూడపాటి రామకోటయ్య	15	0	0
దావాజిగూడెంనుండి చిల్లరగా	3	0	0

(బందరు తాలూకా)

యస్. గోపాలరావు	20	0	0
నేషనల్ కాలేజివర్కర్సు(బందరు)	11	10	0
కప్పలదొడ్డి పార్టీసభ్యులు	82	8	0
పోలవరం పార్టీసభ్యులు	55	0	0
డి. వి. సుబ్బారావు	10	0	0
సి. హెచ్. పొదరి	35	0	0
మద్ది రామయ్య	10	0	0
యం. రాజగోపాలరావు	10	0	0
ఇంటరు విద్యార్థులనుండి	16	0	0
పూటుకూరి కోటనాగయ్య	10	0	0
వేములపల్లి సూర్యప్రకాశరావు	10	0	0
బందరు తాలూకానుండి చిల్లరగా	61	4	0

(దివి తాలూకా)

పరిపోతలు కోయుటద్వారా ;

కష్తాన్‌పాలెం గ్రామంనుండి	28	0	0
పెదుపోలు ,,	20	0	0
వేములమడ ,,	28	0	0
ఆముదార్లంక ,,	8	12	0
బార్లపూడి ,,	50	0	0
కొక్కిలిగడ్డ కొత్తపాలెం	24	0	0
శ్రీ వేమూరి కృష్ణమూర్తి వివాహ సందర్భంలో	25	0	0
శ్రీ కోనేరు సత్యనారాయణ	10	0	0
వేములమడగ్రామంనుండి చిల్లరగా	58	0	0

(కైకలూరు తాలూకా)

వై. వెంకటరత్నం - వాడపల్లి	75	0	0
యస్. వెంకటేశ్వరరావు ,,	60	0	0

(నూజివీడు తాలూకా)

అగిరిపల్లి పిరుసాళ్లల్లో హుండీల ద్వారా	9	6	0
నూజివీడు నుండి చిల్లరగా	7	0	0
గంపలగూడెం నుండి చిల్లరగా	24	0	0

బ్యాండు సెట్టు ద్వారా

తేలప్రోలు రైతుమహాసభ ద్వారా	25	0	0
కంచకచర్ల రైతుమహాసభ	25	0	0
వెల్వడం రైతుమహాస	25	0	0

బుర్రకథ దళం ద్వారా

కంచకచర్ల రైతుమహాసభ నుండి	50	0	0
మొత్తం	19905	11	7

కంచుకాగడా

1945 జనవరి 21 వతేదీన బందరుటౌను హాలులో అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతను ఆంధ్రరాష్ట్ర జాతీయ రచయితల సభ జరిగింది. పుయ్యూరు కుమారరాజాగారు ప్రారంభోత్సవం జరిపారు. కోలవెన్ను రామకోటేశ్వరరావుగారిని అధ్యక్షులుగను, మైనేని రామకోటయ్యగారిని కార్యదర్శిగను ఎన్నుకొన్నారు... ఎంచారు.

జనవరి 22 వ తేదీన బందరు శాంతినికేతనంలో బులుసు రామకృష్ణారావుగారి అధ్యక్షత క్రింద ఒక రచయితలసభ జరిపి 'కళ్యాణ సమితి' అనే సంఘం స్థాపించారు.

జనవరి 22 వ తేదీన బందరులోనే ఆంధ్ర రాష్ట్ర మోడరన్ రైటర్సువారు శాంతినికేతనంలో పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతనసమావేశమయ్యారు. "మోడరన్ రైటర్సు కాంగ్రెసు"ను స్థాపించారు. కళ్యాణ సమితిలోని ప్రతిసాధారణ సభ్యుడు యీ కాంగ్రెసునందు చేరాలని నిర్ణయించారు. [ఈ వార్త ఒక్కి బందరునుంచి వెలువడే 'ఆంధ్రకేసరి' పత్రిక జనవరి 25వ తేదీ సంచికలోనూ, ఫిబ్రవరి 1వ తేదీసంచికలో మా ప్రకటించబడ్డాయి]

అంటే, రెండురోజుల్లో మూడుసంఘాలు. 1 జాతీయ రచనామండలి, 2 కళ్యాణసమితి 3 మోడరన్ రైటర్స్ కాంగ్రెసు అనేవి. సృష్టించబడ్డాయన్నమాట. మూడింటి ఆశయం జాతీయరచనలను ప్రోత్సహించడమని చెప్పు కొంటున్నారు. అన్నిటిలోనూ పాల్గొన్న వ్యక్తులుదాదాపు ఒకే మురావారు—కమ్యూనిస్టు వ్యతిరేకులు.

ఐతే మూడు సంఘాల అవసరమెందు కొచ్చింది? సాహిత్యసేవ, ప్రజాసేవ చేయడమే ఆశయమయితే యీ పుప్పిగంతు లెందుకు?

ఓస్లో ఒక రహస్యముంది. జాతీయరచనా మండలికి శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావు గారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. వారు ఒక షరతు పెట్టారు. ప్రతిపుస్తకాన్ని తాము పరిశీలించితేగాని సంఘం పేరున ప్రకటించవీలులేదన్నారు. దూషణతప్ప వేరు కార్యక్రమంలేని కమ్యూనిస్టువ్యతిరేకులకు యిది గిట్టలేదు. తమ వ్రాతలు పరిశీలించిన ఏ పెద్ద మనిషి అవి ప్రకటించడానికి అనుమతించుతాడు? అనే సందేహం కలిగింది.

ఫలితం? అయ్యదేవరవారు 21 వ తేదీన శంకుస్థాపన చేసిన 'జాతీయ రచనామండలి' అనే సంస్థ వారిశిష్యుల జేబుల్లోకిపోయి అంతర్ధాన మయింది. 22 వ తేదీన కళ్యాణసమితి మొలక మొత్తింది. సాయంత్రానికి "ఆంధ్ర రాష్ట్ర మోడరన్ రైటర్స్ కాంగ్రెసు"గా అవతారం దాల్చింది.

ఒక ఆదర్శంకోసం కష్టించి పనిచేయాలనే ఆశయముంటే ఎవరైనా ప్రజాసేవ చేయగల్గుతారు. వీరికి అలాంటి ఆదర్శం గాని, ఆశయంగాని లేదు. కమ్యూనిస్టులను వ్యతిరేకించడమే వారి ఆదర్శం. దుష్ప్రచారమే వారి కార్యక్రమం.

అందుచే యిలాంటి చౌకబారు యిమిటేషనులు చేస్తున్నారు పాపం! పైన రుజువుచేసి నట్లుగా కుప్పిగంతులు వేస్తున్నారు. నిమిషానికొక మాట! రోజుకొక రంగు! పూటకొక సంఘం పెడుతున్నారు. చూడండి మరి!

అభ్యుదయ రచయితలసంఘానికి పోటీగా "జాతీయ రచనామండలి" లేదా, "మోడరన్ రైటర్స్ కాంగ్రెసు". రైతుసంఘానికి పోటీగా "కిసాన్ కాంగ్రెస్", విద్యార్థి సంఘానికి పోటీగా "విద్యార్థి కాంగ్రెస్," యువజన కాంగ్రెసు! బాల కాంగ్రెసు!! యిదీ వరుస!!! ఈ మధ్యనే 'ప్రజా నాట్యమండలి'కి పోటీగా కాబోలు "జాతీయ ప్రదర్శనామండలి" అని అధ్వాన్నం జూ చేశారు.

ఆంధ్ర ప్రజల కవి గురజాడ అప్పారావు గారి గీతాలు వీరికి పాఠాలు బోధించుతాయనే ఆశతో యిచట పుదహరించుతున్నాను:

"ఓర్వలేని పిశాచి దేశం
మూలుగులు పీల్చేసెనోయ్!
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయ్!
పరుల కలిమికి పొర్లియేడ్చే
పాపికెక్కడ సుఖం కద్దోయ్!
ఒకరిమేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయ్!
దేశాభిమానం నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయ్!
పూని యేదైనాను వొక మేల్
కూర్చి జనులకు చూపవోయ్!"

రాష్ట్ర రైతుమహాసభపై ప్రభుత్వ నిషేధం

తొలగించమని గ్రామ గ్రామాన ఆందోళన జరపాలి

15-3-45 న తెనాలిలో జరిగిన రాష్ట్ర రైతుసంఘ జనరల్ బాడీ సమావేశంలో యీ క్రింది తీర్మానం గావించబడింది :-

"ఈ నెల 28, 29 తేదీలలో జరుప బూనిన ఏనిమిదవ ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభను మద్రాసు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ప్రభుత్వం వారి ఈ నిరంకుశ చర్యను ఈసభవారు ఖండించుచున్నారు. అధికాహారోత్పత్తి, రేషనింగు, కంట్రోలు మున్నగు దేశరక్షణ కార్యకలాపాలకై లక్షల రైతాంగాన్ని ఉత్సాహపరచే బ్రహ్మాండమైన ఈ సమీకరణను ఆపివేయడం దేశరక్షణకే దెబ్బ. ఈ ప్రభుత్వం ఉత్తరువును ఆంధ్రరైతాంగమంతా తమ ప్రాథమిక పౌరసత్వ హక్కులపై దాడిగా భావించుతోంది.

"మహాసభను అనుమతి నిరాకరిస్తూ ప్రభుత్వం చూపిన రహదారి, ఆహార, ఆరోగ్య, ఇబ్బందుల కారణాలు కేవలం సాకుమాత్రమే గాని, యదార్థములుగావు. లక్షమంది రైతులను సమీకరించిన గత బెజవాడ అఖిలభారత మహాసభ రైళ్లు, కార్లు, మున్నగు రహదారి సౌకర్యాలపై ఎలాంటివత్తిడి,ఇబ్బంది కల్గించలేదని రుజువుచేసింది. రెండు మూడు వేల రెండెడ్లబండ్లపైన యీ యాత్రాదళాలుగ బయలుదేరి కాలినడకను, రైతులువచ్చారు. రేషనింగు పరియాయి వెలుపల, సూచనస్థానాలియ్యంతో, సభ పూర్తవుతుంది. ఇందువల్ల ఆహార యిబ్బందులు కలుగుతవంటే, అర్థంలేదు. సభజరిగే ప్రాంతంలో ప్రబలమైన అంటువ్యాధులు లేవు. అంతేగాక సభా ప్రదేశమందు ఆరోగ్యరక్షణ కవసరమైన అన్ని ఏర్పాటు చేయబడతాయని హామీ యివ్వబడింది. అఖిలభారత రైతు మహాసభలో మనంచేసిన ఏర్పాటే యిందుకు నిదర్శనం. కాబట్టి మహాసభకు అనుమతించ వీలులేదని ప్రభుత్వం చెప్పిన కారణాలన్నీ సాకులు మాత్రమేనని యీ సభవారు భావిస్తున్నారు.

"మహాసభ జరుగనుండగా వేలకొలది ఆంధ్ర రైతాంగం ఐక్యకంఠంతో జాతీయనాయకుల విడుదలను కోరుతుంది. కాంగ్రెసు-లీగు ఐక్యతతో జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకొనుటకు పిలుపు నిస్తుంది. ప్రజా పోషణకు, దేశరక్షణకు అదనపు పంటలు పండించుటకు, అందుకవసరమైన బంజరుసాగు, నీటి వసతులు, మున్నగు సమస్యలపై మార్గదర్శి అయ్యేది. దేశంలో వ్యాపిస్తున్న కరువు కాటకాలను, తద్వారా ప్రబలుతున్న అంటు రోగాలను, ఎదుర్కొనుటకు ఆంధ్ర రైతాంగాన్ని మేలుకొల్పేది. ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటున్న అనేక క్లిష్టసమస్యలను ప్రజా సహకారం లేకుండా ఏ ప్రభుత్వమూ పరిష్కరించజాలదనే విషయం అన్ని రాష్ట్రాలలోను అనుభవ పూర్వకంగా చూస్తున్నాం. అలాంటి ప్రజా సంస్థల తోడ్పాటుకు బదులు, ప్రభుత్వం ప్రజాసంస్థల సాధారణ కార్యనిర్వహణనే అడ్డుగొట్టి, సభను నిషేధించి, అసలే క్లిష్టతరమైన సమస్యలను మరింత విషమంచేయు ప్రభుత్వ చర్యను యీ సభవారు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఆంధ్ర రైతాంగమంతా యీ ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా గ్రామ గ్రామాన ఆందోళన జరిపి, మహాసభను జరుపుకొనే హక్కును సాధించాలని యీ సభవారు కోరుతున్నారు.

"ప్రభుత్వం నేడు ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభను జరపకుండా అటంకపరచింది. దేశములో నేడు వ్యాపించియున్న రాజకీయ ప్రతిష్టంభనను, జాతీయోద్యమంలోను, రైతుపుద్యమంలోనువచ్చిన, చీలికలను, ఆధారంగాతీసుకొని ప్రజాపుద్యమంపై దాడి చేసింది. ప్రతి స్వాతంత్ర్య ప్రియుడు, ప్రతి ప్రజాసేవకుడు, దీనిని ప్రజలపౌరసత్వహక్కులనే దెబ్బగొట్టడంగా గుర్తించి, జాతీయైక్యతకు, ప్రజాఐక్యతకు పూనుకొని పనిచేస్తారని, అప్పుడే యీ నిరంకుశ ప్రభుత్వ ఆటలను కట్టించగలమని, యీ సభవారు హెచ్చరించుచున్నారు."

★

రాష్ట్ర రైతు సంఘానికి క్రొత్త కార్యనిర్వాహక వర్గం

అధ్యక్షులు :
కడియాల గోపాలరావుగారు
ఉపాధ్యక్షులు :
తరిమెల నాగిరెడ్డిగారు
ప్రధానకార్యదర్శి :
నండూరి ప్రసాదరావుగారు
సహాయ కార్యదర్శులు :
ముక్కామల నాగభూషణంగారు
వావిలాల గోపాలకృష్ణయ్యగారు
సభ్యులు :
బెండాళం గవరయ్యగారు
కోడుగంటి గోవిందరావుగారు
నామన బాపన్నగారు
చింతం సత్యనారాయణదాసుగారు
ఉద్దరాజు సూరపరాజుగారు
గారపాటి సత్యనారాయణగారు
అనుమర్లపూడి శీతారామారావుగారు
కాట్రగడ్డ రాజగోపాలరావుగారు
కొల్లా వెంకయ్యగారు
బసవారెడ్డి శంకరయ్యగారు
రాటకొండ నరసింహారెడ్డిగారు
పినుగుల గోవిందప్పనాయుడుగారు
యస్. వరదారెడ్డిగారు
సి. పుల్లారెడ్డిగారు
బకర్ సదాశివన్‌గారు
పురిమెట్ల వెంకట్రామప్పగారు

అఖిలభారత కిసాన్‌కమిటీకి ఈ క్రింది వారు సభ్యులుగాఎన్నుకోబడిరి: శ్రీ కడియాల గోపాలరావు, నండూరి ప్రసాదరావు, ముక్కామల నాగభూషణం, వావిలాల గోపాలకృష్ణయ్య, చలసాని వాసుదేవరావు, పి. సుందరయ్య, అట్లూరి శ్రీమన్నారాయణ, కొల్లా వెంకయ్య, బి. వి. కొండయ్య, వై. స్వామిరెడ్డి, టి. నాగిరెడ్డి, బి. శంకరయ్య, కె. గోవిందరావు, సిమ్మకాయల బాపన్నార్యుడు, కె. రాజగోపాలరావు, మాలెంపాటి శీతారామయ్య, గారపాటి సత్యనారాయణ, పసల సత్యనారాయణ, వై. ఈశ్వరరెడ్డి, కె. వి. సుబ్బయ్యగారలు. 9 వ అఖిలభారత రైతు మహాసభకు అధ్యక్షులుగా ముజఫర్ అహమ్మద్‌గారిని సూచించడమైంది.

గండికోట ప్రాజెక్టువల్ల నెల్లూరుజిల్లాకు కలిగే లాభం

నెల్లూరుజిల్లా యందలి నెల్లూరు, కోవూరు తాలూకాలకు డెల్టా లేక, సకాలానికి నీరు అందక, రైతులు మెట్టపైర్లపై ఆధారపడుతున్నారు. ఇందువల్ల, సారవంతమైన కొన్ని లక్షల యకరాలలో తక్కువపంట పండుతోంది. 20 సంవత్సరాలుగా రైతులు గండికోట ప్రాజెక్టుకై ఆందోళన చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం తలపెట్టిన మూడు పెద్ద ప్రాజెక్టులలో గండికోట ప్రాజెక్టుఒకటి. దీని క్రింద ప్రభుత్వం అంచనా ప్రకారం నెల్లూరుజిల్లాలో 1½ లక్ష యకరాలు, కడప జిల్లాలో 1 లక్ష యకరాలు, మెట్టభూమి మాగాణిక్రిందికి వస్తుంది. 2 సంవత్సరాల క్రితం ప్రభుత్వంచే ఇన్‌వెస్టిగేషన్ స్టాపు కూడ నియమింపబడింది. ఈ కార్యానికి రైతులు కూడా తోడ్పడ్డారు. యకరం 1కి రు. 20 మొదలు రు. 30 ల వరకూ ఉచితంగా ఇస్తామని ప్రకటించారు. ప్రాజెక్టు 1948 లో అమల్లోకి వస్తుందని ప్రభుత్వం తెలియజేసింది.

ఇన్ని యేర్పాట్లు జరుగుతూన్న సందర్భంలో, అకస్మాత్తుగా ఒకపిడుగువంటి వార్త నెల్లూరుజిల్లా రైతుల్ని కలవర పరచింది. ఈ ప్రాజెక్టు నెల్లూరుకు పనికిరాదనీ, కారణం కడపజిల్లా భూములకు పోను నెల్లూరుజిల్లాకు నీరు చాలదనీ, గండికోట ఇంజనీరు అభిప్రాయ పడ్డాడట. ఫిబ్రవరి 22 న నెల్లూరు జిల్లాకు సంబంధించిన స్టాపును రద్దుచేయవలసిందంటూ, ఉత్తరువులు వచ్చాయి.

నీరు చాలదని, ప్రాజెక్టును నెల్లూరు జిల్లాకు వర్తింపజేయకపోవడంలో అర్థంలేదు. ఎందుకంటే, గండికోట ప్రాజెక్టు అమల్లోకి వచ్చినా, పెన్నానదిలోని నీరు 21 పంతులు మాత్రమే ఉపయోగానికి వస్తుంది. మిగతా 80 పాళ్లుసముద్రంపాలవుతుంది. పైగా, గండికోట, సోమశిలల మధ్య ఎన్నో ఉప నదులు పెన్నలో కలుస్తాయి. సోమశిలవద్ద ఆనకట్ట కట్టి, షట్టర్లుపెట్టి, నీటినివదలినా, గండికోట క్రింద సాగవుతాయనుకున్న భూములన్నీ నెల్లూరు జిల్లాలో సాగుకు వస్తాయి. అందువల్ల, పై సాకు అర్థంలేనిది. అందువల్ల, ప్రభుత్వం వెంటనే ఇన్వెస్టిగేషన్ స్టాపును తిరిగి నియమించి, ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవలసిందని కోరుచున్నాను. ఈవిషయమై ప్రజల్లో ఆందోళన సాగించుటకు ఫిబ్రవరి 25 న జరిగిన జిల్లా రైతుమహాసభలో ఒక కమిటీ కూడా నియమించబడింది.

గమనిక

★

అఖిలభారత రైతు మహాసభకు వెళ్ళగోరు ప్రతినిధులు, ప్రేక్షకులు మార్చి 28,29 తేదీలలో కలకత్తాకు బయలుదేరాలి.

బెజవాడలో ఇనుము సప్లయి

ఆంధ్రా ఇంజనీరింగు కంపెనీ (ప్రొప్రయిటరు చుండూరు వెంకటరెడ్డి) వారికి ఇప్పటి నుండి వచ్చేయావత్తు ఇనుప సామగ్రి గృహ, వ్యవసాయ పరిశ్రమలకు సంబంధించిన పనిముట్లు ఆ యా శాఖలకు సంబంధించిన ఆఫీసర్ల ద్వారా పర్మిట్లుపొంది తీసుకొనవచ్చును. కాన రైతు సోదరులందరు కావలసిన ఇనుము, గృహ పరికరాలకైతే తహశీల్దారు, వ్యవసాయ పరికరాలైతే తాలూకా డిమాన్‌స్ట్రేటరు, పరిశ్రమల పరికరాలైతే ఇండస్ట్రియల్ ఆఫీసరుగార్ల ద్వారా పర్మిట్లు పొంది ఒక్కొక్కరు 5 హండ్రడ్ వెయిటుల వరకూ తీసికొనవచ్చును. అప్లికేషన్లన్నియు చుండూరు వెంకటరెడ్డిగారు, బెజవాడకు వ్రాసి పైనుదహరించిన ప్రకారం సర్టిపైచేయించి రైతులువచ్చి తీసికొన వచ్చును. ఈ సదవకాశాన్ని రైతు సోదరులంతా వినియోగించుకోవాలి.

13-3-45 బెజవాడ } కార్యదర్శి, బెజవాడతాలూకారైతుసంఘం.

పశ్చిమగోదావరి జిల్లా నిమ్నజాతుల మహాసభ

ఈ నెల 26 వ తేదీని పెంటపాడుగ్రామం (తాడేపల్లిగూడెం తాలూకా) లో పశ్చిమగోదావరి జిల్లా నిమ్నజాతుల ద్వితీయమహాసభ జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఈలివాడపల్లి గారు మహాసభకు అధ్యక్షత వహిస్తారు. ఏలూరు తాలూకా ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ నీలం వెంకయ్యగారు ప్రారంభోత్సవం చేస్తారు.

పార్టీ ఫండు వసూళ్లు

(రు. 10 లోపు వసూళ్ల ప్రజాశక్తిలో వేయము అని తెలిపాం. అయినా అలాంటి వసూళ్లను పేర్కొంటున్నారు. ఇక మీదట అలాంటి వసూళ్లను ప్రజాశక్తిలో పేర్కొనము. జిల్లా ఆఫీసు కార్యదర్శులు ఈ విషయం గుర్తించాలి. అలాంటి వసూళ్ల నన్నిటిని కలిపి 'చిల్లర వసూళ్లు'గ ఆయా ప్రాంతాల వసూళ్లలోనే చేర్చాలి.)

★

గత సంచికలో ప్రకటించిన

మొత్తం	14873	1	7
శ్రీ పోతినేని నాగభూషణం	20	0	0
శ్రీ శిరం చంద్రగుప్త	25	0	0
శ్రీ సూర్యదేవర నాగభూషణం (ఉగాది కానుక)	5	0	0
లంక జోగారావు (రాష్ట్ర ప్రెస్‌వర్కర్సు యూనియన్ కార్యదర్శి) పెళ్ళిసందర్భంలో			
శ్రీ చలంచర్ల బ్రహ్మం	50	0	0
,, తేలు వీరయ్య	25	0	0
ఏలూరు ప్రెస్‌వర్కర్సు	5	0	0
కామలి దండలు	1	6	0
ఇతర వసూళ్లు	5	0	0

నెల్లూరు జిల్లా

ఒక నెల్లూరుటౌన్ ఉపాధ్యాయుడు	10	0	0
రామాపురం (యువజన పాకెంచుజరా) యువకులు పసకట్టి సంపాదించినది	8	8	0
యిందుపూరు	4	0	0
వింగరాయకొండ వసూళ్లు	75	0	0

గుంటూరుజిల్లా

శ్రీయుతులు

వల్లూరు శ్రీనివాసాచార్యులు	50	0	0
గద్దె అప్పయ్య	50	0	0
గుజ్జర్లపూడి చలమయ్య	25	0	0
,, వెంకటప్పయ్య	25	0	0
గద్దె వెంకటపతిరావు	15	0	0
గుజ్జర్లపూడి శేషగిరిరావు	20	0	0
అయినంపూడి నరసయ్య	10	0	0
యిందుర్తి సుబ్రహ్మణ్యం	10	0	0
షేక్ అబ్దుల్ గఫూర్	10	0	0
కాపా శేషయ్య	15	0	0
గుజ్జర్లపూడి అంకినీడు	10	0	0
నాజరు (వ్యవసాయ కూలీ) సంపాదించిన 5 రోజుల కూలీ	5	0	0
వట్టికొండ రామయ్య (బెల్లంకొండవారి పాలెం)	10	0	0
కె. బ్రహ్మానంద పాలయోగి (శైవలాశ్రమం)	10	0	0
దండా నారాయణస్వామి	75	0	0
పల్లపాడు వంకోత	16	0	0
గుంటూరు విద్యార్థి ఫ్రాక్షన్	65	0	0
గుంటూరు ఉప్పు కమిటీ	21	0	0
రేపల్లెతాలూకా	234	14	0
ఒంగోలుతాలూకా	98	0	0
చిలకలూరిపేట	15	0	0
నరసారావుపేట	70	0	0
సత్తెనపల్లి	148	0	0
సత్తెనపల్లి తాలూకా	10	0	0
హనిమిరెడ్డి (పత్సూరు)	5	0	0
రామాపురం	25	0	0
బాపట్ల తాలూకా	19	0	0
చక్రవర్తులరంగస్వామి(పేటపాలెం)	10	0	0
పొరదిరాడ్డా	27	0	0

కంచుకాగడా

1945 జనవరి 21 వ తేదీన బందరుటౌను హాలులో అయ్యదేవర కాళేశ్వరరావుగారి అధ్యక్షతను ఆంధ్రరాష్ట్ర జాతీయ రచయితల సభ జరిగింది. వుయ్యూరు కుమారరాజాగారు ప్రారంభోత్సవం జరిపారు. కోలవెన్ను రామకోటేశ్వరరావుగారిని అధ్యక్షులుగను, మైనేని రామకోటయ్యగారిని కార్యదర్శిగను ఎంచుకున్నారు.

జనవరి 22 వ తేదీన బందరు శాంతినికేతనంలో బుడుసు రామకృష్ణారావుగారి అధ్యక్షతక్రింద ఒక రచయితలసభ జరిపి 'కళ్యాణ సమితి' అనే సంఘం స్థాపించారు.

జనవరి 22 వ తేదీన బందరులోనే ఆంధ్ర రాష్ట్ర మోడరన్ రైటర్సువారు శాంతినికేతనంలో వేమవుర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతనసమావేశమయ్యారు."మోడరన్ రైటర్సు కాంగ్రెసు"ను స్థాపించారు. కళ్యాణ సమితిలోని ప్రతిసాధారణ సభ్యుడు యీ కాంగ్రెసునందు చేరాలని నిర్ణయించారు. [ఈ వార్త లన్నీ బందరునుంచి వెలువడే 'ఆంధ్రకేసరి' పత్రిక జనవరి 25వ తేదీ సంచికలోనూ, ఫిబ్రవరి 1వ తేదీసంచికలోనూ ప్రకటించబడ్డాయి]

అంటే. రెండురోజుల్లో మూడుసంఘాలు. 1 జాతీయ రచనామండలి, 2 కళ్యాణసమితి 3 మోడరన్ రైటర్సుకాంగ్రెసు అనబడే నిర్మించబడ్డాయన్నమాట. మూడింటి ఆశయం జాతీయరచనలను ప్రోత్సహించడమని చెప్పుకొంటున్నారు. అన్నిటిలోనూ పాల్గొన్న వ్యక్తులుదాదాపు ఒకే మఠావారు—కమ్యూనిస్టు వ్యతిరేకులు.

ఐతే మూడు సంఘాల అవసరమెందుకొచ్చింది? సాహిత్యసేవ, ప్రజాసేవ చేయడమే ఆశయమయితే యీ కుప్పిగంతులెందుకు?

దీన్లో ఒక రహస్యముంది. జాతీయరచనామండలికి శ్రీ కోలవెన్ను రామకోటేశ్వరరావుగారిని అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. వారు ఒక షరతు పెట్టారు. ప్రతిపుస్తకాన్ని తాము పరిశీలించితేగాని సంఘం పేరున ప్రకటించవీలులేదన్నారు. దూషణతప్ప వేరు కార్యక్రమంలేని కమ్యూనిస్టువ్యతిరేకులకు యిది గిట్టలేదు. తమ వ్రాతలు పరిశీలించిన పెద్దమనిషి అవి ప్రకటించడానికి అనుమతించువాడు? అనే సందేహం కలిగింది.

ఫలితం? అయ్యదేవరవారు 21 వ తేదీన శంకుస్థాపన చేసిన 'జాతీయ రచనామండలి' అనే సంస్థ వారిశిష్యుల జేబుల్లోకిపోయి అంతర్థాన మయింది. 22 వ తేదీన కళ్యాణసమితి మొలకెత్తింది. సాయంత్రానికి "ఆంధ్ర రాష్ట్ర మోడరన్ రైటర్సు కాంగ్రెసు"గా అవతారం దాల్చింది.

ఒక ఆదర్శంకోసం కష్టించి పనిచేయాలనే ఆశయముంటే ఎవరైనా ప్రజాసేవ చేయగల్గుతారు. వైమువారికి అలాంటి ఆదర్శంగాని, ఆశయంగాని లేదు. కమ్యూనిస్టులను వ్యతిరేకించడమే వారి ఆదర్శం. దుష్ప్రచారమే వారి కార్యక్రమం.

అందుచే యిలాంటి చౌకబారు యిమిటేషనులు చేస్తున్నారు పాపం! పైన రుజువుచేసినట్లుగా కుప్పిగంతులు వేస్తున్నారు. నిమిషానికొక మాట! రోజుకొక రంగు! పూటకొక సంఘం పెడుతున్నారు. చూడండి మరి!

అభ్యుదయ రచయితలసంఘానికి పోటీగా "జాతీయ రచనామండలి" లేదా, "మోడరన్ రైటర్సు కాంగ్రెసు", రైతుసంఘానికి పోటీగా "కిసాన్ కాంగ్రెస్", విద్యార్థి సంఘానికి పోటీగా "విద్యార్థి కాంగ్రెస్," యువజన కాంగ్రెసు! బాల కాంగ్రెసు!! యిదీ వరుస!!! ఈ మధ్యనే 'ప్రజా నాట్యమండలి'కి పోటీగా కాబోలు "జాతీయ ప్రదర్శనామండలి" అని అడ్వర్టైజు చేశారు.

ఆంధ్ర ప్రజల కవి గురజాడ అప్పారావుగారి గీతాలు వీరికి పాఠాలు బోధించుతాయనే ఆశతో యిచట వుదహరించుచున్నాను:

"ఓర్వలేని పిశాచి దేశం
మూలుగులు పీల్చేసెనోయ్!
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయ్!
పరుల కలిమికి పొర్లియేడ్చే
పాపికెక్కడ సుఖం కద్దోయ్!
ఒకరిమేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయ్!
దేశాభిమానం నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయ్!
పూని యేదైనాను వొక మేల్
కూర్చి జనులకు చూపవోయ్!"

దాసు	10	0	0
గుంటూరు టౌను కమిటీ	8	0	0
జెట్టి యల్లమందయ్య	10	0	0
గుమ్మడి జనవవున్నయ్య (కొల్లూరు)	300	0	0
కె. బ్రహ్మానందరావు	80	0	0
కనకమేడల వెంకటనారాయణ	100	0	0
లింగాపురం బుర్రకథ	200	0	0
చోడాయపాలెం బుర్రకథ	100	0	0
గూడపల్లి బుర్రకథ	100	0	0
వరహాపురం పెండ్లి	116	0	0
కనపర్తి అప్పాదాసు	10	0	0
మైనేని రామచంద్రయ్య	10	0	0
పమిడిమర్రు కూలీలు	8	0	0
కోటేశ్వరరావు	116	0	0
వి. రామకోటయ్య	10	0	0
కొల్లి వెంకటకృష్ణయ్య	12	0	0
పి. గోపాలకృష్ణయ్య	10	8	0
కె. భీమేశ్వరరావు	15	0	0
పొన్నెకల్లు	41	0	0
పిరువ వెంకటరెడ్డి	40	0	0
గుర్రం వెంకటేశ్వరరావు	10	0	0
ఇన్నయ్య	10	0	0
కె. బ్రహ్మానందరావుద్వారా	23	0	0
మిక్కిలినేని సావిత్రి	10	0	0
రేపల్లె బుర్రకథ (నాజరు)	100	0	0
తాడిపర్రు ,, (కారుమూరు)	20	0	0
జూపూడి ,, ,,	60	0	0
వెంగళాయపాలెంబుర్రకథ(నాజరు)	100	0	0
పి. ఆర్. కె. ప్రసాదు	20	0	0
మిక్కిలినేని సుబ్బారావు (ఉంగరం)			
పి. ఆనురయ్య	100	0	0
పేజాతుపురం	12	8	0

తెనాలి తాలూకా

యలమర్రు కోతలతాలూకు	30	0	0
కొత్త హనుమంతరావుజాగర్లమూడి	10	0	0
మండాది వెంకాయమ్మ జాగర్లమూడి	25	0	0
వెనిగళ్ల సోమశేఖరరావు దోనెపూడి	10	0	0
కుందుర్తి ప్రసాదరావు దుగ్గిరాల	100	0	0
కొల్లిపర భాస్కరరావు	5	0	0
పూడుకుండి ఆచారి - ఉంగరంక్రింద కఠెవరం	20	0	0
కఠెవరం	7	8	0
పుడుం రామయ్యగారు తెనాలి	5	0	0
పట్టణ రజక సంఘం తెనాలి	5	0	0
బొట్టి వెంకటకృష్ణయ్యగారి కుమార్తె స్వర్ణలక్ష్మి వివాహసందర్భంలో వెంకటకృష్ణయ్యగారిచ్చిన రొక్కం దావులూరు	20	0	0
తూనుగుంట్ల సీతారామస్వామిగారు దావులూరు	5	0	0
తెనాలిలో నాజర్ బుర్రకథ	100	0	0

కృష్ణాజిల్లా

(గన్నవరం తాలూకా)

గూడపల్లి వెంకటసుబ్బారావు	20	0	0
ముక్కామల వెంకట సుబ్బారావు	15	0	0
అట్లూరి శ్రీరంగనాయకులు	25	0	0
బుద్ధవరంనుండి చిల్లరగా	15	0	0
అన్నే కృష్ణయ్య - అత్కూరు	10	0	0
అట్లూరి సరోజిని	10	0	0
గూడపాటి నరసింహారావు	26	0	0
గూడపాటి రామకోటయ్య	15	0	0
బావాజీగూడెంనుండి చిల్లరగా	8	0	0

(బందరు తాలూకా)

యస్. గోపాలరావు	20	0	0
నేషనల్ కాలేజివర్కర్సు(బందరు)	11	10	0
కప్పలదొడ్డి పార్టీసభ్యులు	82	8	0
పోలవరం పార్టీసభ్యులు	55	0	0
డి. వి. సుబ్బారావు	10	0	0
సి. హెచ్. చౌదరి	35	0	0
మద్ది రామయ్య	10	0	0
యం. రాజగోపాలరావు	10	0	0
ఇంటరు విద్యార్థులనుండి	16	0	0
పూటుకూరి కోటనాగయ్య	10	0	0
వేములపల్లి సూర్యప్రకాశరావు	10	0	0
బందరు తాలూకానుండి చిల్లరగా	61	4	0

(దివి తాలూకా)

పరికోతలు కోయుటద్వారా :

కప్తాన్‌పాలెం గ్రామంనుండి	23	0	0
వెలివోలు ,,	20	0	0
వేములమడ ,,	28	0	0
ఆముదార్లంక ,,	8	12	0
బార్లపూడి ,,	50	0	0
కొక్కిలిగడ్డ కొత్తపాలెం	24	0	0
శ్రీ వేమూరి కృష్ణమూర్తి వివాహ సందర్భంలో	25	0	0
శ్రీ కోనేరు సత్యనారాయణ	10	0	0
వేములమడగ్రామంనుండి చిల్లరగా	58	0	0

(కైకలూరు తాలూకా)

వై. వెంకటరత్నం - వాడపల్లి	75	0	0
యస్. వెంకటేశ్వరరావు ,,	50	0	0

(నూజివీడు తాలూకా)

ఆగిరిపల్లి తిరునాళ్లల్లో హుండీల ద్వారా	9	6	0
నూజివీడు నుండి చిల్లరగా	7	0	0
గంపలగూడెం నుండి చిల్లరగా	24	0	0

బ్యాండుసెట్టు ద్వారా

శింహాద్రిలు రైతుమహాసభ ద్వారా	25	0	0
కండకచర్ల రైతుమహాసభ	25	0	0
వెల్వడం రైతుమహాసభ	25	0	0

బుర్రకథ దళం ద్వారా

కంచకచర్ల రైతుమహాసభ నుండి	50	0	0
మొత్తం	19905	11	7

రాష్ట్ర రైతుమహాసభపై ప్రభుత్వ నిషేధం

తొలగించమని గ్రామ గ్రామాన ఆందోళన జరపాలి

15-3-45 న తెనాలిలో జరిగిన రాష్ట్ర రైతుసంఘ జనరల్ బాడీ సమావేశంలో యీ క్రింది తీర్మానం గావించబడింది :-

"ఈ నెల 28, 29 తేదీలలో జరుపతలచిన ఎనిమిదవ ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభకు మద్రాసు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. ప్రభుత్వం వారి ఈ నిరంకుశ చర్యను ఈసభవారు ఖండించుచున్నారు. అధికాహారోత్పత్తి, రేషనింగు, కంట్రోలు మున్నగు దేశరక్షణ కార్యకలాపాలకై లక్షల రైతాంగాన్నిఉత్సాహపరచే బ్రహ్మాండమైన ఈ సమీకరణను ఆపివేయడం దేశరక్షణకే దెబ్బ. ఈ ప్రభుత్వం ఉత్తరువుసు ఆంధ్రరైతాంగమంతా తమ ప్రాథమిక పౌరసత్వ హక్కులపై దాడిగా భావించుతోంది.

"మహాసభకు అనుమతి నిరాకరిస్తూ ప్రభుత్వం చూపిన రహదారి, ఆహార, ఆరోగ్య, ఇబ్బందుల కారణాలు కేవలం సాకుమాత్రమేగాని, యదార్థములుగావు. లక్షమంది రైతులను సమీకరించిన గత బెజవాడ అఖిలభారత మహాసభ రైళ్లు, కార్లు, మున్నగు రహదారి సౌకర్యాలపై ఎలాంటివత్తిడి,ఇబ్బంది కల్గించలేదని రుజువుచేసింది. రెండు మూడు వేల రెండెడ్లబండ్ల పైన, యాత్రాదళాలుగ బయలుదేరి కాలినడకను, రైతులువచ్చారు. రేషనింగు పరియాసు వెలుపల, సూరుబస్తాలబియ్యంతో, సభ పూర్తవుతుంది. ఇందువల్ల ఆహార యిబ్బందులు కలుగుతవంటే, అర్థంలేదు. సభజరిగే ప్రాంతంలో ప్రబలమైన అంటువ్యాధులు లేవు. అంతేగాక సభా ప్రదేశమందు ఆరోగ్యరక్షణ కవసరమైన అన్ని ఏర్పాట్లు చేయబడతాయని హామీ యివ్వబడింది. అఖిలభారత రైతు మహాసభలో మనంచేసిన ఏర్పాట్లే యిందుకు నిదర్శనం. కాబట్టి మహాసభకు అనుమతించ వీలులేదని ప్రభుత్వం చెప్పిన కారణాలన్నీ సాకులు మాత్రమేనని యీ సభవారు స్పష్టీకరిస్తున్నారు.

"మహాసభ జరుపుకో వేలకొలది ఆంధ్ర రైతాంగం ఐక్యకంఠంతో జాతీయనాయకుల విడుదలను కోరుతుంది. కాంగ్రెసు-లీగు ఐక్యతతో జాతీయ ప్రభుత్వాన్ని గుంజుకొనుటకు పిలుపు నిస్తుంది. ప్రజా పోషణకు, దేశరక్షణకు అదనపు పంటలు పండించుటకు, అందుకవసరమైన బంజరుసాగు, నీటి వసతులు, మున్నగు సమస్యలపై మార్గదర్శి అవ్వొచ్చు. దేశంలో వ్యాపిస్తున్న కరువు కాటకాలను, తద్వారా ప్రబలుతున్న అంటు జాడ్యాలను, ఎదుర్కొనుటకు ఆంధ్ర రైతాంగాన్ని మేలుకొల్పేది. ఈనాడు దేశాన్ని ఎదుర్కొంటున్న అనేక క్లిష్టసమస్యలను ప్రజా సహకారం లేకుండా ఏప్రభుత్వమూపరిష్కరించజాలదనే విషయం అన్ని రాష్ట్రాలలోను అనుభవ పూర్వకంగా రుజువౌతున్నది. అలాంటి ప్రజా సంస్థల తోడ్పాటుకు బదులు, ప్రభుత్వం ప్రజాసంస్థల సాధారణ కార్యనిర్వహణనే అడ్డుగొట్టి, సభలను నిషేధించింది, అసలే క్లిష్టతరమైన సమస్యలను మరింత విషమంచేయుప్రభుత్వ చర్యను యీ సభవారు తీవ్రంగా ఖండిస్తున్నారు.ఆంధ్ర రైతాంగమంతా యీ ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా గ్రామ గ్రామాన ఆందోళన జరిపి, మహాసభను జరుపుకొనే హక్కును సాధించాలని యీ సభవారు కోరుతున్నారు.

"ప్రభుత్వం నేడు ఆంధ్రరాష్ట్ర రైతుమహాసభను జరపకుండా ఆటంకపరచింది. దేశములో నేడు వ్యాపించియున్న రాజకీయ ప్రతిష్టంభనను, జాతీయోద్యమంలోను, రైతువుద్యమంలోనువచ్చిన, చీలికలను, ఆధారంగాతీసుకొని ప్రజావుద్యమంపై దాడి చేసింది. ప్రతి స్వాతంత్ర్య ప్రియుడు, ప్రతి ప్రజాసేవకుడు, దీనిని ప్రజలపౌరసత్వహక్కులనే దెబ్బగొట్టడంగా గుర్తించి, జాతీయైక్యతకు, ప్రజాఐక్యతకు పూనుకొని పనిచేస్తారని, అప్పుడే యీ నిరంకుశ ప్రభుత్వ ఆటలను కట్టించగలమని, యీ సభవారు హెచ్చరించుచున్నారు."

★

రాష్ట్రరైతు సంఘానికి కొత్త కార్యనిర్వాహక వర్గం

అధ్యక్షులు :
కడియాల గోపాలరావుగారు
ఉపాధ్యక్షులు :
తరిమెల నాగిరెడ్డిగారు
ప్రధానకార్యదర్శి :
నండూరి ప్రసాదరావుగారు
సహాయ కార్యదర్శులు :
ముక్కామల నాగభూషణంగారు
వావిలాల గోపాలకృష్ణయ్యగారు
సభ్యులు :
బెండాళం గవరయ్యగారు
కోడుగంటి గోవిందరావుగారు
నామన జాపన్నగారు
చింతం సత్యనారాయణదాసుగారు
ఉద్దరాజు సూరపరాజుగారు
గారపాటి సత్యనారాయణగారు
అనుమర్లపూడి శీతారామారావుగారు
కాట్రగడ్డ రాజగోపాలరావుగారు
కొల్లా వెంకయ్యగారు
బసవారెడ్డి శంకరయ్యగారు
రాటకొండ నరసింహారెడ్డిగారు
పసుగుల గోవిందప్పనాయుడుగారు
యస్. వరదారెడ్డిగారు
సి. పుల్లారెడ్డిగారు
బదకల్ సదాశివన్‌గారు
పురిమెట్ల వెంకటరామప్పగారు

అఖిలభారత కిసాన్‌కమిటికి ఈ క్రిందివారు సభ్యులుగాఎన్నుకోబడిరి: శ్రీ కడియాల గోపాలరావు, నండూరి ప్రసాదరావు, ముక్కామల నాగభూషణం, వావిలాల గోపాలకృష్ణయ్య, చలసానివాసుదేవరావు, పి. సుందరయ్య, అట్లూరి శ్రీమన్నారాయణ, కొల్లా వెంకయ్య, డి. సి. కొండయ్య, వై. స్వామిరెడ్డి, టి. నాగిరెడ్డి, బి. శంకరయ్య, కె. గోవిందరావు, ఒమ్మికాయల బాపన్నాయుడు, కె. రాజగోపాలరావు, మాలెంపాటి శీతారామయ్య, గారపాటి సత్యనారాయణ, పసల సత్యనారాయణ, వై. ఈశ్వరరెడ్డి, కె. వి. సుబ్బయ్యగారలు. 9 వ అఖిలభారత రైతు మహాసభకు అధ్యక్షులుగా ముజఫర్ అహమ్మద్‌గారిని సూచించడమైంది.

గండికోట ప్రాజెక్టువల్ల నెల్లూరుజిల్లాకు కలిగే లాభం

నెల్లూరుజిల్లా యందలి నెల్లూరు, కోవూరు తాలూకాలకు డెల్టా లేక, సకాలానికి నీరు అందక, రైతులు మెట్టపైర్లపై ఆధారపడుతున్నారు. ఇందువల్ల, సారవంతమైన కొన్ని లక్షల యకరాలలో తక్కువపంట పండుతోంది. 20 సంవత్సరాలుగా రైతులు గండికోట ప్రాజెక్టుకై ఆందోళన చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం తలపెట్టిన మూడు పెద్ద ప్రాజెక్టులలో గండికోట ప్రాజెక్టొకటి. దీని క్రింద ప్రభుత్వం అంచనా ప్రకారం నెల్లూరుజిల్లాలో 1½ లక్ష యకరాలు, కడప జిల్లాలో 1 లక్ష యకరాలు, మెట్టభూమి మాగాణిక్రిందికి వస్తుంది. 2 సంవత్సరాల క్రితం ప్రభుత్వంచే ఇన్‌వెస్టిగేషన్ స్టాపు కూడ నియమింపబడింది. ఈ కార్యానికి రైతులు కూడా తోడ్పడ్డారు. యకరం 1కి రు. 20 మొదలు రు. 30 ల వరకూ ఉచితంగా ఇస్తామని ప్రకటించారు. ప్రాజెక్టు 1948 లో అమల్లోకి వస్తుందని ప్రభుత్వం తెలియజేసింది.

ఇన్ని యేర్పాట్లు జరుగుతూన్న సందర్భంములో, అకస్మాత్తుగా ఒకపిడుగువంటి వార్త నెల్లూరుజిల్లా రైతుల్ని కలవర పరచింది. ఈ ప్రాజెక్టు నెల్లూరుకు పనికిరాదనీ, కారణం కడపజిల్లా భూములకు పోను నెల్లూరుజిల్లాకు నీరు చాలదనీ, గండికోట ఇంజనీరు అభిప్రాయ పడ్డారట. ఫిబ్రవరి 22 న నెల్లూరు జిల్లాకు సంబంధించిన స్టాపును రద్దుచేయవలసిందంటూ, ఉత్తరువులు వచ్చాయి.

నీరు చాలదని, ప్రాజెక్టును నెల్లూరు జిల్లాకు వర్తింపజేయకపోవడంలో అర్థంలేదు. ఎందుకంటే, గండికోట ప్రాజెక్టు అమల్లోకి వచ్చినా, పెన్నానదిలోని నీరు 20 వంతులు మాత్రమేఉపయోగానికి వస్తుంది. మిగతా 80 పాళ్లసముద్రంపాలవుతుంది. పైగా, గండికోట, సోమశిలల మధ్య ఎన్నో ఉప నదులు పెన్నలో కలుస్తాయి. సోమశిలవద్ద ఆనకట్టకట్టి, షట్టర్సుపెట్టి, నీటినివదలినా, గండికోట క్రింద సాగవుతాయనుకున్న భూములన్నీ నెల్లూరు జిల్లాలో సాగుకు వస్తాయి. అందువల్ల, పైసాకు అర్థంలేనిది. అందువల్ల, ప్రభుత్వం వెంటనే ఇన్వెస్టిగేషన్ స్టాపును తిరిగి నియమించి, ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవలసిందని కోరుచున్నాను. ఈవిషయమై ప్రజల్లో ఆందోళన సాగించుటకు ఫిబ్రవరి 25 న జరిగిన జిల్లా రైతుమహాసభలో ఒక కమిటీ కూడా నియమించబడింది.

బెజవాడలో ఇనుము సప్లయి

ఆంధ్రా ఇంజనీరింగు కంపెనీ (ప్రొప్రయిటరు చుండూరు వెంకటరెడ్డి) వారికి ఇప్పటినుండి వచ్చేయావత్తు ఇనుప సామగ్రి గృహ, వ్యవసాయ పరిశ్రమలకు సంబంధించిన పనిముట్లు ఆ యా శాఖలకు సంబంధించిన ఆఫీసర్ల ద్వారా పర్మిట్లుపొంది తీసుకొనవచ్చును. కాన రైతు సోదరులందరు కావలసిన ఇనుము, గృహ వరికరాలకైతే తహశీల్దారు, వ్యవసాయ పరికరాలైతే తాలూకా డివిజన్ స్టేటసు, పరిశ్రమల పరికరాలైతే ఇండస్ట్రియల్ ఆఫీసరుగార్ల ద్వారా పర్మిట్లు పొంది ఒక్కొక్కరు 5 హండ్రెడ్ వెయిటుల వరకూ తీసికొనవచ్చును. అప్లికేషన్లన్నియు చుండూరు వెంకటరెడ్డిగారు, బెజవాడకు వ్రాసి పైనుదహరించిన ప్రకారం సర్టిఫై చేయించి రైతులువచ్చి తీసికొన వచ్చును. ఈ సదవకాశాన్ని రైతు సోదరులంతా వినియోగించుకోవాలి.

13-3-45 } కార్యదర్శి,
బెజవాడ } బెజవాడతాలూకారైతుసంఘం.

పశ్చిమగోదావరి జిల్లా నిమ్నజాతుల మహాసభ

ఈ నెల 26 వ తేదీని పెంటపాడుగ్రామం (తాడేపల్లిగూడెం తాలూకా) లో పశ్చిమగోదావరి జిల్లా నిమ్నజాతుల ద్వితీయమహాసభ జరుగుతుంది. ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఈలివాడపల్లి గారు మహాసభకు అధ్యక్షత వహిస్తారు. ఏలూరు తాలూకా ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ నీలం వెంకయ్యగారు ప్రారంభోత్సవం చేస్తారు.

గమనిక

★

అఖిలభారత రైతుమహాసభకు వెళ్ళగోరు ప్రతినిధులు, ప్రేక్షకులు మార్చి 28,29 తేదీలలో కలకత్తాకు బయలుదేరాలి.

కాంగ్రెసు, లీగు, కమ్యూనిస్టుపక్షాలు జాతీయైక్యత నిర్మించాలి

గన్నవరం తాలూకా రైతుమహాసభ సందేశం

మార్చి 10 వ తేదీ తేలప్రోలులో జరిగిన 3 వ గన్నవరం తాలూకా రైతుమహాసభ ఎన్నో ప్రతికూల పరిస్థితులలోకూడా విజయవంతంగా జరిగింది. మహాసభ సందర్భంలో పశువుల పోటీలు, వ్యవసాయ వస్తు ప్రదర్శనం యేర్పాటు చేయబడ్డాయి. మహాసభ జరిగే కాలానికి తేలప్రోలులో కలరాజాడ్యం ప్రవేశించింది. పశువులకు గాళ్లజబ్బులున్నాయి. ఈ పరిస్థితులలో మహాసభ జయప్రదం కాదేమోనని కార్యకర్తలకు శంక గల్గింది. అయినా మహాసభ యెడల ప్రజలు కనబరచిన వుత్సాహాన్ని చూచి కార్యకర్తలు ఆరోగ్యశాఖవారి సహాయంద్వారా కలరానివారణ పద్ధతులవలంభించి మహాసభను జరుపబూనుకున్నారు.

ప్రజల తోడ్పాటు

కొన్ని వేలమంది పట్టడానికి సభావరణ యేర్పాటు చేయబడింది. పందిళ్ళు. దబ్బ కట్టడానికి తాటాకు రైతులు వుచితంగా యిచ్చారు. కలపఅడితీవారు వాసాలు అద్దె లేకుండా యిచ్చారు. తియ్యగూర పున్నారెడ్డి అనే ఆయన రు. 40-0-0 లు ఖరీదు గల విస్తళ్లు విరాళంగా యిచ్చారు. గుంటక కోటిరెడ్డిగారు మహాసభకు 12 మళ్ళ గోంగూర పచ్చడి పెట్టించి యిచ్చి తోడ్పడ్డారు. కిల్లీ మల్లారెడ్డిగారు రు. 10 లు విలువగల వెండి గంట వేయించి పశువులపోటీలో బహుమతిగా యిచ్చారు. మహాసభకు తమవంతు సహాయం చేయాలంటూ తేలప్రోలు లాల్‌పేట కూలీలు రు. 70—0—0 లు విరాళాలిచ్చారు. తాటాకు, వాసాలు వుచితంగా చేర్చారు. గారపాడు కూలీ నా సహాయం కూడా తీసుకోండి బాబూ అంటూ అడగకుండానే అమితోత్సాహంతో ఒక రూపాయ చందా యిచ్చాడు. ఒక్క తేలప్రోలులోనే రు. 1000—0—0 లు మహాసభకు వసూలయ్యాయి. గారపాడు, బొద్దిపాడు, వీరవల్లి, వీరపనేనిగూడెం గ్రామాలలోకూడా మహాసభకు డబ్బు ప్రోగుచేశారు. తేలప్రోలులో 7 బస్తాలు బియ్యం వసూలయినాయి. కలరా నివారణకు రైతుసంఘాభిమానంగల స్థానిక డాక్టర్లు నలుగురు దాదాపు 700 మందికి ఇంజక్షన్లు యిచ్చి వుచిత సేవ చేశారు. ఆరోగ్యశాఖవారుకూడా రైతు సంఘం యెడల ఆదరాభిమానాలుచూపి 300 మందికి పైగా యింజక్షన్లు యిచ్చి కలరా నివారణకు తోడ్పడ్డారు. మహాసభకువచ్చే ప్రజలు అపరిశుభ్రమైన చెరువునీరు త్రాగకుండా పేరేగుండలతో నీరు పెట్టి దానిని క్లోరినేట్ చేశారు. ప్రజలు చెరువునీరు త్రాగకుండా వలంటీర్లు శ్రద్ధ తీసుకున్నారు. ఇన్నివిధాల రైతు సంఘాభిమానులైన ప్రజలు, ఆరోగ్యశాఖవారు, రైతు సంఘ సేవకులు ప్రశంసనీయమైన కృషిచేసి మహాసభను జయప్రదం చేశారు.

మధ్యాహ్నం శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారి అధ్యక్షతను ప్రతినిధులసభ జరిగింది. వివిధ ప్రాంతాలనుండి 200మంది ప్రతినిధులు సభకు హాజరయ్యారు.

ప్రధాన తీర్మానాలు

కాంగ్రెసు నాయకుల విడుదల కొరకు, జాతీయప్రభుత్వసంపాదనకు, కాంగ్రెసు-లీగు-కమ్యూనిస్టు పక్షాలవారు కలిసి జాతీయైక్యతను నిర్మించాలని తీర్మానం చేశారు. సుప్రసిద్ధ కాంగ్రెసు దేశభక్తులు, కె. యస్. గుప్తగారి అకాలమరణమునకు సంతాపాన్ని తెలియచేశారు. పోటీ రైతుసంఘాలు పెట్టి కాంగ్రెసును బలహీనపర్చవద్దని కాంగ్రెసువాదులను హెచ్చరిస్తూ, కాంగ్రెసువాదులందరూ రైతుసంఘాలలోచేరి ఐక్యరైతు వుద్యమాన్ని నిర్మించాలని కోరారు. 1950 వరకు బుడమేరు ప్రాజెక్టు స్కీము నువాయిదా వేసిన ప్రభుత్వచర్యను ఖండించారు. ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు, పులవలు, ఎరువులు కంట్రోలు ధరలకు విరివిగా సప్లయి చేయాలనీ, చెరువులను మరమ్మతు చేయించాలనీ, ఏలూరు కాలువ ఎడమప్రక్క పాగులకు అనుమతి యివ్వాలనీ, గన్నవరంలో ఒక పశువుల ఆసుపత్రి నిర్మించాలనీ, నివేశనస్థలాలపై శిస్తురద్దుచేయాలనీ, 'ప్రజాశక్తి'ని దినపత్రికగా నడుపుటకు అనుమతి యివ్వాలనీ కోరారు. మదరాసు ప్రభుత్వం యీనాం రైతు హక్కులను స్పష్టపరుస్తూ ఈనాం బిల్లును ప్యాసుచేసినందుకు హర్షిస్తూ ప్రస్తుతం బిల్లు వర్తించని కంద్రికలు, శివారులకుగూడా బిల్లువర్తించునట్లు సవరించి రైతులకు మేలు చేయాలని కోరారు.

మహాసభను ప్రారంభిస్తూ నిజాం ఆంధ్ర మహాసభాధ్యక్షులు శ్రీ రావి నారాయణరెడ్డిగారు బ్రిటిషు ఆంధ్రలో జరిగే మహాసభలకు తనను ఆహ్వానించడం యిదే మొదటి పర్యాయమనీ దీనివల్ల మొదటిసారిగా బ్రిటిషు ఆంధ్రులు నిజాం ఆంధ్రుల యెడల సోదరత్వాన్ని ప్రకటిస్తున్నారనీ, నిజాం ఆంధ్రలో ఆంధ్రమహాసభ ఆంధ్ర ప్రజలకు చేసే సేవను బ్రిటిష్ ఆంధ్రులు యిప్పుడిప్పుడే గుర్తిస్తున్నారని తెలుస్తోందన్నారు. నైజాం ఆంధ్ర పరిస్థితులను తెలిపే సారస్వతం లేకపోవుటవల్ల యిదివరలో బ్రిటిషు ఆంధ్రులకు అక్కడి పరిస్థితులు యేమాత్రం తెలిసేవి కావనీ, యిప్పుడు ఆ కొరత తీర్చుటకు ఆంధ్రమహాసభ కొన్ని పుస్తకాలు ప్రకటిస్తోందనీ చెప్పారు. పిమ్మట నైజాం ఆంధ్రలోని జాగీర్‌దార్లు, దేశముఖుల దోపిడీవిధానాన్ని, ఆంధ్రమహాసభకృషిని వివరించారు. నిఖిలాంధ్ర వుద్యమ నిర్వాహణానికి నిజాం ఆంధ్ర-బ్రిటిష్ ఆంధ్ర ప్రజావుద్యమాలు పునాదులుగా వుంటాయని ఆశిస్తూ ముగించారు.

రైతుసంఘంలో అన్నిపక్షాలకు స్థానం వున్నది

అధ్యక్షులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రజల కష్టాలను, ఆంధ్ర కాంగ్రెసు నాయకుల కమ్యూనిస్టువ్యతిరేకత, పోటీసంఘాలకార్యక్రమాన్ని వివరించారు. ఆంధ్రలో 5 వేల మంది కమ్యూనిస్టు సభ్యులు మాత్రమేవున్నారు. ఇట్టి పరిస్థితిలో 2 లక్షల సభ్యత్వంగల ఆంధ్ర రైతు వుద్యమాన్ని కమ్యూనిస్టుల సంఘమనడం హాస్యాస్పదమన్నారు. కాళేశ్వరరావు, రంగాలు మొదలగు కమ్యూనిస్టు వ్యతిరేకతతో రైతులకు రష్యాలో స్వేచ్ఛలేదని దుష్ప్రచారం చేయడం ఎంత పచ్చిఅబద్ధాలతో కూడుకొనివుందో వివరిస్తూ, సోవియట్ ప్రభుత్వం రైతులకు, ప్రజలందరకూ చేసిన మేలును చూపి స్పష్టపరచారు. రైతుసంఘాలలో అన్ని పక్షాలవారికీ స్థానంవుంది కాబట్టి, అందరూ కలసి రైతుసంఘాలలో చేరి, రైతువుద్యమాన్ని బలపర్చి నాయకులను విడిపించుకోవాలనీ, రైతు సంఘ వ్యతిరేకుల ఆటలను సాగనివ్వరాదనీ విజ్ఞప్తిచేశారు.

రాత్రి కృష్ణాజిల్లా కల్చరల్ దళంవారు 'కష్టజీవి' బుర్రకథచెప్పారు. 7000 మంది ప్రజలు హాజరయ్యారు. నండూరి శ్రీనివాసరావుగారు కథక నృత్యంచేశారు. రైతు నృత్యం—హరికథలు జరిగాయి.

సాయంకాలం 5 గంటలకు 33 జతల ఎడ్లు కట్టిన బండ్లపై మహాసభకు వచ్చిన నాయకులను బ్యాండు వాయిద్యాలతో, అమితోత్సాహంతో వూరేగించారు. సుమారు 1000 మంది ప్రజలు బారులుతీరి వూరేగింపులో పాల్గొన్నారు. ఇంకొక వెయ్యిమంది వూరేగింపు వెంట నడిచారు. ఊరేగింపు దృశ్యం తేలప్రోలులోని చిన్నపెద్దలందరినీ వుత్తేజపరచింది.

ఊరేగింపు అనంతరం మహాసభ ప్రారంభమయింది. 6000మంది ప్రజలు హాజరైనారు. మహాసభకువచ్చిన నాయకులను, రైతు-కూలీలను ఆహ్వానిస్తూ, ఆహ్వాన సంఘాధ్యక్షులు గుంటక పుల్లారెడ్డిగారు ఉపన్యసించారు. రైతు కష్టాలు పోగొట్టుకునేందుకు, సత్వర స్వాతంత్ర్య సంపాదనకు తగిన నాయకత్వం మహాసభ యిస్తుందని ఆశించారు.

విచ్ఛిన్నప్రయత్నాలు ఫలించవు

పిమ్మట శ్రీ కొల్లగడ్డ నారాయణరావుగారు జయ జయ ధ్వానాల మధ్య ఎర్రజెండాను ఎగురవేశారు. ఎర్రజెండా ప్రాముఖ్యతను గూర్చి చెబుతూ నారాయణరావుగారు యావద్భారతదేశంలో యీ జెండా క్రిందనే రైతు సంఘాలు ప్రారంభమయి అభివృద్ధి చెందాయనీ, అట్టి రైతుసంఘాలు కమ్యూనిస్టుల సంఘాలని నేరారోపణచేసి నేడు రైతుసంఘాలను చీల్చడానికి కాళేశ్వరరావు, రంగాలు విశ్వప్రయత్నం చేస్తున్నారనీ, అయినా వారి ప్రయత్నాలు ఫలించవనడానికి నిదర్శనం, ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లోకూడా ఈమహాసభకు సర్వజనులూ తోడ్పడి, వేలకొలది రైతులు సమీకరణ కావడమేనని అన్నారు.

గన్నవరం తాలూకా రైతుసంఘ నూతన కార్యవర్గం

అట్లూరి శ్రీమన్నారాయణ అధ్యక్షులుగాను, గుంటక పుల్లారెడ్డి ఉపాధ్యక్షులుగాను, కొల్లగడ్డ వెంకట్రాయుడు ప్రధాన కార్యదర్శిగాను, వల్లభనేని వెంకటేశ్వరరావు సహాయ కార్యదర్శిగాను మరి ఇతర 7గురి సభ్యులతో గూడిన నూతన కార్యనిర్వాహక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వెంకటగిరి ఎస్టేటులో హెచ్చుపుల్లరి రద్దు చేయాలి

వెంకటగిరి ఎస్టేటు రైతుల పరిస్థితి నానాటికీ దుస్సహమవుతూంది. యుద్ధంవల్ల ధాన్యం ధరలు పెరిగి రైతులు బాగుపడ్డారనేసాకు చూపుతూ, ఎస్టేటు అధికారులు కంచపుల్లరి రేట్లు నూటికి 30 వంతులు హెచ్చించారు.

నిజానికి, జలాధారం సక్రమంగా లేక పంటలు పసిగా పండలేదు. రైతుస్థితి 'నానాటికీ తీసికట్టు నాగంభొట్టు' అన్నట్లవుతూంది. ఇట్టి కష్టసమయంలోనే పుల్లరిరేట్లు హెచ్చించడం గోరుచుట్టుపై రోకటిపోటయింది. ఇలా హెచ్చుచేయడం 1932 సంవత్సరంలో అధికారులకు, రైతులకుమధ్య జరిగిన ఒడంబడికకు విరుద్ధం కూడా.

జమీందారు పెట్టే బాధలకుతోడు, అడవి మృగాలు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. పంటల రక్షణకు రైతులు ఈ జంతువులనేమయినా చేస్తే అధికారులు వారిపైన కేసులు పెడుతున్నారు. ఇది చాలా అక్రమం. ఇదివరలో నెల్లూరు జిల్లాకలెక్టరుగా నున్న మినాయగారు కూడా, తాను స్వయంగా యీ విషయంలో సహాయం చేయజాలకపోయినా, పంటలను పాడుచేసే వన్యమృగాలను పరిమార్చి పంటలను రక్షించుకునేహక్కు రైతుల కున్నదని తెలియజేశారు.

ప్రభుత్వం ఎస్టేటు వ్యవహారాల్లో కలుగజేసుకుని హెచ్చుపుల్లరి రద్దయేటట్లు చూడడం అత్యవసరం. తమ కోర్కెలు సాధించుకునే నిమిత్తం రైతులంతా ఏకోన్ముఖులై సభల ద్వారా: పిటీషన్లద్వారా, టెలిగ్రాముల ద్వారా ఆందోళన గావించాలి. తమ పంటలను అడవిజంతువులనుండి కాపాడుకోడానికి రైతులు తమహక్కు ననుసరించి ఐక్యంగా కృషిచేయాలి.

వెంకటగిరి జమీందారు యీ పరిస్థితులను గమనించి వెంటనే పుల్లరిరేటును రద్దు చేసి, రైతుల పంటలను అడవిమృగాలనుండి కాపాడాలి. అధికాహారోత్పత్తి విధానాన్ని పట్టుదలతో అనుసరించాలసిన యీ రోజుల్లో ప్రస్తుతం వెంకటగిరి జమీందారు అవలంభిస్తున్న వైఖరి దానికి వ్యతిరేకంగా వుంది. తమ ప్రజాప్రతికూల పంథా విడనాడి రైతుల యీ క్రింది కోర్కెలను అంగీకరించాలి.

1. పుల్లరిరేటు హెచ్చింపు రద్దుచేయాలి.
2. అడవిమృగాల బాధనుండి రైతులను రక్షించాలి.
3. ఆకు, కట్టె, కలప అడవులనుండి ఉచితంగా తెచ్చుకునే అనాదిసిద్ధమైన హక్కును గుర్తించాలి.
4. అధికోత్పత్తికి రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి.

విచ్ఛిన్నకుల ఆటలు నరికట్టాలి

బెజవాడతాలూకా రైతుమహాసభ పిలుపు

— మా విలేఖరి

మార్చి 7, 8, తేదీలలో బెజవాడ తాలూకా రైతుమహాసభ వెల్వడంలో జరిగింది. 7వ తేదీ సాయంకాలం 5 గంటలకు మహాసభా స్థలంనుండి సభకు విచ్చేసిన రైతు నాయకులను పచ్చని తోరణాలతో అలంకరింపబడ్డ బండిపై వూరేగించారు. బ్యాండు వాయిద్యాలమధ్య, జయ జయ ధ్వానాలతో సుమారు 600 మంది ప్రజలు బారులుతీరి వూరేగింపులో పాల్గొన్నారు. ఎర్రజెండాల రెపరెపలతో కన్నులపండువుగా ఊరేగింపు వెల్వడం, మైలవరంగ్రామవీధులలోనడిచింది.

ఊరేగింపు తదనంతరం జిల్లారైతుసంఘాధ్యక్షులు అనుమర్లపూడి సీతారామయ్యగారు 1000 మంది ప్రజల సమక్షంలో రైతుజండాను ఎగురవేశారు. ఈ జండాక్రిందనే ప్రపంచ ప్రజలు ఫాసిస్టు-సామ్రాజ్యవాదాన్ని హతమారుస్తూ విజయపరంపరలతో ముందుకుపోతున్నారనీ, మన దేశంలోకూడా ఎర్రజండా నీడను అనేక విజయాలు సాధించామనీ చెప్పారు. అట్టి జండాను నేడు కొందరు పనికిరాదంటూ, దానిని మలిన పర్చడానికి, ఉద్యమాన్ని విచ్ఛిన్న పర్చడానికి ప్రయత్నిస్తున్నారనీ, అట్టివారి ఆటలు సాగనీయకుండా ఎర్రజండా క్రిందనే రైతులందరూ ఏకమై రైతు వుద్యమాన్ని బలపరచవలసిందనీ, రైతుల నుద్బోధించారు.

పిమ్మట, రాత్రి 9 గంటలకు శ్రీకొల్లగడ్డ నారాయణరావు, యమ్. యల్. ఏ. (కాంగ్రెసు) గారి అధ్యక్షతను మహాసభ ప్రారంభమయింది. సుమారు 5000 ప్రజలు హాజరయ్యారు. మహాసభను ప్రారంభిస్తూ చంద్ర రాజేశ్వరరావుగారు పరాయిప్రభుత్వానికి దాని నల మగుట పల్లనే జమీందారులు, వడ్డీవ్యాపారస్తులు మన రైతుల్ని ఎన్నో విధాల పీడిస్తున్నారని చెప్పారు. వాటిని ఏఏ రీతుల ఎదుర్కోవాలో వివరించారు. యూరప్‌లో ఐక్య ప్రజాశక్తివల్ల జమీందారీ విధానం ఎలా సమూలంగా అంతరిస్తూందో తెలియజేశారు:

మన దేశంలోకూడా ప్రజలు స్వేచ్ఛావాయువులు పీలుస్తూ ఆనందజీవితాన్ని అనుభవించాలంటే, ప్రజా వుద్యమాలు బలపడాలి. కాబట్టి రైతులంతా రైతుసంఘాలలో చేరి, రైతువుద్యమ విచ్ఛిన్నకుల ఆటలను అరికట్టాలి. అంటూ తమ ఉపన్యాసాన్ని ముగించారు. తరువాత అధ్యక్షులు నారాయణరావుగారు మాట్లాడుతూ, జమీందారీ విధానానికి వ్యతిరేకంగా జరుపు పోరాటాలద్వారా రైతులు తమ కష్టాలను ఎలా పోగొట్టుకొనగలిగేదీ చెప్పారు. నేడు రైతుల నెదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించుకొంటూ ముందుకు పోవాలంటే, ఐక్య రైతు వుద్యమాన్ని నిర్మించుకోవాలనీ, చాలాకాలంనుంచి పనిచేస్తున్న రైతు సంఘానికి వ్యతిరేకంగా పోటీసంఘాలు పెట్టడం రైతువుద్యమాన్ని, జాతీయోద్యమాన్ని బలహీన పర్చడమేనని చెప్పారు. పిమ్మట కృష్ణాజిల్లా కల్చరల్ దళంవారు "కష్టజీవి" బుర్రకథ చెప్పారు.

ప్రభుత్వం జాతీయ నాయకుల్ని విడుదల చేసి, జాతీయప్రభుత్వం స్థాపించాలని, మహాసభలో తీర్మానించడమైనది - కీ. శే. కె. ఎస్ గుప్తా, దండునారాయణరాజు, ఉమర్ ఆలీషా, మొదలయిన సుప్రసిద్ధ దేశభక్తుల మరణానికి సానుభూతిని తెలియజేశారు.

చీమూరు, అప్పి, కులశేఖరపట్నం కేసులలో ఖైదీల వురిశిక్షను ప్రభుత్వం రద్దు చేయాలనీ, బుడమేరు ప్రాజెక్టు నిర్మాణమును వెంటనే ప్రారంభించాలనీ, చెరువుల మరమ్మతులు చేయించాలనీ, అంటుజాడ్యాల నివారణకు మందుల నెక్కువగా సప్లయి చేయాలనీ, ఏనుగుకోడు ముడగు నివారణ స్కీమును అమలుజరపడానికి వెంటనే తగుచర్య తీసుకోవాలనీ, వ్యవసాయ పనిముట్లకు పనికివచ్చే యినుమును విరివిగా సప్లయి చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

8 వ తేదీ వుదయం తాలూకా సంఘ ప్రతినిధుల సమావేశం జరిగింది. సమావేశంలో పై తీర్మానాల నన్నిటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. సాయంకాలం తాలూకా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయశాఖవారు యీ సంవత్సరం రైతులకు ఎరువుల అప్పులు ఎక్కువ చేయాలనీ, కాంక్షను ఆయిన ఇరిగేషన్ పనులు వెంటనే పూర్తిచేయాలనీ, ముడుగు నివారణకు ప్రభుత్వం తగుచర్య తీసుకోవాలనీ ప్రభుత్వాన్ని కోరారు.

బెజవాడ—తాడేపల్లి రోడ్డుమీద బుడమేరు వంతెనకు ఫెన్సింగ్ వేయించాలనీ, కొండపల్లి ప్లేగునిర్మూలనమునకు ప్రజలకుతగినసహాయం చేయాలనీ, తాలూకాలో పశువుల వైద్యసౌకర్యం ఎక్కువచేయాలనీ కోరుతూ తీర్మానించారు. ప్రజాశక్తిని దినపత్రికగా చేయుటకు అనుమతినీయాలని ప్రభుత్వాన్ని కోరారు.

తరువాత 11 మంది సభ్యులతో గూడిన నూతన కార్యనిర్వాహక వర్గాన్ని ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

జమీందారీ విధానంక్రింద నలిగిపోతున్న రైతులకు యీ మహాసభ యెంతో ఉత్సాహం కలిగించింది.

వేరుసెనగధర 2-8-0 నిర్ణయించాలి

పత్తికొండ తాలూకా రైతుమహాసభ తీర్మానాలు

కర్నూలుజిల్లా, పత్తికొండ తాలూకా రైతుమహాసభ 24-2-4 న పెరవలిగ్రామంలో శ్రీ తొమ్మండ్ర లక్ష్మీనరసయ్యగారి అధ్యక్షత క్రింద జరిగింది. బళ్లారిజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీవెంకట్రామప్పగారు పతాకోత్సవం జరిపారు. ప్రపంచమంతటా కష్టజీవులు ఎర్రజండాక్రింద ఎలా తమ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొంటున్నారో వివరించి, రైతులంతా ఈ జండాక్రిందనే ఏకం కావలసిందని ఉద్బోధించారు.

కర్నూలుజిల్లా రైతుసంఘ కార్యదర్శి సి. పుల్లారెడ్డిగారు మహాసభకు ప్రారంభోత్సవం జరిపారు.

అధ్యక్షులు శ్రీ తొమ్మండ్ర లక్ష్మీనరసయ్యగారు, తమ ఉపన్యాసంలో రైతు సంఘాలు మన జాతీయోద్యమాన్ని ఎలా బలపరుస్తున్నాయో వివరించారు. అన్ని పార్టీలవారూ రైతుసంఘంలోచేరి బలీయమైన రైతు ఉద్యమాన్ని నిర్మించవలసిందని కోరారు.

తరువాత తీర్మానాలు ఆమోదింపబడ్డాయి. ప్రభుత్వం వెంటనే రాజకీయఖైదీలందరినీ విడుదలచేయవలసిందనీ, కాంగ్రెసు - లీగ్ ఐక్యతకు గాంధీ-జిన్నాలు తిరిగి సమావేశమవాలనీ, వేరుసెనగధర మణుగు 1 కి రు. 2—8—0 చొప్పున ప్రభుత్వం నిర్ణయించాలనీ, వివిధరకాలపత్తిని ప్రభుత్వమే ఫ్లోరింగ్ రేటుకు కొనాలనీ - కోరుతూ మహాసభలో తీర్మానాలు గావించబడ్డాయి.

రైతుసంఘంలో ★ అందరికీ స్థానం ఉంది

మార్చి 8, 9 తేదీలలో నందిగామ (కృష్ణా) తాలూకా రైతుమహాసభ కంచికచర్ల గ్రామములో జరిగింది. మహాసభ సందర్భంలో వ్యవసాయ వస్తుప్రదర్శనం, సోవియట్ చిత్ర ప్రదర్శనం, పశుప్రదర్శనం యేర్పాటు చేయబడ్డాయి. కంచికచర్లలో దొంగమార్కెట్టును అరికట్టడంలోను, బియ్యంకోటా ప్రజలకు సక్రమంగా అందేటట్లు చేయడంలోను, రైతు సంఘం గావించిన కృషినంతా గుర్తించారు. మహాసభను జయప్రదం చేయడానికి గ్రామ రైతులు-కూలీలు ఉత్సాహంతో ముందుకు వచ్చి, సుమారు రు.700 విరాళాలిచ్చారు. అంతేగాకుండా, మహాసభకు పందిళ్లు వేయడంలో రైతు-కూలీలు, తమ స్వంతపనులనుకూడా మానుకొని తోడ్పడ్డారు.

8వ తేదీ ఉదయం 9½ గంటలనుండి మధ్యాహ్నం 1½ వరకు పశువులపందాలు ఎంతో వేడుకగా జరిగాయి. పేరకలపాడు, లింగాలపాడు, కంభంపాడు మొదలైన 8 పరిసర గ్రామాల పశువులు ఈ పోటీ ప్రదర్శనాలలో పాల్గొన్నాయి. బరువులాగుటలో 4 జతల ఎద్లు, 3 ఒంటిఎద్దులు, గాలప్ పందెములలో 6 జతల ఎడ్లు పాల్గొన్నాయి. కంచికచర్ల గ్రామరైతుపెద్దలతోను' తాలూకా రైతు సంఘ కార్యకర్తలతోను యేర్పడ్డ పశుప్రదర్శన కమిటీ ఆధ్వర్యాన యీపోటీలు జయప్రదంగా జరిగాయి. గెలుపొందిన పశువులకు వెండి కప్పులు, మెడిపతకాలు బహుమతు లీయబడ్డాయి.

సాయంకాలం 5 గంటలకు 21 ఎడ్ల జతలతో ఒక బండిపై నాయకులను బ్యాండు వాయిద్యాలతో వూరేగించారు. ఊరేగింపులో 1500 మందికి పైగా పాల్గొన్నారు.

ఊరేగింపు అనంతరం సుమారు 3 వేల మంది ప్రజలతో మహాసభ ప్రారంభమైంది. శ్రీ జాలాది రామకోటయ్యగారు పతాకోత్సవం చేశారు.

తరువాత మహాసభనుప్రారంభిస్తూ పుచ్చలపల్లి సుందరయ్యగారు 60సంవత్సరాల నుండి స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపిన మన జాతీయ నాయకులు జైళ్లలోవున్నారనీ, ఈ కాలంలో కరువులు, అంటు వ్యాధులు ప్రబలుటవల్ల ప్రజల కష్టాలు మరింత ఎక్కువయాయనీ, వాటిని నివారించుకుంటూ జాతీయోద్యమాన్ని బలపరచగల కార్యక్రమాన్ని నేడు కాళేశ్వరరావు, రంగా తదితర ఆంధ్ర కాంగ్రెసు నాయకులు అవలంబించుటలేదనీ, చెప్పారు. ఎంతోకాలం నుండి ప్రశంసనీయంగా పనిచేస్తున్న రైతు సంఘాలు కమ్యూనిస్టుసంఘాలంటూ వారుఅబద్ధ ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెసు పేరుతో పోటీరైతుసంఘాలు పెట్టి, రైతు ఉద్యమం నుండి కమ్యూనిస్టుల్ని వెళ్లగొట్టడానికి కాళేశ్వరరావు, రంగాలు చేస్తున్న కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం ఎంతోకాలం కొనసాగదన్నారు. చాలాకాలం నుండి కాంగ్రెసు నిర్మించిన జాతీయోద్యమాన్నే యీ పంథా విచ్ఛిన్న పరుస్తుందని చెప్పారు. రైతుసంఘం ఏ ఒక్క రాజకీయపార్టీ సొత్తు కాదనీ, రైతు, శ్రేయస్సు కొరకు పనిచేసే వారంతా, కమ్యూనిస్టులైనా, కాంగ్రెసువాదులైనా, ఏ ఇతర పార్టీకిచెందినవారైనా-అందరికీ రైతుసంఘంలో స్థానంవుందనీ కమ్యూనిస్టులు రైతుసేవ చేసున్నారుకాబట్టే రైతుసంఘంలో అధిక సంఖ్యాకులుగా వున్నారనీ చెప్పారు. కమ్యూనిస్టుల కృషి ఫలితంగా యేర్పడ్డ సోవియట్ రష్యాపైకూడ వీరు దుష్ప్రచారం చేయడానికి సాహసిస్తున్నందుకు వారి చర్యను గర్హించారు. రష్యాలో కూలి పెత్తనమేగాని, రైతులకు స్వేచ్ఛలేదంటూ వారు చేసే ప్రచారం ఎలా శుద్ధ అబద్ధమో వివరించారు. గత 25 సంవత్సరాలలో సోవియట్ ప్రభుత్వం రైతులకు చేసిన అమోఘ సేవను స్పష్టపరచారు. కాంగ్రెసు నాయకుల్ని విడిపించుకొని, జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించుకొనేందుకు, రైతులంతా రైతుసంఘాలలో చేరి వ్యతిరేకుల ఆటల నరికట్టాలని విజ్ఞప్తిచేశారు.

పిమ్మట అధ్యక్షులు కొల్లగడ్డ రాజగోపాలరావుగారు ఉపన్యసిస్తూ, నందిగామ తాలూకా రైతుసంఘం రైతులకు చేసిన సేవను సమీక్షచేశారు. రైతుసంఘ నిర్మాణం వల్లనే రైతులు తమ కష్టాలను పోగొట్టుకోగల్గుతారనీ, చెరువుల మరమ్మతులు, ఎరువుల సప్లయి, వ్యవసాయ పనిముట్ల సప్లయి, పశువైద్య సౌకర్యాలు విరివిగా లభించాలంటే, నూటికి నూరుమంది రైతుసంఘాల్లో చేరాలనీ చెప్పారు.

ప్రభుత్వం యీ సంవత్సరమే అల్లూరు, సోమవరం స్కీములను అమలు జరపాలనీ, పెద్దాపురంవద్ద ఏనుగువాగు ఆనకట్ట నిర్మాణానికి పూనుకోవాలనీ, మహాసభ తీర్మానించింది. దొంగ మార్కెట్టును అరికట్టడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలనీ, రైతులు తమ ధాన్యాన్ని కో-ఆపరేటివ్ సంస్థలకు-ప్రభుత్వానికి కంట్రోలు ధరకు అమ్మాలిగాని, దొంగవర్తకులకుఅమ్మకూడదనీ, బెజవాడలో ఎరువుల ఫ్యాక్టరీని నిర్మించాలనీ, "ప్రజాశక్తి"ని దినపత్రికగా చేయుటకు ప్రభుత్వం అనుమతించాలనీ — తీర్మానించారు.

రాత్రి కృష్ణాజిల్లా కల్చరల్ దళం వారు 'కష్టజీవి' బుర్రకథ చెప్పారు. సుమారు 5000 మంది ప్రజలు హాజరయ్యారు.

— మా విలేఖరి

రైల్వే కార్మికనాయకుడు - శర్మను వెంటనే విడుదలచేయాలి

రైల్వే కార్మికులమధ్య ఐకమత్యం అధికమైనకొద్దీ రైల్వేబోర్డుకు కంపరం యెక్కువౌతూ వచ్చింది. పనివారలమధ్య భేదాలను సృష్టించడానికి రైల్వేబోర్డు తంటాలు పడుతున్నది. జీతాలనుబట్టి 40-0-0 లు లోపు జీతగాండ్రకు, ఆపైవారికి విభేదాలు కల్పించ సంకల్పించింది. రు. 40 లు పైజీతగాండ్రకు, మిలిటరీ యూనిట్సులో లేనివారికి కరువు భత్యం కొద్దిగా పెంచింది. ఈవిధంగానూటికి 10 మందికి కరువుభత్యం పెంచింది.

కాని రు. 300నుంచి 1000వరకు జీతాలు అనుభవించే ఆఫీసర్లకు, పాపం కష్టపడుతున్నారని కాబోలు రు. 30 నుంచి 100 వరకు కరువుభత్యం యివ్వాలని తలపెట్టింది. ఏమీ, రైల్వేబోర్డు నీతి!

పాతిక సంవత్సరాలనుంచి కార్మికులు సంఘాలలోచేరి, న్యాయమైనందున అనేక పోరాటాలు చేస్తున్నారు. అనైక్యతవల్ల కలిగే ప్రమాదాలను యెన్నటికీ మరువజాలరు. రైల్వేబోర్డు పన్నాగం ఫలాపేక్షకు కారణమౌను. రైల్వేకార్మికులలో చీలికలు కలుగలేదు సరిగదా, ఐకమత్యత మరింత పెంపొందింది. న్యాయమైన కరువుభత్యం పనివారందరికీ రావాలని పట్టుబట్టారు.

కరువుభత్యమునకు యిప్పటిలో రైల్వేబోర్డు అవలంబించిన సంకుచిత విధానంలోని లోటుపాట్లు సన్నటిని బయటపెడుతూ, ప్రభుత్వం నియమించిన రావు కమిటీ సిఫార్సుల ప్రకారం 45 రూపాయల కరువుభత్యము యివ్వవలసినదని, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, రైల్వేమెన్ ఫెడరేషన్ ఏకంగా అనుసరించి, యం. యస్. యం. రైల్వే యెంప్లాయీస్ యూనియన్ అనేక కేంద్రాలలో తీవ్ర ఆందోళన సాగించింది. ఫలితంగా పలువురు కార్మికులను సమీకరించింది. బెజవాడ, రాజమండ్రి కేంద్రాలలో పనివారల ధర్మయుద్ధం యీ ఆందోళన కొరకు జరుపబడిన బహిరంగ సభలలో పాల్గొన్నారు.

ఈయేడు రైల్వేలమీద 42 కోట్ల రూపాయల లాభాలు వచ్చినప్పటికీ, రైల్వే కార్మికుల న్యాయమైన కరువుభత్యపు కోర్కెను అంగీకరించవలసిందిపోయి, వారు సాగిస్తున్న శాంతియుత ఆందోళనను అణగద్రొక్కడానికి ప్రభుత్వం నిర్బంధ విధానాన్ని ప్రయోగించ మొదలుపెట్టింది. కరువుభత్య దినోత్సవం రోజున జరుపబడిన సభకు 1000 మంది స్త్రీ పురుషులను సమీకరించిన రాజమండ్రి బ్రాంచిలో, దాని అధ్యక్షుడు కామ్రేడ్ పి. యస్. శర్మను అరెస్టుచేశారు. డిఫెన్సు రూల్సు ప్రకారం అతన్ని నిర్బంధించారు.

ఈ అరెస్టు అప్పటి పనివారలలో మరింత అసంతృప్తి, ఆందోళన కలిగించింది. బ్రాంచి కార్యనిర్వాహకవర్గం శర్మ విడుదల కొరకు ఐకమత్యమైన ఆందోళన సాగించాలని కార్మికులకు పిలుపు యిచ్చింది. శర్మను విడుదలచేయాలని కోరుతూ బ్రాంచి కమిటీ ఒక మహజరును మద్రాసు ప్రభుత్వానికి పంపింది. ఇంకా సంతకాలనుతీసుకొంటున్నది. అనకాపల్లి, పలాస, రాజమండ్రి, ద్వారపూడి, గొల్లప్రోలు కేంద్రాలలో బహిరంగసభలు జరిపి, శర్మ విడుదలను కోరుతూ తీర్మానాలను చేశారు. శర్మ డిఫెన్సుఫండు కొరకు బ్రాంచి కమిటీ తరఫున విజయ యువ్వతో, పని వాగం దరు హృదయపూర్వకంగా విరాళాలిచ్చి డిఫెన్సుఫండును 120 రూపాయలు వసూలు చేయ కలిగారు. "మన శర్మగారిని అక్రమంగా అరెస్టుచేసింది ప్రభుత్వం. మనంగట్టిగా ఆందోళన చేసితీరాలి" అని ఎంతో పట్టుదలతో రైల్వేకార్మికులు ఆందోళన చేస్తున్నారు.

ఇతర బ్రాంచీలుకూడా శర్మ విడుదల కొరకు ఆందోళన చేస్తున్నాయి. బెజవాడ రైల్వే కార్మికులు సంతకాలుచేసి మహజర్లను ప్రభుత్వానికి పంపింది బెజవాడ. తాడేపల్లి, భీమవరం, తెనాలి, ఒంగోలు కేంద్రాలలో కార్మికుల సభలు జరిపారు. ఏ ఏ కేంద్రాలనుంచి కూడా సంతకాలతో మహజరు పంపబడినది.

60 వేలమంది యం. యస్. యం. రైల్వే కార్మికుల నాయకుడే శర్మ ప్రత్యేకించారు. రైల్వేబోర్డుచే గుర్తించబడిన యం. యస్. యం. రైల్వేయూనియన్ పాలసీ ప్రకారమే శర్మ ఆందోళనచేశారు. అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషను కూడ ప్రభుత్వపు కరువుభత్యపు విధానముపై అసమ్మతి ప్రకటించింది. శాసనసభలో కూడ రైల్వేబోర్డు మెంబరును శాసనసభ సభ్యులు కూర్పారపట్టారు. రైల్వేకార్మికులపట్ల రైల్వేబోర్డు విధానం సరసంగాలేదని శాసన సభలో వెల్లడియింది. ఈ విషయాన్ని గొప్పగా చెప్పి వుండుట శర్మను అరెస్టుచేయుటలో అర్థం లేదు. ఇది రైల్వే పనివారలను రెచ్చగొట్టి అవమానపరచడం. స్థానిక అధికారులు యీ సంగతి మానుకోవాలి.

కరువుభత్యసమస్యపైనే రైల్వేకార్మికులు పెరత్నంతో కదిలారు. గోధుమలపై రోకటి పోటులా స్థానిక పోలీసు అధికారులచర్యలు రైల్వే కార్మికులను రెచ్చగొట్టి కల్లోలపరిస్థితులను దారితీస్తున్నాయి.

బ్రాంచికార్డు సక్రమంగా నెరవేరేవాడ్యత రైల్వేకార్మికులది: ప్రజలది. ఈ పోలీసు అధికారులు పానకంలో పుడకలాగా అడుగడుగునా అడ్డంకాలు కలిగిస్తున్నారు. దీని వల్ల కలిగే దుష్ఫలితాలకు ప్రజలు అహూతి కావలసివస్తుంది. ప్రజాసీకం కూడా కదలి శర్మను విడుదలచెయ్యాలని తీవ్రమైన ఆందోళన జరపాలి. ప్రభుత్వం విచారణ లేకుండానే శర్మనువిడుదలచేసి, రైల్వేకార్మికుల న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలి

"పార్టీనిర్మాణం"

దీన్ని యింతవరకు కమ్యూనిస్టుపార్టీ సభ్యులకు మాత్రమే అమ్ముతున్నాం. కాని, పార్టీ వ్యతిరేకులు యిందులోని వాక్యాలను కొన్నితీసి, తల్లక్రిందులుచేసి, ప్రజల్లో అపోహలు కలుగ చేస్తున్నారు. అందువల్ల, యిప్పుడు దీన్ని అందరికీ అమ్ముతున్నాం. యథార్థం తెలుసుకోవాలంటే, దీన్ని కొని చదవండి. వెల: 2-0-0.

ప్రజాశక్తికార్యాలయం - బెజవాడ

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యక్రమం

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గం ఈనెలారంభంలో కె. వి. బసవయ్యగారి అధ్యక్షతక్రింద బెజవాడలో సమావేశము న. డి. అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ మాజీకార్యదర్శి, ప్రశాంత సన్యాల్‌గారు సమావేశానికి హాజరై వివిధ రాష్ట్రాలలో విద్యార్థి సంఘాల కార్యక్రమాన్ని వివరించారు. కలకత్తా మహాసభ జరిగిన నాటినుండి రాష్ట్ర ఫెడరేషన్ విద్యార్థుల్లో సాగించిన కార్యక్రమాన్ని చర్చించిన పిదప, యీక్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి.

ఉత్తరవిశాఖ ప్రజలకు వైద్యసహాయం మొనర్చడానికి 25 మంది గల విద్యార్థి దళాన్ని పంపాలనీ, ఆంధ్రలో కలరా, మశూచి వగైరా అంటువ్యాధుల నివారణకై ప్రభుత్వ ఆరోగ్యశాఖ చేసే కృషి చాలదనీ, వెంటనే తగిన సిబ్బందిని నియమించి ప్రజలను రక్షించాలనీ తీర్మానించబడ్డది.

అంటువ్యాధులనుండి ప్రజలను రక్షించుటకై విద్యార్థుల కొరకు శిక్షణ శిబిరాల నేర్పాటు చేయాలనీ, మరొక తీర్మానంలో రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేర్చాలని పెనేటుకోరిన కోర్కెను తిరస్కరించినందుకు గవర్నరు చర్యను ఖండిస్తూ, పై కోర్కె సఫలతచెందే వరకు రాయలసీమ విద్యార్థులు ఐక్యకంఠంతో ఆందోళన చేయాలనీ తీర్మానించబడ్డది.

★

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి యస్. వి. నరసయ్యగారిలా వ్రాస్తున్నారు:

యూనివర్సిటీ, యస్. యస్. యల్ సి. పరీక్షలు సమీపించాయి. మార్చి నెలాఖరుతో పరీక్షలు ముగుస్తాయి. ఇదివరలాగా వేసవి సెలవుల్లో హాయిగా విశ్రాంతి తీసుకోడానికి ఈసంవత్సరం వీలుపడదు. విశాఖజిల్లాలోను, మరి యితర ప్రాంతాల్లోను, ప్రజలు కరువు కాటకాలతో, భయంకరమైన అంటువ్యాధులతో మరణిస్తున్నారు. వేలకువేలు నరక యాతనల అనుభవిస్తున్నారు.

ప్రభుత్వం యీ దారుణపరిస్థితుల్ని తొలగించలేకపోతున్నది. కాని విద్యార్థులమైన మనం తోటి సోదరులను రక్షించ బూనుకోవాలి. లేకపోతే వేలకొద్దీ ప్రజలు మనకు దక్కకుండా పోతారు.

ఇందుకొరకు రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరిజిల్లాలలో అంటురోగ నివారణోపాయములను నేర్పుటకు ప్రత్యేకశిక్షణ శిబిరాలను యేర్పాటు చేయ నిశ్చయించుకున్నది. విశాఖజిల్లా ప్రజలకు వైద్యసహాయం మిచ్చుటకు 25 గురు విద్యార్థి వలంటీర్లను పంప నిశ్చయించింది. కాబట్టి వేసవిలో ప్రజాసేవ చేయదలచిన విద్యార్థి సోదరు లెల్లరూ యీ శిబిరాలలో శిక్షణపొంద గోరుతాను. తమ అడ్రసులు తెలుపుతూ, విశాఖజిల్లాలో పనిచేసేదీవి, లేక తమ జిల్లాలలోనే సేవజేసేది, రాష్ట్ర విద్యార్థి ఫెడరేషను ఆఫీసుకు తెలియజేయాలి.

అట్లు తెలియజేసినవారికి శిక్షణవివరాలను అందజేస్తాము. విశాఖకు పోదలచినవారు మంచి ఆరోగ్యవంతులై, కష్టాలం కోర్చుకో గలిగి ఉండాలి.

ఆఫీసు మార్పు

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషను కార్యాలయం మార్చి 15 తేదీన గుంటూరునుండి బెజవాడకు మార్చబడింది. ఉత్తర ప్రత్యుత్తరములు క్రింది అడ్రసుతో జరుపవలయును.

కార్యదర్శి
ఆంధ్రరాష్ట్ర విద్యార్థిఫెడరేషను,
గవర్నరుపేట - బెజవాడ.

ఉత్తర విశాఖజిల్లా కరువు నివారణ నిధి

ఇటీవల జరిగిన శివరాత్రి ఉత్సవ సందర్భంలో నత్తా రామేశ్వరము, తేతలి గ్రామాల్లో (ప గోదావరి) తణుకు యువజన సంఘంవారు ప్రచారంచేసి, రు. 36-1-0 కరువు నివారణ నిధికి వసూలుచేశారు. ఈ విధంగానే ఏకాదశి సందర్భంలో దువ్వగ్రామంలో రు. 21-10-0 వసూలు చేశారు. ఈ రు. 57-11-0 ఉత్తర విశాఖజిల్లా రిలీఫ్ కమిటీకి పంపారు.

ఆజిల్లాలో లక్ష్మణేశ్వరం (నర్సాపురం తాలూకా) లో శివరాత్రినాడు పేదపాలెం యువజన సంఘంవారు రు. 17-8-0 కరువు నిధి వసూలు చేశారు.

★

అనంతపురం విద్యార్థుల్లో కొత్త చైతన్య

2నెలల్కితం అనంతపూరువిద్యార్థిసంఘం రాష్ట్ర విద్యార్థి ఫెడరేషనుతో తెగతెంపులు చేసుకొని, విద్యార్థి ఫెడరేషనును విద్యార్థి కాంగ్రెసుగా మార్చినట్లు ప్రకటించబడింది. ఏదోవిధంగా మెజారిటీ సంపాదించుకొనుటకై విద్యార్థులు కాని వారిని సభలకు తెచ్చుకొని, వారిచేత వోటింగు చేయించారు. ఏదో రూపంలో విద్యార్థికాంగ్రెసును నిర్మించదలచిన అధ్యక్షులకూడా ఈ సభ్యులు రాని పన్నారు. విద్యార్థికాంగ్రెసు యే రాజకీయ పార్టీకి తోకగా ఉండక, స్వతంత్రంగా ఉండుటనీ, భిన్నభిన్న రాజకీయ భావాలుగల విద్యార్థులు దీనిలో చేరవచ్చుననీ, ప్రచారమైతే చేశారుగాని, 18-2-45 న జరిగిన కార్యనిర్వాహకవర్గ సమావేశంలో విద్యార్థికాంగ్రెసు సుస్వతంత్రంగా ఉండాలని తేవద్ద తీర్మానాన్ని ఈయన వ్యతిరేకించారు.

విద్యార్థులందరినీ సంఘటితపరచి ఐక్యవిద్యార్థిసంస్థను నిర్మించుటకై 22-2-45 న ఇబ్రహీంగారి అధ్యక్షతను అనంతపూరు విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షతవహించిన ఇబ్రహీంగారు ఇదివరలో విద్యార్థి ఫెడరేషనుకు వ్యతిరేకంగా పోటుచేసినవారే. కాని అదరణలో విద్యార్థి కాంగ్రెసుయొక్క నిజా చీలికలను దారితీసిందని తెలుసుకుని, విద్యార్థిఫెడరేషన్‌నిర్మాణానికి ఉత్సాహంతో ముందుకు వచ్చారు. విద్యార్థి ఫెడరేషన్ నిర్మాణ కార్యక్రమాన్ని సాగించుటకు వి. పట్టాభిరామయ్యగారిని అధ్యక్షులుగాను, వి. వి. శర్మగారిని కార్యదర్శిగాను, మరి 8 గురుతో కూడిన ఒక కమిటీని పైసమావేశంలో యెన్నుకున్నారు.

వివిధప్రాంతాల్లో అంటువ్యాధులు

క్రొండపల్లి గ్రామంలో ప్లేగు బయలుదేరి ఇంచుమించు 5 వారాలయింది. 9 మందికి ప్లేగు తగిలింది - 5 గురు చనిపోయారు.

కొండపల్లి జనాభా సుమారు 6 వేలు. అక్కడున్నవి 1500 ఇళ్లు. చరిత్ర ప్రసిద్ధమైన అక్కడి పురాతన కోటను చూడ్డానికి వేలకొలది యాత్రికులు వస్తుంటారు. ప్లేగు రాగానే ఊరంతా ఖాళీచేయవలసి వచ్చింది. అక్కడి ప్రజలు చాలవరకు గృహపరిశ్రమలతో కాలం గడుపుతున్నారు. ఇలాంటివారు, ఉన్నఊరినుంచి కదలివెళ్ళడమంటే కష్టం. అయినా కమ్యూనిస్టులు, రైతుసంఘంవారు వచ్చి చెప్పినమీదట ఊరు ఖాళీచేశారు. ఆరు వారాల్లోగా తిరిగి రాడానికి వీలుగా అన్ని పనులూ పూర్తిచేస్తామన్నారు అధికార్లు. అప్పుడే ఆరువారాలు పూర్తికావస్తూంది. ఇంకా సుమారు వేయి ఇళ్లు ఫ్యూమిగేషన్ కావలసిఉంది. పని చాల నెమ్మదిగా సాగుతూంది. ఇంతేకాదు. ఊరు విడిచిపోయిన వారు పాకలు వేసుకోడానికి గడ్డి, కలప ఉచితంగా ఇస్తామన్నారు అధికారులు. కాని ఇవ్వలేదు; రెండుక్యాంపుల్లో సుమారు వేయి మంది ప్రజలు మొదటినుంచీ నీళ్ళకోసం ఇబ్బంది పడుతున్నారు. ఇలా ఇబ్బందులు పడలేక ప్రజలు తిరిగి తమ ఇళ్ళు చేరుకోడానికి తహతహలాడు తున్నారు. కాని కొండపల్లిలో పని పూర్తి చేయడానికి చాలినంత సిబ్బంది కూడా లేదు. గ్రామపెద్దలు 15 మంది గల ఒక పౌర సహాయక సంఘం ఏర్పడింది. ఈ కమిటీ ప్రోత్సాహంవల్ల ప్రజలు అధికారులకు సాయం చేయడానికి ముందుకొస్తున్నారు. అధికారులుకూడా చాలినంత సిబ్బందితో చురుకుగా పనిచేసి, త్వరలో గ్రామస్థులంతా ఇళ్ళు చేరుకొనేలా చేయాలి.

గన్నవరం తాలూకాలో

గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం ఫిర్కాలో కృష్ణాపురం, పెనుమత్స, వీరంకి, అయినపూరు, కపిలేశ్వరపురం, వీరంకిలాకు గ్రామాల్లో కలరా ప్రారంభమయింది. ఫిర్కాలో ప్రముఖ కమ్యూనిస్టు డి. హెచ్. చంద్రిగారు హోమియోపతీ మందులుపయోగించి, ఆరు గ్రామాల్లో 43 కలరా కేసులు నయం చేశారు. పైగ్రామాల్లో అంటువ్యాధి నివారణసంఘా లేర్పడ్డాయి. వెంటనే ఆరోగ్యశాఖాధికారులు ఈ సంఘాలద్వారా తగిన వైద్యసహాయం ప్రజాసామాన్యానికి అందజేయాలి. వ్యాధిని నిరోధించే మార్గాలను ప్రజలందరికి బోధించాలి

★

ఒంగోలు తాలూకాలో

ఒంగోలు తాలూకా రైతుసంఘ కార్యదర్శి యం. కేశవులుగారు యిలా తెలియ పరుస్తున్నారు:

ఒంగోలు తాలూకా సముద్రతీర ప్రాంతంలో ప్రజలు స్ఫోటకంతో బాధపడుతున్నారు. ఈ వ్యాధి తాలూకా అంతటా వున్నట్లు తెలుస్తున్నది. కాని ఎక్కువగా సముద్రతీర ప్రాంతంలోనే యీ వ్యాధి ప్రబలింది. ఇక్కడ ప్రజలు మొన్నమొన్నటివరకు చలిజ్వరాలకు గురిఅయ్యారు. చాలామంది మరణించారు కూడా. ఈ చలిజ్వరం యింతవరకు ప్రజలను పూర్తిగా వదలలేదు.

కొత్తపట్నంలోఏర్పడినమలేరియానివారణ కమిటీకృషివల్ల, ఒంగోలురెడ్‌క్రాస్‌సంఘము, యితర ప్రజాసేవకులు యిచ్చిన ధనసహాయం మూలాన, ప్రభుత్వం సప్లయిచేసిన మందుల వల్ల-కొంతవరకు వ్యాధి పీడితులకు సహాయం అందుతూంది.

గత సంవత్సరం పైనచెప్పిన మలేరియా వల్ల ప్రజలు పొలాలలో పనిచేయనందున, అమ్మోనియాఎరువుకావలసినంతఅందనందున సరిగా పంటలు పండలేదు. కాని ఈ సంవత్సరం అమ్మోనియా చాలావరకు అందింది. అందువల్ల పైర్లు పంట కొచ్చినవి. కాని యిట్టి సమయంలోనే స్ఫోటకందాపురించింది. ఇంతవరకు ఆ ప్రాంతంనుండి వచ్చిన రిపోర్టు ప్రకారం కొత్తపట్నంలో స్ఫోటకం తగిలినవారు 20 మంది. అందులో మరణించినవారు 4 గురు. రాజుపాలెంలో స్ఫోటకం తగిలినవారు 90. మరణించినవారు 42. గవండ్లపాలెంలో స్ఫోటకము తగిలినవారు 16. మరణించినవారు 3. అల్లూరులో స్ఫోటకం తగిలినవారు 20. మరణించినవారు 8.

ఉదారస్వభావులందరూ తమ శక్తికొలది ధన, ధాన్య, వస్తు రూపేణా సహాయంచేసి, తోడి సోదరులను కాపాడవలసినదిగా కోరుచున్నాము. ప్రభుత్వం వెంటనే శ్రద్ధతీసుకొని తగిన సిబ్బందిని వేసి, స్ఫోటక, నివారణకు పూనుకోవలసినదిగా కోరుచున్నాము. స్థానిక మలేరియా నివారణ కమిటీ స్ఫోటకంనుండి యీప్రాంతపు ప్రజలను కాపాడడానికి అన్ని విధాల తోడ్పడగలదు.

విరాళాలు యీ క్రింది అడ్రసుకు పంపాలి.

ప్రెసిడెంటు,
మలేరియా నివారణ కమిటీ:
కొత్తపట్నం - ఒంగోలు తాలూకా.

జోహారులు

★

కామ్రేడ్ గారపాటి మల్లికార్జునరావు(నాయుడుగూడెం) పార్టీలోకొచ్చి 5 నెలలే అయింది. కాని రెండేళ్ళనుంచి ఉత్సాహంలో ఎవరికీ తీసిపోకుండాయువజనసంఘకార్యక్రమాన్ని కొనసాగిస్తూ వచ్చాడు. ఒక నెల రోజుల నుంచి మలేరియా జ్వరంతో బాధపడి, ఈనెల 7 వ తేదీని ఈ కామ్రేడ్ చనిపోయాడు. అతని కుటుంబానికి మా హృదయపూర్వక సానుభూతి.

కామ్రేడ్ మల్లికార్జునరావుకివే మా విప్లవ జోహారులు.

●

కామ్రేడ్ వెల్లంకి నాగరత్నం (కాటూరు) 1942లో పార్టీలోచేరింది. మొదట చదువు లేకపోయినా, పార్టీ ఆమెను విద్యాభివృద్ధిలో సుశిక్షితురాలినిగా చేసింది. మహిళాఉద్యమ నిర్మాణంలో ఆదర్శప్రాయమైన ఉత్తమ కృషి చేస్తుండేది. బెజవాడలో జరిగిన మహిళా ప్రచారకురాండ్ర స్కూల్లో శిక్షణపొందింది.

28-2-45 రాత్రి ఈమె ప్రసూతి జ్వరంతో బాధపడి చనిపోయింది.

ఒక ఆదర్శ మహిళను కోల్పోయి కాటూరు మహిళాలోకందుఃఖించింది.

ఆ కామ్రేడ్ కివే జోహార్లు! ఆమె కుటుంబానికి మా హృదయపూర్వకమైన సానుభూతి.

★ బెర్లిన్ మీదికి

క్రొండ కోనలమీద వురికివురికి పడగులెత్తు
విద్యుల్లత కాంతులవలె,
ఒళ్ళుబ్బు నడిరేయిని దద్దరిలుచు గర్జించెడు
జలపాత ధ్వానమువలె
ఆకాశము నలుదిశల నావరించు
శరదృతు జలదములవలె,
పోతున్నది రెడార్మీ బెర్లిన్ మీదికి॥

ఆవేగము నా విజృంభణ గాంచినంత
విస్తుపోయి నిలచిపోవు తుపాను సహితం.
వడివడిగా ప్రవహించెడు ఓడర్ నది,
తడబడుతూ, తలడిలుతూ
'ఆగు' మన్నట్లరిచిందొక వెర్రికేక;
కాని —
ఆ పండడి నించుకంత సరకు గొనక:
వేలకొలది జనపదాల్ విడిపిస్తూ
పోతున్నది రెడార్మీ బెర్లిన్ మీదికి॥

నాజీ నరహంతలు చిందించిన జోయానెత్తురు
నిరుపమాన నిర్ఝర ధారావాహినియై
ముంచేస్తోందిప్పుడు
నాజీ ముష్కర మాతృభూమినే;
కడిగేస్తోందిప్పుడు,
క్రూరకర్ములిల గావించిన కుటిలచేష్టల:
పోతున్నది రెడార్మీ బెర్లిన్ మీదికి॥

అదరి బెదరి వెల్లాచెదరై నాజీమూకలు
ఒకరికొకరు గాకుండగ యీల్గునట్లు
ఎక్కడి కక్కడ సమ్మెటపేటులు పెట్టుచు
పోతున్నది రెడార్మీ బెర్లిన్ మీదికి॥

దుర్మార్గము, ఘోరహింస, అమానుష
హత్యా కాండలు
యిలపై చెలరేగిన, మరి ఎదురులేక
ముసిశించెనువిజ్ఞానము, వంచెనుతలవేదాంతం
మనలేమను భయమున మరుగునబడెధర్మము,
కంపితమై స్తంభించెను
శాంతముగా సాగిపోవు కాలము,
ఇక సుఖమనునది లేదను ఆవేదనతో
రెపరెపలాడెను జీవిత జ్యోతియె,
మానవలోకము మలినముకాగా
కడిగేస్తూ వడివడిగా
పోతున్నది రెడార్మీ బెర్లిన్ మీదికి॥

ప్రజ్వరిల్లెను ఎర్రసైన్యపు విజయతేజము,
విశ్వమంతటనూత్నకాంతులు విరియుచున్నవి,
స్పందించెనుదుఃఖితహృదయాలానందముతో,
సడలెను సంకెల లభ్యుదయానికి,
పోతున్నది రెడార్మీ బెర్లిన్ మీదికి॥

కాలవాహిని కదము ద్రొక్కెను,
ముక్తజీవిత మాలపించెను మధురగేయము.
ఆవరించిన అంధకారము నవలద్రోయుచు
అవతరించెను అరుణ తేజము,
దివ్యకాంతులిల వెదజల్లుతు
పోతున్నది రెడార్మీ బెర్లిన్ మీదికి॥

అవని వెలిగెను మరల నిప్పుడు
ఆరిపోయిన ప్రేమజ్యోతి,
మారుమ్రోగెను మానవ హృదయము
స్వతంత్ర దుందుభి పందేశానికి,
ఆలపించుతూ నూతన గీతము
నవ్వుతున్నదదె నవయుగము,
పోతున్నది రెడార్మీ బెర్లిన్ మీదికి॥

ఆగిపోదీ అమరవాహిని
సాగిపోవును జీవితాజ్ఞకు సేవజేస్తూ;
అమలమగు మన ఆత్మశక్తికి
నిర్వీర్యము నిరంకుశత్వము,
పాతవ్యవస్థను పగులగొట్టుతూ
పోతున్నది రెడార్మీ బెర్లిన్ మీదికి॥

★

(మూలం: కైఫ్ అజ్మీ తెనిగింపు: కొండేపూడి లక్ష్మీనారాయణ)

గుంటూరుజిల్లా రైతుసోదరులకు విజ్ఞప్తి

7 వ గుంటూరు జిల్లా రైతు మహాసభ ఏప్రిల్ నెలలో తెనాలి తాలూకాలో జరుపదలచినాము. సభాకార్య క్రమమును జయప్రదంగా జరుపుటకు ఆహ్వానసంఘం ఏర్పరుచుటకు 28-3-45 న 12 గంటలకు తెనాలిలో (స్టేషన్‌దగ్గర) జిల్లా రైతుసంఘ ఆఫీసులో జిల్లాలోని రైతుపెద్దల, రైతు సేవకుల సమావేశం జరుగును గాన, ఆహ్వానములు పంపినవారందరు రాగోరుచున్నాము.

కొల్లా వెంకయ్య,
గుం॥ జి॥ రై॥ సం॥ అధ్యక్షుడు.
కనగాల కుటుంబరావు,
గుం॥ జి॥ రై॥ సం॥ కార్యదర్శి

(3 వ పేజీ తరువాయి) ఆటలనే ఆడవలసి వస్తుంది. అప్పుడు అసంతృప్తి మరింత ఎక్కువై, అన్ని రాష్ట్రాల లోనూ లీగ్ సంస్థ విచ్ఛిన్నమవుతుంది. కాంగ్రెసు నాయకుల విడుదల తమ కార్యక్రమంలో మొదటి అంశంగా లీగ్ మంత్రివర్గాలు తీసుకోవలసి యుంది. ఇతర పక్షాలతో కలిసి సంయుక్త మంత్రివర్గాల నిర్మాణానికి ముందంజవేయవలసియుంది.

సరిహద్దు రాష్ట్రంలో కూడా కాంగ్రెసు మంత్రివర్గం సంయుక్త మంత్రి వర్గాన్ని నిర్మించి, ప్రజోపయోగమైనకార్యక్రమాన్ని ప్రారంభించడం ఉత్తమం. బొంబాయి, మధ్య పరగణాలు, మొదలైన యితర రాష్ట్రాలలో కూడా, సరిహద్దు రాష్ట్రంలోవలె, కాంగ్రెసువాదులు మంత్రి పదవుల్లో తిరిగి ప్రవేశించడానికి ప్రయత్నాలు గావిస్తున్నారు. వారు సంయుక్త మంత్రివర్గాల నిర్మాణానికి పూనుకొని, కేంద్రశాసనసభలో మాదిరిగా కాంగ్రెసులీగ్‌ఐక్యతకు మార్గం చూపుతారని ఆశిస్తున్నాం. అప్పుడే కేంద్రంలో మనం చూచే ప్రభుత్వ పరాజయాలు క్రియారూపం దాల్చి జాతీయప్రభుత్వ స్థాపన సాధ్యమవుతుంది. అప్పుడే రాజకీయ ప్రతిష్టంభన అంతమొంది, అధికారం ప్రజా ప్రతినిధుల చేతుల్లోకి వస్తుంది. అప్పుడే ప్రజావాంఛలు నెరవేరి, ప్రపంచంలో భారతదేశం గౌరవమైన స్థానాన్ని సంపాదించ గల్గుతుంది.

★ యుద్ధసమీక్ష

తాపీ మోహన్‌రావు

తుదిపోరాటాలకు రెండురంగాల్లో సన్నాహాలు

"సరాసరి బెర్లిన్‌మీద దాడిప్రారంభించారంటే, ముందుగా క్యుస్ట్రిన్ వశపరచుకోవాలన్నారు జర్మన్లు ఓడర్‌నదీ మీదనున్న ఆనగర ప్రాధాన్యాన్ని గురించి. ఇప్పుడా క్యుస్ట్రిన్ మార్షల్ జుకావ్ సేనల వశమయింది. ఉత్తరాన యావత్తు పొమిరేనియా రాష్ట్రం శత్రునిశ్శేషమయింది. స్టెటిన్ పెలుపలి రక్షణల్లోకి రెడార్మీ ప్రవేశించిందని వార్తలు. ఇటు దక్షిణాన మార్షల్ కొనేవ్ నీస్‌నది మీద భయంకర యుద్ధాలు సాగిస్తున్నాడని ఇజ్వెస్టియా ప్రకటన. మార్షల్ మలినొవ్‌స్కీ చెకొస్లొవేకియా ప్రదేశాన్ని ముట్టడిస్తూ ఆ రంగంలోనున్న జర్మన్ మూకల్ని చిన్నాభిన్నంచేసి హతమారుస్తున్నాడు. కొద్దిరోజుల్లో ఈ ప్రాంతం కూడా శత్రునిశ్శేషమవుతుంది.

బెర్లిన్‌పై ఇప్పుడిక నాజీజర్మనీ మీద కడపటి సమ్మెట పోటులకు, రెడార్మీ ఈ విధంగా రంగాన్ని సిద్ధంచేస్తోంది కావలసిన హంగులన్నీ కూర్చుకుంటూంది. అంతులేని సైనిక బలములు. అపారమైన యుద్ధసామగ్రి ఓడర్ నదీగట్టుమీదికి చేరుకుంటున్నాయి.

పడమటి రంగంలో కూడా రైన్‌నది తూర్పుగట్టున మిత్రసేనలు తమ స్థావరాన్ని బలపరుచుకున్నాయి. మరో అమెరికన్ సేన మోసెల్‌నదిని దాటివచ్చి కోబ్లెంజ్ నగరాన్ని వశపరచుకుంది. ప్రస్తుతం పడమటిరంగంలో పంపిణ సమరం అంతగా లేదు. కాని సైనికులను, ఆయుధ సామగ్రిని చేరవేసుకోవడం జోరుగా సాగుతూంది.

తూర్పునా, పడమటా, నాజీ జర్మనీకి స్వస్తి చెప్పగల పెనుతుపానులు వీచుటకు వస్తున్నాయి.

తుది సన్నాగం

ఈ తుపానునుండి ప్రాణాలు దక్కించుకోడానికి నాజీలు తహతహ లాడుతున్నారు. ఏలాగయినా కొంత వ్యవధి సంపాదించుకొని తమ సేనల్ని కాపాడుకోవాలనీ; వాటితో పర్వతమయము, పారిశ్రామిక ప్రాంతమునైన దక్షిణజర్మనీలోకి పారిపోయి, అక్కడ శిబిరం ఏర్పరచుకోవాలనీ వీళ్ల సన్నాగం. అందుచేత నెదర్లాండ్స్ నుండి దక్షిణజర్మనీకెకెటుయులు చేరిన రెడార్మీని జర్మన్లు మహా మొండిగా ప్రతిఘటిస్తారు. ఇదే సమయంలో ఆటు బ్రిటన్‌తో సంధి రాయబారాలు జరపాలను కున్నారు. స్వీడన్‌లోని బ్రిటిష్ అధికారులకు తమ సంధి సూచనలను అందజేశారు. జర్మనీలో ఆక్రమిత ప్రదేశాల నన్నిటినీ ఖాళీ చేస్తారట. నాజీ ప్రభుత్వాన్ని, హిట్లరును ఏమీ చేయకుండా వదిలిపెట్టాలట, ఈ సూచనలకు ఒప్పుకోకపోతే జర్మనీనంతా కమ్యూనిజానికి అప్పగిస్తారట. ఇదీ వీళ్ల సూచనల సారాంశం. మిత్రరాజ్యములందరిలో ఒకేదాయనాడే, అపేడంగా తమకు కావలసిన వ్యవధిని సంపాదించడమే నాజీల ఎత్తుగడ.

కాని ఈ కుతంత్రాలు సాగేరోజులన్నీ పోయాయి. బ్రిటిష్ ప్రభుత్వం ఈ సూచనను త్రువీకరించింది. జరిగిన సంగతిని వెంటనే సోవియట్ - అమెరికా ప్రభుత్వాలకు తెలియపరచింది. ఇటు సోవియట్ సేనలు హంగరీలో నాజీ ప్రతిఘటనను అణగద్రొక్కుతూ ముందుకు సాగుతున్నాయి. దక్షిణజర్మనీపై దృష్టి పెట్టాయి. ఇంతమాత్రంచేత హిట్లరుముఠా తమ చివరి నిర్ణయం మానుకోదు. సేనలను సాధ్యమయినంత వరకు కాపాడుకొని, దక్షిణ జర్మనీలో తుది పోరాటాలు సాగించాలనే చూస్తారు. అందే మిత్ర మండలి ఇప్పుడు పడుతున్న శ్రమ దరూడు లకు పూర్తి ఫలితం దక్కకుండా చేయాలని చూస్తారు. ఇప్పుడే ఎక్కడికక్కడ జర్మన్ సేనల్ని వెనక్కి పారిపోకుండా చుట్టుముట్టి హతమార్చితే, నాజీల ఈ సన్నాగం కూడా భగ్నం కాక తప్పదు. రెడార్మీ ఈపనిని జయప్రదంగా కొనసాగిస్తుంది. ఇటు మిత్రమండలి కూడా కలసిరావాలి.

నాజీజర్మనీకి పరిస్థితులు నానాటికి విషమిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో హిట్లరు మోరిగాడు. "1918 మళ్ళీరాదు"ని. నిజం. ఒక ప్రపంచ యుద్ధం ముగిసిందో, లేదో - మరో భయంకరయుద్ధానికివిత్తులునాటిన 1918 మళ్ళీ సంభవించదు. 1918 లో జర్మన్ సామ్రాజ్యవాద విషసర్పం కోరలతో తప్పించుకొని పోగలిగింది. ప్రజాశక్తులను అణగద్రొక్కి, ప్రపంచాన్ని అధోగతిపాలుచేసే శక్తులు గద్దె నెక్కాయి. నేడలాంటి అవకాశాలు లేవు. జర్మనీలో దురాక్రమణబుద్ధి వీసమెత్తయినా మిగలకుండాచేయాలని మిత్రమండలి కంకణంకట్టింది. ప్రపంచంలో నాజీతత్వం నామరూపాలు లేకుండా చెయడం ముఖ్యకర్తవ్యంగా గుర్తించారు. నలుదిక్కులా సామ్రాజ్యవాద శక్తులంతరించి, ప్రజాస్వామ్యశక్తులనేపైచేయి కాగల సూచనలున్నాయి.

ఈకారణంచేతనే ఆయాదేశాల్లోని ఫాసిస్టు ముఠాలు ఏదో ఒక బురఖాక్రింద ప్రాణం నిలబెట్టుకొని మంచిరోజులకోసం ఎదురు చూదామని కుట్రలు సాగిస్తున్నాయి. ఇటలీలో పోపు. అతని ఆజ్ఞానుసారం మెలగే కాథలిక్ చర్చీలు ఫాసిస్టు చీడపురుగులకు రక్షకవచంగా పనిచేస్తున్నారు. యుద్ధ నేరాలకు జరుగుతూన్న విచారణలనుండి ఎందరినో ఫాసిస్టులను వీరు కాపాడారు. విముక్తి పొందిన ప్రదేశంలో స్థానిక ప్రభుత్వాల నద మాయించి, ఈ ఫాసిస్టులకు పెద్దపెద్ద ఉద్యోగాల నిప్పించారు. ఏదో ఒక బురఖాతో ఫాసిజాన్ని నిలబెట్టడమే ఈ కాథలిక్కులం. ఈ పోపుయొక్క ఆశయమని 'యుద్ధము - కార్మికవర్గము' అనే సోవియట్ పత్రిక స్పష్టంగా రాసింది. యుగోస్లావ్ ప్రజల్ని యమయాతనల పాల్జేసిన ఇటాలియన్ జనరల్ రోటా ఇలాంటివారి సహాయంతోనే తప్పించుకొని పారిపోగలిగాడు. బెల్జియంలో ప్రిమ్ అనే జర్మన్ పారిశ్రామికుడు పట్టుబడ్డాడు. యుకేస్ ప్రజల్ని తన ఫ్యాక్టరీల్లో పశువుల కన్నా ఘోరంగా వాడుకున్న కిరాతకుడు వీడు. ఆరునెలల శిక్షతోను, కొద్దిపాటి జరిమానాతోను వీడుబయటపడగలిగాడు. గ్రీసులో ఒడంబడిక కుదుర్చుకొన్నట్లునటించి, సామ్రాజ్యవాద, ఫాసిస్టు అనుకూలములైన ఇ. ఏ. యం. మీదా ప్రజాశక్తుల. పర్వంధ విధానం కొనసాగిస్తూనే ఉన్నారు.


కాని ప్రజలు వీరి ఆటలను సాగనివ్వరు. రోటాను తిరిగి అరెస్టుచేసి, యుగోస్లావియాకు అప్పగించాలనీ, ప్రజాస్వామ్య చట్టాలను వెంటనే అమలుజరపాలనీ ఇటలీలో బ్రహ్మాండ మయిన ప్రదర్శనలు చేశారు. గ్రీసులో ప్లాస్టిరాస్ ప్రభుత్వపతనాన్ని ఇ. ఏ. యం. తూర్పారబడుతూంది. ఊహించలేని త్యాగాలుచేసి, రక్తాన్ని ప్రవాహంగా ధారపోసి సాధించిన స్వాతంత్ర్య లక్ష్మిని రక్షించుకోడానికి ప్రజలు ముందుకు వస్తారు. క్రెమియా సమావేశ ఫలితాలను తప్పక సాధిస్తారు.

పసిఫిక్‌లో విజయం లభించాలంటే

ఇవోజిమాదీవి పూర్తిగా అమెరికన్ల వశమయింది. ఫిలిప్పైన్ దీవుల్లో మిండానో అనే మరో పెద్ద దీవిమీద అమెరికన్ సేనలు దిగాయి. ఇటు బర్మాలో బ్రిటిష్ సేనలు మాండలేలో ప్రధాన భాగాన్ని వశపరచుకున్నాయి. అమెరికా విమానాలు జపానుమీదికివెళ్ళి, ముఖ్య పారిశ్రామిక కేంద్రాలయిన టోకియో, ఒసాకా, నాగోయి నగరాలను పరుసగా ప్రీతి చేస్తున్నాయి. జపాను ముఖ్యబలాలపై దెబ్బతీయవలసిన రోజులు దగ్గరపడుతున్నాయి. జపాను కూడా ఇందుకు సిద్ధపడుతూంది. సముద్రం మీదుగా మిత్రసేనల ప్రమాదం ముందుకొస్తూంది. ఇటు వెనుకనున్న ఇండోచైనాలో జపాను వ్యతిరేక ప్రజాస్వాతంత్ర్య ఉద్యమం నానాటికి బలపడుతూంది. ఇటు నుంచి ఇంకే కొత్తప్రమాదం రావచ్చునో అని బెదిరి, జపాను ఆదేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకొంది; తన సేనలతో నింపేసింది. అక్కడున్నకొద్దిపాటి ఫ్రెంచి సైనికులు జపాను మూకల్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. ఈ ప్రతిఘటన ఇంకా తీవ్రంగా కొనసాగిస్తారు. మాకు ఆయుధ సహాయాన్ని పంపండని అక్కడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. డిగాల్ కూడా మిత్రరాజ్యాలను ఇదే కోరాడు. ఇండోచైనాలో జపానువాళ్ళిలా జాగ్రత్తపడడం చూస్తే, పసిఫిక్‌లో చైనాయే ప్రధానరంగమన్న విషయాన్ని వారు గుర్తించారని స్పష్టమవుతూంది. అమెరికా సేనలు సరాసరి జపానుమీద దిగుతాయని ఈమధ్య జపాను మంత్రులు చేస్తున్న ప్రచారం వట్టి బూటకమని విశదమవుతూంది.

ఎంతోప్రాధాన్యతవహించిన ఈచైనాలోపరిస్థితులేమిటి? సన్ యట్ - సెన్ 20వవర్ధంతి సందర్భంలో మార్షల్‌చాంగ్-కై-షేక్ "అంతిమ పోరాటాలు సన్నిహితమవుతున్నవి. సహించండి" అని చైనా ప్రజలను హెచ్చరించాడు. ప్రజలిందుకు సిద్ధంగానే ఉన్నారు. కమ్యూనిస్టు-కొమింటాంగు బలాలన్నీ ఏకముఖంగా సాగి, శత్రువు పీచమణచాలని ప్రజలు కోరుతున్నారు. కాని అతని సంగతేమిటి? సోవియట్ రెడార్మీ పత్రిక అయిన 'రెడ్‌స్టార్'లో క్రైనోవ్ ఇలా రాస్తున్నారు. "జాతీయైక్యతకోసమని వాసరే, తన నిరంకుశాధికారాలను వదులుకోడానికి చాంగ్-కై-షేక్ అంగీకరించడం లేదని ఒక అమెరికన్ విషయజ్ఞుని వ్యాఖ్య. అంటే ఇతని సేనల్లో మణిపూస లవదగిన దళాలన్నీ జపాను మూకలమీదగాక చైనా కమ్యూనిస్టు దళాలమీదనే వినియోగిస్తుంటామన్నమాట." ఈ నిరంకుశాధికార వ్యామోహంవల్ల, అభివృద్ధి నిరోధకుల సన్నాగాలవల్ల కమ్యూనిస్టు - కొమింటాంగు రాజీ ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయని క్రైనొవ్ రాశాడు. ఈ పరిస్థితులు బాగుపడాలనీ, కొమింటాంగు నియంతృత్వం అంతరించి, అన్నిపక్షాలు కూడియున్న జాతీయ ప్రభుత్వం ఏర్పడాలనీ - దాని ఏకైక అధిపత్యంక్రింద చైనాసేనలు ముందుకు సాగాలనీ సోవియట్ పత్రికలు ఆందోళన చేస్తున్నాయి.

ఇక పసిఫిక్కులో బ్రిటన్ పాత్రచూద్దాం. జపాన్ని ఓడించడంలో తనవంతు నెరవేర్చడానికి బ్రిటిష్ పసిఫిక్కు నౌకాదళం సిద్ధంగా ఉందని ఆ దళాధిపతి ప్రకటించాడు. పసిఫిక్కులో బ్రిటన్ తన పాత్ర నిర్వహించడానికి దృఢవిశ్వాసంతో ఉందని బ్రిటిష్ యుద్ధశాఖమంత్రి గంభీరంగా ప్రకటించాడు. కాని భారత దేశంలో పరిస్థితులు దక్కడిని. మిత్రరాజ్య బలాలకిది వెన్నెముకగ ఉపయోగపడితేనే తప్ప బ్రిటన్ తనపాత్ర నిర్వహించడమూ, మిత్రరాజ్యాల యుద్ధవ్యూహం దక్కగా కొనసాగడమూ జరగవని ఈ సరికి ప్రపంచమంతా గుర్తించింది. కాని భారతదేశసమస్యనుపరిష్కరించడానికి బ్రిటన్ పూనుకోవడం లేదు. ఇక్కడ ఇండియాలో బ్రిటను, అక్కడ చైనాలో చాంగ్‌కైషేక్ తమ వైఖరులను మార్చుకోకపోతే, పసిఫిక్కులో విజయం సులభసాధ్యం కాదు.



టీకాలు - వాటి అవసరం

—డాక్టర్ కె. వెంకటరామశాస్త్రి ఎం. బి. బి. యస్.

మశూచి వ్యాధి నిరోధానికి టీకాలు ముఖ్యమార్గము. చిన్నపిల్లలు మొదటి ఆరు నెలలలోపుగాను, పెద్దవాళ్లు ప్రతి ఆరునెలలకొకసారి టీకాలు వేయించుకోవాలి. ఈ ప్రకారం ప్రజలు టీకాలు వేయించుకున్న చోట్ల మశూచికం చాలా తగ్గిపోయినదనే విషయం అనుభవవేద్యమైన సత్యము.

టీకాల విషయంలో కొన్ని అపోహలున్నయి.

మొదటిది :

"టీకాలు వేసుకున్నవారికి కూడ మశూచి అనేకచోట్ల వచ్చింది కాబట్టి టీకాలవల్ల ప్రయోజనం లేదు" అని.

టీకాలు వేసుకున్నవారికి మశూచి రావడం అరుదు. ఒకవేళ వచ్చినా, తేలికగాపోతుంది. మరణం అరుదు.

"టీకాలు వేసుకున్నా మశూచి వచ్చింది" అనేవారిలో కొందరు ఎప్పుడో చిన్నప్పుడు వేయించుకొని, మళ్లీ వేయించుకోని వారుంటారు. వీరిలో టీకాలవల్ల కలిగిన రక్షణశక్తి నశించడంవల్ల వ్యాధి వచ్చి ఉంటుంది.

కొందరికి టీకాలు సరిగా పడకపోవడమో, టీకాలకు ఉపయోగించిన ద్రవము సరియైనది కాకపోవడమో కారణం అయి వుండవచ్చు.

కొందరికి టీకాలువేసేనాటికే శరీరంలో మశూచి క్రిములు ప్రవేశించి యుండవచ్చు. అందువల్ల టీకాలు వేసిన కొద్దిరోజులకు, టీకాలవల్ల రక్షణశక్తి లభించకమునుపే, వ్యాధి వస్తుంది. తెలియనివాళ్ళు టీకాలవల్ల మశూచికం వచ్చింది అనుకుంటారు.

"టీకాలవల్ల చర్మవ్యాధులు, ఇతర ప్రమాదమైన జబ్బులు వస్తాయి. మరణంకూడా రావచ్చు"అని ఇంకోఅపోహ. టీకాలవల్ల ప్రమాదం లేదు. చర్మమును పరిశుభ్రపరచి మంచి టీకాలువెయ్యడం; టీకాలు వేసినచోట్ల ఇతర అపరిశుభ్రమైన పదార్థములు తగలకుండా జాగ్రత్త తీసుకోవడం— చాల అవసరం.

ఇంకో విషయం : చర్మవ్యాధులున్నపుడు, జ్వరము, పెద్ద జబ్బులు వున్నపుడు, మరీ బలహీనస్థితిలో వున్నపుడు టీకాలు వేయించకూడదు.

టీకాలవల్ల మశూచి యెందుకు రాకుండా వుంటుంది?

గోస్తనవ్యాధి వచ్చినవారికి మశూచికం రాదు అనే నమ్మకం అనేక శతాబ్దములనుండి వుండేది. ఈ నమ్మకం నిజమే అనే విషయమును శాస్త్రరీత్యా 'జెన్నర్' అను శాస్త్రజ్ఞుడు కనుగొన్నాడు - ధృవపరచాడు.

మశూచి క్రిములు గోవులలో ప్రవేశించినపుడు గోస్తనవ్యాధిని కలుగజేస్తాయి. గోవులలో ప్రవేశించగానే ఈ క్రిముల బలం తగ్గిపోతుంది. ఇట్లు బలహీనపడిన క్రిములను మానవుని చర్మములోనికి యెక్కించినపుడు మన శరీర ధాతువులు వాటిని యెదుర్కొని, ఆ సూక్ష్మజీవులకు వ్యతిరేకమైన పదార్థములను తయారుచేస్తాయి, ఇందువలన మనకు మశూచి రాకుండా రక్షణశక్తి కలుగుతుంది. మశూచి రోగి పొక్కులలోని ద్రవమును లేగ దూడల చర్మములోనికి ఎక్కించి, ఆదూడ చర్మముమీద వచ్చిన పొక్కులలోని ద్రవమును టీకాలకు ఉపయోగిస్తారు.

టీకాలువేసే విధము

జబ్బలమీదనో, ముంజేతిమీదనో, సాధారణంగా వేస్తారు. టీకాలువేసే భాగాన్ని సబ్బుతోను, మరగకాచి చల్లార్చిన నీళ్ళతోను పరిశుభ్రపరచాలి. ఇట్లు శుభ్రపరచిన చర్మముపై రెండుచోట్ల (2 అంగుళముల దూరంలో) గుండ్రంగా టీకాద్రవమును వేయవలెను. స్పిరిట్‌బుడ్డి మంటలో వేడిచేసి చల్లారనిచ్చుట ద్వారా శుభ్రపరచిన టీకా సాధనము యొక్కసూదులచక్రమును రెండుమూడుసార్లు టీకాద్రవమువేసినచోట చర్మముపై త్రిప్పాలి. ఇలా త్రిప్పడంవల్ల అక్కడ చర్మము లోతువరంధ్రములు పడతాయి ఇట్లుచేసిన తరువాత టీకా సాధనముయొక్క రెండవవైపున వున్న రేకు బద్దతో ఇదివరకు వేసిన టీకాద్రవమును ఆ రంధ్రములపై పులమవలెను.

టీకా వేసిన ప్రదేశమునకు మట్టి తగలకుండా శుభ్రముగా వుంచవలెను. టీకావేసిన వెంటనే ద్రవమును తుడిచివేయకూడదు; సూర్యరశ్మి తగులరాదు. టీకా వేసినచోట వెంటనే అయోడిన్ మొదలగు మందులు రాయకూడదు.

టీకాలు వేసినతరువాత ఏమి జరుగుతుంది?

టీకా వేసినచోట మూడవరోజుకు ఎర్రని దద్దురు లేస్తుంది. ఇది క్రమేపీ పెద్దదవుతుంది. పదవరోజులోగా చీము పడుతుంది. రెండు వారాలకు పొక్కుకట్టి, క్రమేపీ పూడిపోతవి. మచ్చపడుతుంది. సాధారణంగా మూడోరోజుకో, నాలుగో రోజుకో జ్వరమువచ్చి రెండు మూడు రోజులు వుంటుంది. టీకాలు వేసిన వారం పది రోజులకుగాని శరీరములో రక్షణ శక్తి వుండదు. మొదటిసారి టీకాలు వేసినప్పుడు పైవిధంగా జరుగుతుంది. తరువాత మళ్ళీ టీకాలువేసినప్పుడు పొక్కులేవడము, జ్వరంరావడమూ శరీరములోని రక్షణశక్తిననుసరించి ఉంటుంది. ఒక్కొక్కప్పుడు ఏమీ జ్వరము లేకుండానే అయిదారురోజుల్లో పొక్కు పూడిపోతుంది - ఎక్కువమచ్చ పడదు.

అమెరికా సైనికుల దుండగాలు

ఈమధ్య కలకత్తాలో అమెరికా సైనికుల ప్రవర్తన శృతిమించి సిగ్గుచేటుగా పరిణమించింది. రిక్షావాళ్ళమీదా, టాక్సీ డ్రైవర్లమీదా వీళ్ళ దౌర్జన్యాలు ఇంచుమించు దినసరి విషయాలవుతున్నాయి.

"చైతన్‌మోండల్ అనే రిక్షావాడిని, ఒక 'విదేశీయుడు' బాడుగ డబ్బులమీద తగాదా పడి తెగబాదాడు. మోండల్‌ని హాస్పటలులో చేర్చారని" ఆనందబజారు పత్రిక జనవరి 26 న రాసింది.

ఆరుగురు విదేశీయుల దౌర్జన్యంఫలితంగా నలుగురికి దెబ్బలు తగిలాయనీ, వారిలో ఇద్దరిస్థితి ప్రమాదకరంగా ఉందనీ, 'హిందుస్తాన్ స్టాండర్డు' పత్రిక ఫిబ్రవరి నాలుగవ తేదీని రాసింది. మక్బుల్ హుసేన్ అనే టాక్సీ డ్రైవరుని నలుగురు విదేశీయులు స్పృహ తప్పిపోయేలా కొట్టారని ఈ పత్రిక ఫిబ్రవరి 20 వ తేదీని రాసింది

అలిపూర్ ప్రాంతంలో 5 గురు విదేశీయులు ఒక టాక్సీ డ్రైవరుని కాళ్లు, చేతులూ కట్టివేసి, అతని దగ్గరున్న రు. 60 లను తీసుకు పోయారని 'స్టేట్సుమన్' పత్రిక ఫిబ్రవరి 17 న రాసింది.

దిలేమియా అనే రిక్షావాడిని ఒక విదేశీయుడు తుపాకి గుండుతో జీవితాంతంవరకు వికలాంగుడిని చేశాడు. ఇద్దరు పాడులను ప్రమాదకరమైన ఆయుధంతో కొట్టినందుకు ఒక అమెరికా సైనికుడికి మిలిటరీ కోర్టువారు ఏడేళ్ళు శిక్షవేశారు.

అమెరికన్ సైనికులు స్త్రీలను వెంట తరుమడం, ట్రాములు, రైళ్లలో స్త్రీలపట్ల ఎంతో అసభ్యంగా ప్రవర్తించడం గురించి ఎన్నో వార్తలు బయలుదేరాయి. కలకత్తాలో చీకటి బడ్డతరువాత బయటికి రావడానికి స్త్రీలు భయపడి పోతున్నారు.

ఘోరం

అమెరికా సైనికుల ఈ దుండగాలు బెంగాల్ అసెంబ్లీలో కూడా చర్చకువచ్చాయి. సైనికులు ఇళ్ళల్లోకి చొరబడ్డంకూడా జరుగుతూందని ప్రధాని నాజీముద్దీన్ ఒప్పుకున్నాడు. అక్టోబరు 31 వ తేదీన ఇద్దరు యూరోపా సైనికులు ఒక పెద్దమనిషి ఇంట్లో జొరబడి, ఇంట్లోవాళ్ళ నందరినీ పిస్తోళ్ళతో గదమాయించి, ఒక యువతిని చెరిచారని ఈయన చెప్పాడు.

కలకత్తాలో జరిగిన అఘాయిత్యాలన్నీ బయటపడలేదు. చాలమంది మర్యాదస్తులు పరువు పోతుందేమో అని తమకు జరిగిన పరాభవాలను బయటపెట్టటంలేదు.

గతఅక్టోబరులో విజయదశమినాడు మర్యాదస్తులైన ముగ్గురు స్త్రీలు సాయంత్రం ఆరు, ఏడు గంటలప్పుడు కారులో ఎటో బయలుదేరారు. ఒకచోట కారు ఆపవలసివచ్చింది. ఇంతలో ఒక పెద్దకారుతో అమెరికా సైనికులు ఆ కారు ప్రక్కకు వచ్చి వారిని ముగ్గురినీ బయటికి లాగారు. ఒకామె వెంటనే మూర్ఛ పోయింది. మిగిలిన ఇద్దరినీ ఆ క్రూరులు తమకారులో వేసుకొని వెనక్కి తిరిగి పోయారు. తరువాత పోలీసులు వెతుకుతూ పోగా, ఒకామె రోడ్డుప్రక్క స్పృహ తప్పి పడుంది. రెండో ఆమె ఇంకొంచం ఎగువనుండి ఎంతో బాధతో నడచి వస్తూంది. ఈ సైనికులు వాళ్ళిద్దరినీ తీసుకుపోవడం, వాళ్ళిద్దరూ గోలపెట్టడం, ఒక దొర ఎదురు వస్తూ చూచి, పోలీసులకు చెప్పాడు. లేకపోతే అసలీకథ బయటపడేదేకాదు. వాళ్ళిద్దరినీ అపకారిమూక చెరిచింది.

మన బాధ్యత

ఈ దారుణాలు కేంద్రశాసనసభలో కూడా చర్చకు వచ్చాయి. బెంగాలు, అస్సాంలో మిలిటరీవారు స్త్రీలను బలవంతం చేసిన ఉదంతాలు 71 ఉన్నాయని యుద్ధశాఖ కార్యదర్శి త్రివేది చెప్పాడు. "ఇండియా - అమెరికా సంఘం" వారు గత మాసం 11 వ తేదీని సభ జరిపారనీ, ఆసభలో అమెరికా మిలిటరీ అధికారుల ఎదుట ఈ దురంతాలను ఖండించారనీ తెలిసింది. "అమెరికావారు స్వాతంత్ర్య కాములనీ, సత్సంప్రదాయాలు కలవారనీ అనుకుంటున్నాము. ఇలాంటి పాతుక చర్యలను అరికట్టకపోతే మా సదభిప్రాయమంతా మట్టి గలుస్తుంద"ని డాక్టరు సన్యాల్ అన్నారు. ఇంతజరుగుతున్నా, పత్రికా ప్రపంచం ఈవిషయం పట్టించుకోకపోవడం శోచనీయం. దేశభక్తిగల పత్రికలన్నీ యీ విషయం గురించి ఆందోళన ప్రారంభించాలి. అధికారవర్గంపై ప్రజలు ఒత్తిడి తెచ్చేలా చేయాలి. మన తల్లులు, మన అక్కచెల్లెండ్రు ఘోరపరాభవాల పాలు కాకుండా కాపాడడం మనందరి పవిత్ర ధర్మం. ఇలాంటి ఉదంతాలను గురించి పత్రికలు వ్యాఖ్యానం చేయకుండా చూడవలసిందని బెంగాల్ మంత్రివర్గంమీద విరంకుశాధికారులు ఒత్తిడితేగా, అందుకు మంత్రివర్గం ఒప్పుకున్నదట. ఇది సిగ్గుచేటు ఈఘాతుకాలను అరికట్టడానికి మంత్రివర్గం ముందుకురావాలి. కాంగ్రెసు - లీగులు ఏకముఖంగా ఇందుకు పూనుకోవాలి. అమెరికా - ఇండియాల సత్సంబంధానికి కలుగుతూన్న ప్రమాదాన్ని గుర్తించి, అమెరికా అధికారులు కూడా వీటి నరికట్టాలి. గుండగీడులను శిక్షించాలి.

(" పీపుల్సువార్ " నుండి)

★ అంటువ్యాధుల నివారణ

మశూచి నివారణోపాయం

డాక్టరు మరంగంటి శేషాచార్యులు ఎల్. ఎం. ఎస్.

మశూచినే స్ఫోటకమనియు. అమ్మవారనియు. సామాన్యముగా అంటారు. ఇది ఒక విధమైన అంటువ్యాధి: ఒకరకమైన సూక్ష్మజీవులవల్ల కలుగుతుంది. సూక్ష్మజీవులు చర్మముమీద పొక్కులనుండియు. పొక్కులు ఎండిపోయినప్పుడు ఆ ఎండిన పొట్టు నుండియు వ్యాధిని వ్యాప్తి చేయును. ఈ సూక్ష్మజీవులు ముఖ్యముగా శ్వాసద్వారా మన దేహమును ప్రవేశించును. రోగిని ముట్టినంత మాత్రమున. రోగి ధరించిన దుస్తులను ధరించినంత మాత్రమున. రోగిగదిలోని వస్త్రములను. వస్తువులను ఉపయోగించిన మాత్రమున కూడా ఈ జబ్బు ఇతరులకు వచ్చును. అందువలన మనం అన్ని విధాలా జాగ్రత్త వహించాలి.

మశూచి లక్షణాలు

మశూచి సూక్ష్మజీవులు మన శరీరమును ప్రవేశించిన తరువాత రెండువారములలోగా ఈ జాడ్యము బయటికి కనపడును. అకస్మాత్తుగా దేహమునందు వణుకు. జ్వరముతో వ్యాధి ప్రారంభమగును. జ్వరము 103-104 డిగ్రీలవరకు పోవచ్చును. ఈ జ్వరముతో పాటు దేహమంతయు నొప్పులును. విశేషముగ తల నొప్పియు వుండును. వీపు పగిలిపోతున్నంత నొప్పికూడ సాధారణముగ వుండును. జ్వరముతోపాటు ఒకటిరెండు వాంతులు కూడ కావచ్చును. మొదట వచ్చిన జ్వరము మూడురోజులవరకు ఒకే విధముగానుండును. తగ్గుట. పొప్పుడు సాధారణముగా వుండదు. మూడవ దినమందు సాధారణముగా దేహముమీద దద్దుర్లు కనపడును. ఈ దద్దుర్లు మొదట ముఖమునందు. మణికట్టు వెనుకభాగమందు. ముంజేతియందు కనపించును. పిదప పైన చేయి పైన చిన్న సీసపుగుండ్లవలె చేతికితట్టును. ఈ దద్దుర్లు రావడంతోనే జ్వరముతగ్గును. నాలుగవ రోజుకు జ్వరము పూర్తిగతగ్గును. ఈ దద్దుర్లు క్రమేణా పెద్దవయి. నిండుదలవలె వుబ్బును. ఇలా ఉబ్బిన పొక్కుల మధ్యభాగమున ఒకచిన్న గుంట ఏర్పడును. వ్యాధియొక్క ఏడు లేక ఎనిమిదవ రోజుకు పొక్కులు చీముపట్టి తెల్లబడును. ఈ చీము పట్టినప్పుడు జ్వరము తిరిగి కనపించును. ఈ రెండవసారి వచ్చిన జ్వరము జబ్బుయొక్క తీవ్రతనుబట్టి మొదటవచ్చిన జ్వరముకంటె ఎక్కువగగాని తక్కువగగాని యుండును. ఇలా రెండుమూడు రోజులు జ్వరము వచ్చిన తరువాత పొక్కులువాడును. జ్వరము జారుట జరుగును. ఇలాజ్వరము జారిన తరువాత. పొక్కులు వాడినతరువాత రోగికి బలహీనము తప్ప వేరే బాధవుండదు. ఈ రెండవసారి వచ్చిన జ్వరము విశేషముగా వుండిన. రోగి వ్యాధియొక్క బలమునకు తాళలేక మృతి నొందును.

మశూచి మూడు రకములు

సామాన్యము. అసాధారణము. అసాధ్యము. పైన వర్ణించినది సామాన్యము. అసాధారణ రకమునందు పొక్కులు విశేష దట్టముగ నుండును. రెండవసార్లయును వచ్చు జ్వరమునకూడ ఎక్కువగ నుండును. దీనివలన సామాన్యరకముకంటె మరణములు ఎక్కువ. అసాధ్యరకమునందు పొక్కులలోనికి రక్తము ప్రవహించుటవల్ల రోగి ఎర్రగా కనపడును. రక్తము గడ్డకట్టి నల్లబడిన రోగి నల్లగా కనబడును. వివిధ ద్వారములనుండి రక్తము ప్రవహించును. ఈ రకమునందు రోగి బ్రతుకుట చాల అరుదు. మరణము మూడు నాలుగు రోజుల లోపుగనే కలుగును.

వ్యాధి నిరోధం

(1) వ్యాధి నిరోధానికి ముఖ్యమార్గం టీకాలు వేసుకోవడమే. టీకాలవలన మశూచి నుండి రక్షించుకునే శక్తి శరీరానికి కలుగుతుంది. పసిపిల్లలకు ఆరు నెలల లోపున. పెద్దవాళ్ళు ప్రతి ఆరునెలల కొకసారి టీకాలు వేయించుకోవాలి. మశూచి వచ్చినవారికి తిరిగి వ్యాధిరావడం అరుదు. కాని ఒకొక్కప్పుడు జబ్బుపడడంవల్ల శరీరానికి కలిగిన రక్షణశక్తి క్రమేణానశించవచ్చు. అందువల్ల మశూచి జబ్బుపడ్డవారుకూడా ఆరు మాసములకొకసారి టీకాలు వేయించుకోడం మంచిది.

(2) మశూచి రోగిని ఇతరులనుండి వేరుచేయాలి.

ఇంటి ముఖ్యభాగానికి దూరంగా వున్న గదిలో రోగిని వేరుచేయాలి. రోగి గది విశాలముగా వుండాలి. పరిశుభ్రంగా వుండాలి. రోగి ఉపయోగమునకు వుండు సామానులు తప్ప మిగిలిన సామానులన్నిటిని ఆ గది నుండి తీసివేయాలి. ఎందువల్ల ననగా - మశూచి సూక్ష్మజీవులు అతి సూక్ష్మతరములగుటచేత ఏమూలనో. ఏగుంటనో కొట్లకొలది దాగుకొనగలవు. వాటిని పూర్తిగా నాశనము చేయడం కష్టమౌతుంది. అట్టి సూక్ష్మ జీవులు సంవత్సరములైన తర్వాత కూడా మానవ శరీరములోనికి పోగలిగిన. తిరిగి మశూచికమును సస్పందేహముగ కల్గించగలవు.

గదియొక్క కిటికీలను. తలుపులను అన్నిటిని తీసియుంచి వీలైనంతగ స్వచ్ఛ వాయువును లోపలికి వచ్చునట్లు చేయవలయును. స్వచ్ఛమగు తెల్లకాంతికంటె ఎర్రకాంతి మశూచికపు పొక్కులమీద ప్రసరించుట ఎక్కువ లాభకరము. కావున తలుపులకు. కిటికీలకు ఎర్రని గుడ్డను కట్టియుంచుట మంచిది. మశూచి సూక్ష్మజీవులు గాలియందుకూడా సంచారము చేయగలవు. కనుక రోగి గదినుండి బయటకు పోవువాటిని అపుటకును. వానిని ఉంచుటకును పై గుడ్డలను లోషన్ నీళ్లలో తడిపి కట్టుట మంచిది.

రోగి మంచమును కిటికీకి ఎదురుగ వేయవలెను. కిటికీయంత యెత్తుగనుండు మంచము మున్న ప్రశస్తము. మంచుగాలి తగులు శరీరానికి మంచిది మశూచి ఉన్న ఇళ్లలో నుంచి పిల్లలను ఒక నెలరోజుల వరకు స్కూళ్లకు పంపకూడదు.

(3) మశూచికం ఇండ్లో బయలుదేరితే వెంటనే ఆరోగ్యశాఖాధికారులకు తెలియచేయవలెను. అప్పుడే వారు వ్యాధి ఇతరులకు వ్యాపించకుండ తగు జాగ్రత్త తీసుకోగలరు.

(4) క్రిమి నాశనము :—

i మశూచి రోగి ముట్టుకొనిన లేక. ధరించిన వస్త్రసామగ్రులను. ఉపయోగించిన వెను. దీనికిగాను గుడ్డలను నీటిలోవేసి. సలసలా మరిగే వరకు ఉడకబెట్టవలెను. లేదా లోషన్ నీళ్ళలో తడిపిపెట్టవలెను.

ii. రోగిఉపయోగించిన పాత్రలనుకూడా నీటిలో ఉడకబెట్టి క్రిమిరహితముచేయవలెను. రోగి తినగా మిగిలిన ఆహారము కాల్చివేయవలెను.

iii. రోగి ఉపచారకులు. తమ దుస్తులను వేరుగనుంచి. శుభ్రమైన వేరే దుస్తులను కట్టుకొననిదే బయటకు రాకూడదు. రోగి గదిలో ఆహారపానీయములు తీసుకొనకూడదు.

iv. రోగిని ముట్టుకొనినప్పుడెల్లను ఉపచారకులు తమ చేతులను లోషన్ నీళ్ళలో కడుగుకొనవలెను.

v. రోగి శరీరముపైనుండి పొక్కుల పొట్టు పైకి ఎగిరి గాలిలో సూక్ష్మ క్రిములను వ్యాపింపజేయకుండా వుండుటకై రోగి శరీరముపై నూనె రాయుట మంచిది.

vi. రోగి శరీరమునుండి పైకి వచ్చిన పొట్టును ప్రోగుచేసి కాల్చివేయాలి. రోగి స్నానము చేయునపుడు నలిచిన నలుగుపిండిని జాగ్రత్తగా ప్రోగుచేసి నిప్పులో కాల్చివేయవలెను. స్నానమయిన తరువాత నీళ్ళు పోసినవారు స్నానసామగ్రిని. తమ చేతులను లోషన్‌తో కడుగుకొనవలెను.

vii. రోగము నయమైన తరువాత చాలా స్నానములుచేసి. శరీరమునుంచి పొలుసులు పైకి రాకుండా ఉన్నతరువాతనే ఇతరులతో కలవాలి. అంతవరకు బయటికి రాకూడదు.

viii. రోగి స్నానమైనతరువాత గదిని శుభ్రముగా లోషన్‌తో కడిగి. గోడలకు సున్నం కొట్టించవలెను.

ix రోగి చనిపోయినచో. శవమును లోషన్ నీళ్ళతో తడిపిన గుడ్డలో చుట్టి సాధ్యమైనంత త్వరలో దహనము చేయుటో. పాతిపెట్టుటో చేయాలి. గదినికూడా లోషన్‌తో కడిగి. సున్నంకొట్టాలి.

రోగికి ఉపచారము

ప్రథమ చికిత్స:— ఇదివరలో స్ఫోటకము వచ్చినవారో. లేక రెండుసారులైనా టీకాలు వేయించుకొన్నవారో రోగికి ఉపచారం చేయాలి రోగి తేలిక వస్త్రములను ధరించవలెను. చలిగా వున్నయెడల దుప్పటి కప్పుకొనవలెను. పథ్యమేమీ లేదు. ఏది ఇష్టమయితే దానిని తినవచ్చును. కాని మితిమీరి తినరాదు. కొంచెం ఆకలియుండగనే తినుటమానాలి. ద్రవ పదార్థములను కావలసినన్ని త్రాగవచ్చును. త్రాగడం మంచిది కూడాను. నోటియందుకూడా పొక్కులుండిన మెదడు నొప్పి కలుగజేయు పదార్థములను, అనగా కారము, పులుసు కలిపిన వస్తువులను రోగికియ్యకూడదు.

శరీరముపైని రద్దుర్లను పర్మాంగనేట్ నీళ్ళతో కడుగుట మంచిది. శరీరముమీద లేచు పొక్కులను రోగి గోకకుండా చూడవలెను. కార్బాలిక్ ఆసిడ్ వేసిన నూనెను పొక్కులకు రాయుటమంచిది. (ఈ నూనెయందు 39 పాళ్లు నూనెయు, ఒకపాలు కార్బాలిక్ ఆసిడ్ వుండిన చాలును. ముఖ్యముగా పొక్కులు ఎండుచున్నప్పుడు పై చెప్పిన నూనె రాయుట చాల అవసరము. ఇట్లు చేయుటవల్ల పొక్కులపొట్టు దేహమునకే అంటి యుండును. అంతేకాక దురద కూడా తగ్గును.)

కళ్ళలోగాని. చెవులలోగాని. అంగుట్లో గాని లేచు పొక్కులను జాగ్రత్తగా చూడాలి. ముఖ్యముగ కంటియందు పుసిని. చెవియందు గులిమిని పేరుకొనకుండా చూడవలెను. కనురెప్పలను శుభ్రపరచి కంటిని వేడి బోరిక్ లోషన్‌తో కడగాలి. కనురెప్పలుఅంటుకుంటూవుంటే. రెప్పల చివరను వాసిలైన్ రాయవలెను కన్ను ఎర్రపడినఎడల డాక్టరుసలహా ప్రకారము చేయవలెను. చెవి చీముకారినను. పోట్లు కలిగినను కూడ. అట్లే చేయవలెను. అంగుట్లో లేచు పొక్కులరసిని. చీమునురోగి మ్రింగకుండునట్లు చేయవలెను. నోటిని ప్రతిరోజు శుభ్రంగా కడగాలి. పర్మాంగనేట్ కలిపిన నీళ్ళతో రోగి పుక్కిలించునట్లు చేయాలి.

జ్వరము ఎక్కువగావుంటే గోరువెచ్చని నీళ్ళతో శరీరాన్ని జ్వరము తగ్గేవరకు తుడుచుట మంచిది. ఒకరు తడిగుడ్డతో, ఇంకొకరు పొడిగుడ్డతో తుడుస్తూవుండాలి. (జ్వరము ఒక డిగ్రీ అయినా తగ్గేవరకు) ఇలాతుడుచునప్పుడు చలిగాలి తగలకుండా చూడాలి. గుండెలను, వీపునుమాత్రము తుడవకూడదు-కప్పివుంచాలి.

వ్యాధి మొదటిదశలో ఒకొకప్పుడు వాంతులు ఎక్కువగా రావచ్చు. అపుడు కొంచెం మంచుగడ్డను చప్పరించేందుకు ఇవ్వాలి. ఆహారం ఆపాలి.

వ్యాధి మొదటి దశలో వడుమునొప్పి ఎక్కువగా వుంటే 'ఆస్పరిన్' అను మందును ఒకసారి 5 వడ్లగింజల ఎత్తు ఇవ్వవచ్చు. ఒకసారికంటె ఎక్కువ ఇవ్వవద్దు.

విరేచనాలు సాఫీగా అయ్యేటట్లుచూడాలి. ఇందులకు విరేచనము కానప్పుడు 'సోడా సల్ఫు' ఒకటి లేక రెండు చెంచాలు నీళ్లలో కలిపి ఇవ్వవచ్చును.

ఒకొక్కప్పుడు వ్యాధిలో విరేచనాలు ఎక్కువగా అవుతయి. అపుడు కొద్దిగా నల్లమందు ఉపయోగించవచ్చు.

వ్యాధి నయమవుతున్నప్పుడు తరుచు స్నానము చేయించడం మంచిది. శరీరము మృదువుగావుండి, పొట్టులేకుండా ఉండేంతవరకు వ్యాధి పూర్తిగా పోలేదన్నమాట.

మిగిలిన మందులు మొదలగువాని విషయంలో డాక్టరు సలహా ప్రకారం నడుచుకోవాలి.

Editor : M. Chandrasokhara Rao, Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet -Bezwada

END OF ISSUE